


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం  fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

3-6-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 124 పేజీలు: 12 వెల: 6.50


ఎన్నికల విధుల్లో 33 మంది సిబ్బంది మృతి 5లో

జాబిల్లికి ఆవలివైపు చాంగే-6 ల్యాండింగ్

# కౌంటింగ్‌లో అంతా అప్రమత్తం

## ఎన్నికల ఫలితాలు త్వరితగతిన విడుదలకు చర్యలు

## పటిష్టంగా మూడంచెల భద్రత

## మార్గదర్శకాలకు అనుగుణంగానే పోస్టల్ బ్యాలట్ లెక్కింపు

## - సిఇఒ ముఖేష్ కుమార్ మీనా



**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఈ నెల 4వ తేదిన జరుగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు, ఖచ్చితమైన ఫలితాలను త్వరితగతిన ప్రకటించేందుకు జిల్లాల వారిగా చేస్తున్న ముందస్తు ఏర్పాట్లపై పోలీసు కమీషనర్లు,జిల్లా ఎస్పీలతో సిఇఒ ముఖేష్ కుమార్ మీనా ఆదివారం తన కార్యాలయం నుంచి వర్చువల్‌గా చర్చించారు. ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్, పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపుకు. ఇవిఎంలలో పోల్ అయిన ఓట్లు లెక్కింపుకు అవసరమైన శిక్షణ కార్యక్రమాల నిర్వాహణ, రౌండ్ల వారిగా ఫలితాల ట్యాబులేషన్, ఎన్కోర్‌లో ఫీడ్ చేయడం, అందుకు అవసరమైన ఐటీ సిస్టంల ఏర్పాటు, ఓట్లు లెక్కింపు పూర్తయిన తదుపరి ఇవిఎంలను సీల్ చేసే విధానంపై అవగాహన. స్టేట్యూటరీ నివేదిక, రౌండ్ వైస్ నివేదికలు పంపించేందుకు ప్రత్యేక బృందాల ఏర్పాటు. ఈ నెల8వ తేదీలోపు నివేదించాల్సిన ఇండెక్స్ కార్డు రూపొందించే విధానం,మూడు అంచెల భద్రత వ్యవస్థ ఏర్పాటు తదితరంశాలపై సిఇఒ ముఖేష్‌కుమార్ చర్చించారు.

పోలీసు కమీషనర్లు, జిల్లా ఎస్పీలను పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అప్రమత్తం చేసామన్నారు. లెక్కింపు రోజున ఎటువంటి హింసాత్మక ఘటనలకు ఆస్కారం లేకుండా ఇప్పటికే ఆయా సున్నిత,అతి సున్నిత ప్రాంతాల్లో పోలీసులు బలగాలు దించామన్నారు.అల్లర్లు జరిగే అవకాశాలున్న చోట సాయుధ బలగాలుంటాయన్నారు.ఈ అంశంలో ఎటు వంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 111 నియోజకవర్గాల్లో 20 రౌండ్లు, 61 నియోజకవర్గాల్లో 21 నుంచి 24 రౌండ్లు,మిగిలిన మూడు నియోజకవర్గాల్లో 25కు పైగా రౌండ్లులో ఓట్ల లెక్కింను ఉంటుందని మీనా తెలిపారు. 111 నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం 2 గంటలకు, 61 నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకు మిగతా మూడు నియోజకవర్గాల్లో సాయంత్రం 6గంటల్లోపు లెక్కింపు ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు. లెక్కింపు ఉదయం 8గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ప్రతి అరగంటకు ఒక రౌండ్ పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉదయం 10గంటల కల్లా ఫలితాలపై ఒక స్పష్టత వస్తుందన్నారు.ఆ వెంటనే ఆ రౌండు ఫలితాలు వెల్లడిస్తామన్నారు.

తొలుత సైనిక దళాల్లో పనిచేసే సర్వీసు ఓటర్లుకు సంబంధించిన ఎలక్ట్రానికల్లీ ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలట్ సిస్టమ్‌లో వచ్చిన ఓట్లును లెక్కించి ఆ తరువాత పోస్టల్ బ్యాలెట్ పత్రాల్లోని ఓట్లును లెక్కిస్తారన్నారు.ఆ లెక్కింపునకు అర్ధగంట కంటే ఎక్కువ సమయం పడితే ఓ వైపు వాటిని లెక్కిస్తునే 8.30 గంటలకు ఇవిఎంలు లెక్కింపు ప్రారంభిస్తారు.ఓట్ల లెక్కింపు విధానంపై కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్ధులకు ముందుగానే అవగాహన కలిగిస్తామన్నారు. కౌంటింగ్ >>2



ఆదివారం విశాఖలో కురిసిన భారీ వర్షానికి కారుపై విరిగిపడిన వృక్షం

# ముంచెత్తిన వాన

## రాష్ట్రంలోకి ప్రవేశించిన నైరుతి పవనాలు

## పలు జిల్లాల్లో భారీ వర్షాలు

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో నైరుతి పవనాలు ప్రవేశించాయి. వాతావరణశాఖ ప్రకటించినట్లుగా నైరుతి పవనాలు రాయలసీమ మీదుగా ఎపిలో ప్రవేశించాయి. మరో మూడు రోజుల్లో నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ అభిప్రాయపడ్డా ఆదివారం ఇవి రాయలసీమ మీదుగా ఎపిలో ప్రవేశించాయి. ఇప్పటికే నైరుతి పవనాలు కేరళలో ప్రవేశించాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్ధ(ఏపీఎస్డీఎంఎ) ఎండి రోణంకి కూర్మనాధ్ ఈ ఉదయం తెలిపారు. మన రాష్ట్రంలోకి ఇవి వేగంగా ముందుగానే ఇవి వచ్చేసాయని వివరించారు.రాయలసీమలో ప్రవేశించేందుకు పరిస్ధితులు అనుకూలరీతిలో ఉన్నందున అటుగా ముందుగా ప్రవేశం >>2



ఆదివారం తీహార్ జైలుకు వెళ్లేముందు తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకుంటున్న కేజ్రీవాల్

# తీహార్ జైలులో లొంగిపోయిన కేజ్రీవాల్

## ముగిసిన బెయిలు

## 5 దాకా జ్యుడీషియల్ కస్టడీలోనే

**న్యూఢిల్లీ, జూన్ 2:** ఎన్నికల ప్రచారానికి సుప్రీం కోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ముగియడంతో ఆదివారం తీహార్‌జైలులో లొంగిపోతానని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వెల్ల డించినట్లుగాను ఆయన మధ్యాహ్నం >>2

# అరుణాచల్‌లో బిజెపి తొలిగెలుపు

## సిక్కింలో ఎస్కేఎంకు భారీ మెజారిటీ



**న్యూఢిల్లీ, జూన్ 2:** ఈశాన్యరాష్ట్రాలనుంచే బిజెపి హవా ప్రారంభం అయింది. అత్యంత కీలక సరిహద్దు రాష్ట్రం అయిన అరుణాచల్‌ప్రదేశ్‌లో బిజెపి అతిపెద్దపార్టీగా అవతరించింది. మొత్తం 60 స్థానాలకుగాను నామినేషన్లముగింపు తర్వాతనే పదిసీట్లు పోటీలేకుండా గెలుచుకుంది. ఇపుడు 46 స్థానాలను గెలుచుకోగలిగింది. ఇక మేఘాలయ సిఎం కోన్రాడ్ సంగ్మా పార్టీ నేషనల్ పీపుల్స్ పార్టీ ఐదుస్థానాల్లో విజయం సాధించింది. అలాగే సిక్కింలో కూడా ప్రస్తుత ప్రభుత్వమే మళ్లీ అధికారంలోకి వస్తోంది. సిక్కిం క్రాంతికారి మోర్చా తిరిగి అధికారం చేపడుతోంది. మొత్తం 32 స్థానాల్లో 31 సీట్లు కైవసంచేసుకుంది. విపక్షంలోని సిక్కిమ్ డెమొక్రటిక్‌ఫ్రంట్ కేవలం ఒకే ఒక్కస్థానం గెలిచింది. విపక్ష నేత సుదీర్ఘకాలంపాటు సిక్కిం సీఎంగా పనిచేసిన పవన్ చామ్లింగ్ పోటీచేసిన రెండు స్థానాల్లోను పరాజయం పాలయ్యారు. సిక్కింలో ప్రస్తుత ముఖ్యమంత్రి >>2



# కూటమికి అఖండ విజయం



## కౌంటింగ్‌లో 3 పార్టీల నేతలు సమన్వయంతో ఉండాలి

## డిక్లరేషన్ తర్వాతే అభ్యర్థులు కౌంటింగ్ నుంచి బయటకు రావాలి

## సూచనలు ఇచ్చిన పురందేశ్వరి, అరుణ్ సింగ్, నాదెండ్ల తదితరులు

**అమరావతి, జూన్2, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికల ఫలితాల్లో 'కూటమి' తిరుగులేని విజయం సాధిస్తుందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. విజయం కోసం మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు మంచి సమన్వయంతో పనిచేశారని అన్నారు. జనసేన అధినేత పవన్‌కల్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరితో పాటు మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు బాగా కష్టపడ్డారని అన్నారు. 'కూటమి' ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులతో చంద్రబాబు ఆదివారం జూమ్ కాల్ నిర్వహించారు. కౌంటింగ్ ప్రక్రియలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలపై నేతలకు పలు సూచనలు చేశారు. 'ఎగ్జిట్ పోల్స్' అన్నీ 'కూటమి' విజయం వైపే మొగ్గు చూపించాయని తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందని తెలిపారు. అభ్యర్థి ఎవరైనా ఓట్లు బదిలీ కావాలన్న ఉద్దేశ్యంతో మూడు పార్టీల నేతలు, కార్యకర్తలు కష్టపడి పనిచేశారని అన్నారు. ఓటమి భయంతో కౌంటింగ్‌పై వైఎస్సార్సీ అర్థం లేని ఆరోపణలు చేస్తోందని అన్నారు. తమ ఓటమికి కారణాలు వెతుక్కునే పనిని ఇప్పటికే అధికార పార్టీ మొదలు పెట్టిందన్నారు.

**ఇసి ఆదేశాలపై కోర్టుకు వెళ్లి వైఎస్సార్సీ హంగామా:** పోస్టల్ బ్యాలట్ డిక్లరేషన్‌పై ఇసి ఇచ్చిన ఆదేశాలపైనా కోర్టు వెళ్లి హంగామా చేయాలని చూశారని చంద్రబాబు పేర్కొన్నారు. కౌంటింగ్ రోజు కూడ అనేక అక్రమాలు,దాడులకు తెగబడే అవకాశం ఉందన్నారు.

'కూటమి' ఏజెంట్లు, అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కౌంటింగ్ ఏజెంట్లు, చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రానికి సమయానికి చేరుకోవాలని, అధికారులు నిబంధలను పాటించేలా కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు పనిచేయాలని అన్నారు. ఇవిఎంలను స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి తీసుకొచ్చే సమయంలో అప్రమత్తగా ఉండాలని సూచించారు. పూర్తిస్థాయి ఫలితాలు వచ్చేవరకూ ఎవరూ అశ్రద్ధ వహించొద్దని తెలిపారు. కౌంటింగ్ పూర్తయ్యే వరకు ప్రతి ఏజెంట్ కౌంటింగ్ కేంద్రంలోనే ఉండాలని సూచించారు. ఆర్వో వద్ద డిక్లరేషన్ ఫాం తీసుకున్న తర్వాతే అభ్యర్థులు కౌంటింగ్ గది నుంచి బయటకు రావాలని తెలిపారు.

**రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్న ఎన్డీయే: అరుణ్‌సింగ్**

బిజెపి జనరల్ సెక్రటరీ అరుణ్ సింగ్ మాట్లాడుతూ, ఎపిలో ఎన్డీయేకు 21 వరకు ఎంపి సీట్లు వచ్చే అవకాశం ఉందని, ఎగ్జిట్ పోల్స్‌లో వెల్లడైందని తెలిపారు.

రాష్ట్రంలోనూ 53శాతం ఓట్లతో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందని అన్నారు. లెక్కింపులో అనుమానాలు ఉంటే రీకౌంటింగ్ అడగాలని సూచించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, ఓటమి భయంతో ఎన్నికల సమయంలో అల్లర్లకు పాల్పడిన వైఎస్సార్సీ ,. కౌంటింగ్ సమయంలో కూడా ఘర్షణలకు దిగే అవకాశం ఉందని, ప్రతి అభ్యర్థి లీగల్ టీంను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

# పోస్టల్ బ్యాలట్ ఓట్లు ఎటువైపు?



## మార్గదర్శకాలపై సుప్రీంను ఆశ్రయించిన వైకాంగ్రెస్

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఎగ్జిట్ పోల్ పర్వం ముగిసింది.అధికార పార్టీకి,ఎన్డీఏ కూటమికి ఆయా అంచనా సంస్ధలు సమాంతరంగా గెలుపుపై తమ దీమాను కలిగించాయి.కచ్చితంగా రేపు ఉదయం 8గంటలకు ఓట్లు లెక్కింపు జరుగుతున్న దశలో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్న ఓటర్లు ఎటు మొగ్గ చూపిస్తారనే అంశంపై కీలక చర్చ జరుగుతుంది.అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పోస్టల్ బ్యాలట్ తమకు అనుకూలత ఉంటుందనే దీమాతో ఉన్నా,ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసారనే కథనాలను అనుసరించి ఈ ఓట్లు అధికంగా తమకే పడతాయని ఏన్డీఏ కూటమి పూర్తి నమ్మకంతో ఉంది.ఈ క్రమంలో ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలట్‌కు సంబంధించి కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. రిటర్నింగ్ అధికారి సంతకం ఉంటే,చాలు ఆయన హోదాను, ఇతర వివరాలను తెలిపే సిల్/స్టాంప్ లేక పోయిన ఆ ఓటు చెల్లుబాటు అవుతుందని తెలిపింది.దీనిపై వైకాంగ్రెస్‌పార్టీ ఎపి హైకోర్టును ఆశ్రయించింది. అయితే ఎన్నికల కమిషన్ నిబంధనలు వ్యవహారాల్లో తాము జోక్యం చేసుకోమని శనివారం రాత్రిసమయంలో తెల్చి చెప్పింది. దీనిపై వైకాంగ్రెస్ సుప్రీంను ఆశ్రయించింది.

అక్కడ ఈ కేసుపై ఎటువంటి తీర్పు ఉంటుందనే అంశాన్ని పక్కనపెడితే,ఆదివారం ఎపి సిఇఒ ముఖేష్‌కుమార్ పోస్టల్ బ్యాలట్‌కు తామిచ్చిన అంటే కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు అమలవుతాయని స్పష్టం, ఈ క్రమంలో పోస్టల్ ఓట్లు ఎన్ని పోల్ అయ్యాయనేది గమనిస్తే ఉపాధ్యాయులు 1.60లక్షలు, పోలీసులు 1.30లక్షలు, రెవెన్యూ అధికారులు 60,000, పోలీసులు, ఇతరులు 1,30లక్షలు, సచివాలయ ఉద్యోగులు 50,000, ఇతర శాఖ ఉద్యోగులు 44,216 మందితోకలిపి మొత్తం పోస్టల్ బ్యాలట్‌లు ఉన్నట్లు సమాచారం. ఇవి మొత్తం పోస్టల్ బ్యాలట్లు 4,44,216 మంది పోస్టల్ బ్యాలట్ కోసం నమోదులో చేసుకున్నారు.వీరు కాక అదనపు పోస్టల్ బ్యాలట్ (ఇతరరాష్ట్రాలవిధుల్లో వుండి ఓటు హక్కును నిర్దేశితపద్ధతి వినియోగించుకున్నవారు). హోం ఓటింగ్ వివరాలును అనుసరించి వృద్దులు 13,1755 మంది, ఎమర్జెనీ కార్మికులు 27,100 మంది, వికలాంగులు 12,718 మంది,సర్వీస్ ఓటర్లు 41,398 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి దాఖలు చేసుకున్నారు.

మొత్తంగా 5.9లక్షలుమంది పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని వినియోగించే దిశలో ముందుకు వచ్చారు. వీరంతా దాదాపు ఓటు హక్కు విని యోగించుకుంటారని భావించినా, లభించిన సమాచారం మేరకు మాత్రమే 3.50లక్షలకు పైగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్నా దిశలో ఎటు మొగ్గ చూపారన్నదే ఇప్పుడు ప్రశ్న!.వైకాంగ్రెస్ ఈ పోలైన ఓట్లు సచివాలయం, ఇతర శాఖల ఉద్యోగులు తమకు అనుకూలరీతిలో ఓటు వేసారనే దిశలో ఉంది.అయితే ఉద్యోగులు దాదాపు వార్‌వన్‌సైడ్ అన్న దిశలో తమకే ఓటు వేసారని ఎన్డీఏకూటమి పక్షాలు దీమాతో ఉన్నారు.

# టెన్షన్.. టెన్షన్..



## ఇక కొన్ని గంటల్లోనే..

## నరాలు తెగే ఉత్కంఠ

## రేపటి కౌంటింగ్‌పైనే అందరి దృష్టి

**న్యూఢిల్లీ, జూన్ 2:** దేశవ్యాప్తంగా ఇపుడు అందరి నోటా జరుగుతున్న చర్చ ఒక్కటే. అబ్‌కీబార్ చార్‌సౌపార్ అన్న నినాదం వాస్తవరూపంలోకి వస్తుందా లేక విపక్ష కూటమికి సీట్లు కట్టబెడతారా అన్నదే తీవ్రస్థాయిలో నడుస్తున్న చర్చ. మరో 24 గంటల్లో ఫలితాల వెల్లడికి కసరత్తులు ముమ్మరం అయ్యాయి. ఉదయం నుంచి రాత్రి చివరిస్థానం ప్రకటించేంతవరకూ అటు రాజకీయ పార్టీల నాయకులు, ఇటు విభిన్న రంగాలప్రముఖులు, స్టాక్ మార్కెట్లట్రేడర్లు, ఇన్వెస్టర్లు అందరూ కూడా ఎంతో ఉత్కంఠగాచూసే రోజు రానే వచ్చేసింది. నాల్గవ తేదీ ఉదయంనుంచి వెలువడే ఫలితాలపైనే ఇపుడు అందరి దృష్టిపడింది. ఇప్పటికే ఎగ్జిట్‌పోల్స్‌లో బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమి ఖచ్చితమైన మెజార్టీతో వస్తోందని అన్ని సర్వేలు తేల్చిచెప్పాయి. కనీసం 365 స్థానాలకుపైబడి గెలుస్తుందని కొన్ని చెపుతుంటే మరికొన్ని సంస్థలు 398 స్థానాలు అలా కాకుండా 400కిపైబడి ఎన్డీయే కూటమి గెలుస్తుందన్న అంచనాలు పెరిగిపోయాయి.

విపక్ష కూటమి సైతం తమకు 295 స్థానాలు వస్తాయని అంచనావేసింది. ఉత్తరాది రాష్ట్రాల్లో బిజెపికి బలమైన మద్దతు ఉండటంతో అక్కడే స్థానాలు ఎక్కువ గెలుచుకుం టుందన్న విశ్వాసంతో ఆపార్టీ ఉంది. దక్షిణాది రాష్ట్రాలపై ఫోకస్ పెట్టిన బిజెపి ఈసారి దక్షిణా దిలో కూడా అడుగుపెడుతున్నట్లు సంకేతాలిచ్చింది. అదేవిధంగా నువ్వానేనా అన్నట్లుగా జరిగిన పోటీలో పశ్చిమబెంగాల్‌కూడా ఒకటి. ప్రధాని మోడీ, అమిత్‌షా, నడ్డాలు ఫోకస్ పెంచిన రాష్ట్రాల్లో బిజెపి పరంగా తెలంగాణ, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలు ఎక్కువగా ఉన్నాయి. ఈరాష్ట్రాల్లోనే మోడీ, అమిత్‌షాలు విస్తృతంగా పర్యటించి ప్రచారంచేసారు. అనుకున్నట్లుగానే ఈ రాష్ట్రాల్లో బిజెపి తన బలం పెంచుకోబోతోందని సర్వేలు కూడా వెల్లడించాయి. >>2



ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ లత్కర్, ఎస్పీ మల్లికా గార్గ్

# పల్నాడు జిల్లాలో ప్రత్యేక భద్రత

## ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించిన కలెక్టర్

**నరసరావుపేట, జూన్ 2 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధమైందని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లత్కర్, ఎస్పీ మల్లికా గార్గ్‌లు తెలిపారు. ఆదివారం జిల్లా ఎన్నికల అధికారులతో వారు సమావేశం నిర్వహించారు. అదే విధంగా కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించి అక్కడ అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. కౌంటింగ్ ఏజెంట్లు 4వ తేదీ 6 గంటలకల్లా >>2



# జాతీయ హదారిపై టోల్ ఫీ పెంపు

**విజయవాడ,జూన్2,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో జాతీయ రహదారులపై టోల్ ఫీలు భారీగా పెంచారు. సోమవారం ఉదయం తొలిగంట నుంచి టోల్‌రుసుములు పెరిగాయి. విజయవాడ-హైదారాబాద్ 65వ జాతీయ రహదారిపై కీసర (నందిగామ), చిల్లకల్లు. పంతంగి, కొర్లపహడ్ దగ్గర టోల్‌ప్లాజాలున్నాయి. కార్లు,జీపులు, వ్యాన్‌లకు ఒక వైపు ప్రయాణానికి రూ.అయిదు,రెండు వైపుల ప్రయాణానికి రూ.10, తేలికపాటి వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రూ.10, ఇరు వైపుల ప్రయాణానికి కలిపి రూ.20, బస్సులు, ట్రక్కులకు ఒక వైపు ప్రయాణానికి రూ. 25,ఇరు వైపులా కలిపి రూ.35,భారీ రవాణా వాహనాలకు ఒక వైపు ప్రయాణానికి రూ.35, ఇరువైపుల కలిపి రూ.50 వరకు పెంచారు. 24గంటల లోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు రుసుములో 25శాతం రాయితీ ఉంటుంది.ఈ విధానం కీసరటోల్‌ప్లాజా దగ్గర అమలులో లేదు. ఆయా టోల్ ప్లాజాల పరిధిలో స్థానికులకు నెలవారిపాస్‌లు అమలులో ఉంటే వాటి రుసుము రూ.330నుంచి రూ.340లకుపెంచారు. విజయవాడ -గుంటూరు.విజయవాడ- విశాఖ జాతీయ రహదారుల పరిధిలోని అన్ని టోల్‌ప్లాజ్‌ల వద్ద వాహనాలకు అమలులో ఉన్న టోల్ రుసుములు నేటి నుంచి పెరిగాయి.ప్రతి ఏటా ఏప్రిల్ 1న టోల్ రుసుములు పెంచుతున్నారు.ఈ ఏడాది ఎన్నికల జరుగుతున్న క్రమంలో టోల్‌రుసుము పెంచొద్దని ఎన్నికల సంఘం ఆదేశించింది.



ఆదివారం విశాఖలో కురిసిన భారీ వర్షానికి జలమయమైన రోడ్లు

# ముంచెత్తిన వాన

>> చాయన్నారు. కోస్తాంధ్ర జిల్లాల్లో ఈ ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల పాటు పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. నేటి నుంచి చిత్తూరు, కడప, అల్లూరి సీతారామరాజు, తిరుపతి, కర్నూలు, అన్నమయ్య, నంద్యాల, కడప, శ్రీ సత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. విజయనగరం, నెల్లూరు, శ్రీకాకుళంచ ప్రకాశం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, పల్నాడు, పార్వతీపురం మన్యం, బాపట్ల, విశాఖ గుంటూరు, అనకాపల్లి, ఎన్టీఆర్, కాకినాడ, కృష్ణా, కొనసీమ, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఏపీలో దాదాపు అన్ని ప్రాంతాల్లో ముసురు వాతావరణం నెలకొని ఉంది. ఇదే సమయంలో తీవ్ర ఉక్కపోత ఉండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. విశాఖలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన ఈ భారీవర్షం కురిసింది. వాన సామాన్యజీవనంపై తీవ్ర ప్రభావం చూపించింది. విజయవాడ నగర శివారు గ్రామాలు, పరిసర పట్టణాల్లో ఓ మోస్తరు వానలు పడ్డాయి. వానల నేపథ్యంలో చల్లటి వాతావరణానికి తోడు ఉక్కపోత కొనసాగడం విచిత్రమైన పరిస్థితిగా ప్రజలు వ్యాఖ్యానిస్తు న్నారు. ఈ పరిస్థితికి తెరదించుతూ నేటి సాయంత్రం పలు ప్రాంతాల్లో కుంభవృష్టి కురిసింది. ఆదివారం తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో 53.7 మి, మీలు కోనసీమలోని ముమ్మిడివరంలో 47.7 మిమీ, చిత్తూరుజిల్లా పుంగనూరులో 33మిమీ, కాకినాడజిల్లా గండేపల్లిలో 23.22 మిమీ, అల్లూరి సీతారామరాజు జిల్లా అనంత గిరిలో 22మిమీలు, కాకినాడ జిల్లా పెదపూడిలో 20.2 మిమీ చొప్పున వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖాధికారులు తెలిపారు.


# టెన్షన్.. టెన్షన్..

>> సర్వేల్లో ఫలితాలు ఎలా ఉన్నా వాస్తవ రూపంలో వస్తేనే వాటికి సార్థకత ఉంటుందని విపక్ష ఇండియా కూటమి నేతలు విశ్వసిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది, బీహార్‌లో లాలూప్రసాద్ ఆర్జేడీ, ఒడిశాలో బిజు జనతాదళ్, పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌ల పలుకుబడికి ఈ ఎన్నికలు నిదర్శనంగా నిలుస్తాయని నిపుణులు పేర్కొంటున్నారు. నరాలు తెగే ఉత్కంఠకు మరో 24 గంటల్లో తెరపడు తుండటంతో అందరు ఫలితాలకోసం ఆసక్తితో ఎదురు చూస్తు న్నారు. మెజార్టీ మార్కును దాటేస్తామని ఎవరికివారే ప్రకటిస్తున్నారు. ఇండియా కూటమి కూడా 295 అని చెపుతుంటే అబ్‌కీబార్ చార్ సౌపార్ అని ఎన్డీయే కూటమి ధంకాబజాయిస్తుంది. దేశవ్యాప్తంగా వెలువడిన సర్వేల్లో అత్యధికశాతం మోడీ హ్యాట్రిక్ ఖాయమన్న అంచనాలే వచ్చాయి. ఈనేపథ్యంలో ఓట్లలెక్కింపుపై అధికార, విపక్షాలు ఎవరికివారు తమతమత అంచనాలను పెంచుకుంటూ పోతున్నారు. రాజకీయ పార్టీల సంగతి అలా ఉంచితే రియాల్టీ రంగం కూడా ఎన్నికల ఫలితాలకోసం ఎదురుచూస్తోంది ఎన్డీయే, లేదా ఇండియా ఏది అధికారంలోకి రావచ్చున్నది రియాల్టర్ల మధ్య ఎడతెగని చర్చలు జరుగుతున్నాయి. ప్రభుత్వాలు మారినపుడల్లా రియల్‌ఎస్టేట్ ధరలు చుక్కలనంటడం అనేది సహజపరిణామం. ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో అయితే ఈ లెక్కలు మరింత ఎక్కువగా ఉన్నాయి. ఇదిలా ఉంటే ఈసారి పార్లమెంటు ఎన్నికలతో పాటు ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్‌లజోరు పెరిగిపోయింది. ఎన్డీయే కూటమికి ఎన్ని సీట్లు వస్తాయి, చంద్రబాబు, జగన్‌లకు వచ్చే మెజార్టీపైనా జోరుగా బెట్టింగ్‌లు సాగుతున్నాయి. ఎక్కడికక్కడ కట్టడిచేద్దామన్నా డిజిటల్ స్థాయిలోనే పందేలు జోరుగా కొనసాగుతున్నాయి.

# అంతా అప్రమత్తం

>> కేంద్రంలోకి అభ్యర్దులకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. సమస్యాత్మక జిల్లాల్లో లెక్కింపు రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా 144 సెక్షన్ అమలు చేస్తు న్నామన్నారు.
అక్కడ ప్రత్యేక పర్యవేక్షణకు సీనియర్ పోలీసు అధికారులను నియమిస్తామన్నారు. పోలింగ్ అనంతరం హింసాత్మక ఘటనలు జరిగిన జిల్లాల్లో ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. పల్నాడు జిల్లాలో రాష్ట్ర డిజిపితో కలిసి పర్యటించి అక్కడి పరిస్థితులను పరిశీలించామన్నారు. ఎక్కడిక్కడ అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఓటింగ్ సరళి, లెక్కింపు ప్రక్రియను అనుసరించి తుది ఫలితాలు కౌంటింగ్ రోజున రాత్రి 8-9గంటల నడుమ విడుదల కావొచ్చునని వివరించారు. ఓట్లు లెక్కింపు కేంద్రాలు చాలా దూరంగా ఆయా పార్టీల అభిమానులు కార్యకర్తలను ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.
ఓట్లు లెక్కింపు అప్డేట్ సమాచారం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామన్నారు. ఓట్లు లెక్కింపులో ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు చేపట్టాలని అధికారులకు ఆదేశించామన్నారు. ఆ తదుపరే ఇవిఎంల వారీగా పోల్ అయిన ఓట్లను లెక్కింపు జరుగుతుందన్నారు.. ఓట్ల లెక్కింపుకు సుశిక్షితులైన సిబ్బందిని నియమించుకోవాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఓట్లు లెక్కింపు ఎంపిక అధికారులకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ముందుగానే నిర్వహించాలన్నారు. అదే విధంగా హై స్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యంతో అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్స్‌ను కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.
కౌంటింగ్ అధికారులు, సిబ్బంది వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకోవాలని, కౌంటింగ్ అధికారులు, సిబ్బంది మొబైల్ ఫోన్స్ డిపాజిట్‌కు ప్రత్యేకంగా కౌంటర్లను కూడా ముందుగానే ఏర్పాటు చేసుకోవాలన్నారు. గుర్తింపు కార్డులు లేని వ్యక్తులను, అనధికార వ్యక్తులను, ఇతరుల వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంగణాల్లోకి అనుమతికుంచకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇవిఎంలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూముల వద్ద కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలతో పటిష్టమైన మూడు అంచెల భద్రత కొనసాగుతున్నదని, ఓట్ల లెక్కింపులో ఎటువంటి వివాదాలకు తావు లేకుండా సంబంధిత వివరాలను అంటే ఏ రోజున, ఎన్ని గంటలకు, ఎన్ని టేబుళ్లపై ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతున్నది అనే వివరాలను రాతపూర్వకంగా సంబంధిత అభ్యర్థులకు, ఎన్నికల ఏజెంట్లకు ముందుగానే తెలియజేయాలన్నారు. కౌంటింగ్ దృష్ట్యా జూన్ నెల 3,4,5 తేదిలో మద్య విక్రయాలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రకటించిన రీతిలో పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతుందన్నారు. బ్యాలెట్‌పై అటెస్టేషన్ అధికారి సంతకాన్ని పరిగణనలోకి తీసుకుంటామన్నారు, హైకోర్టు ఈ విషయంలో స్పష్టతను ఇచ్చిందన్నారు.

# గన్‌ఫైరింగ్‌లో మహిళా కానిస్టేబుల్ మృతి



వేదవతి (ఫైల్)

**పుంగనూరు, జూన్ 2 ప్రభాతవార్త:** మండలంలోని భీమగానిపల్లికు చెందిన వేదవతి 26 అనే మహిళా కానిస్టేబుల్ అన్నమయ్యజిల్లా రాయ చోటిలో గన్ ఫైరింగ్‌లో మృతి చెందినట్లు తెలిసింది. భీమగానిపల్లికు చెందిన వేదవతి మహిళా కానిస్టేబుల్‌గా ప్రస్తుతం అన్నమయ్యజిల్లా రాయచోటి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వర్తిసో _ంది. ఈక్రమంలో ఆదివారం ఆమె గన్ ఫైరింగ్‌లో మృతిచెందినట్లు సమాచారం అందింది. అయితే, ఆమె తనవద్ద ఉన్న గన్‌తో కాల్చుకున్నట్లు కొందరు చెబుతున్నా, ఈసంఘటన ఎలా జరిగిందనే విషయం ఇంకా వెల్లడికాలేదు. పుంగనూరు పోలీస్ కోచింగ్ అకాడమీలో పని చేస్తున్న మదనపల్లికు చెందిన దస్తగిరి అనే వ్యక్తిని 2016లో వివాహంచేసుకుంది. చిత్తూరులో కానిస్టేబుల్‌గా పనిచేస్తూ ఏడాది క్రితం బదలీపై అన్నమయ్యజిల్లా రాయచోటికి వెళ్ళింది. భార్యాభర్తలిద్దరూ రాయచోటిలోని ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం సెంట్రీ డ్యూటీలో ఉన్న వేదవతి గన్‌పేలుడులో మృతి చెందింది. ఆమె ఆత్మహత్య చేసుకుందా..లేదా గన్ మిస్‌ఫైర్ అయిందా అన్న విషయం తెలియలేదు. రాయచోటి డిఎస్పీ రామచంద్రరావు, సిఐ సుధాకర్‌రెడ్డిలు ఆమె మృతదేహాన్ని రాయచోటి ఏరియా వైద్యశాలకు తరలించారు. భీమగానిపల్లికు చెందిన వేదవతి మరణం విషయం తెలియగానే పెద్దఎత్తున స్థానికులు రాయచోటికి తరలి వెళ్లారు.



ఆదివారం మాచర్లలో ఆక్టోపస్ బలగాలు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న దృశ్యం

# పటిష్ట బందోబస్తులో మాచర్ల

## దుకాణాలు మూసివేత, ప్రత్యేక బలగాలు మొహరింపు

**మాచర్ల, జూన్ 2 ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్, తదుపరి రోజున జరిగిన హింసాత్మక సంఘటనలు పునరావృతం కాకూడదని ఉన్నతాధికారులు మాచర్లలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణానికి ఆక్టోపస్ బలగాలను దింపి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. వజ్ర వాహనాన్ని అందుబాటులో ఉంచారు. పట్టణ శివారు ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. పట్టణంలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. సరైన కారణం లేకుంటే ఆ వాహనాలను వెనక్కు పంపుతున్నారు. పట్టణంలో 144 సెక్షన్, 30 యాక్ట్ అమలులో ఉందని మైక్ అనౌన్స్‌మెంట్ చేస్తున్నారు. దుకాణాలను మూసివేయించారు. ప్రజలు గుంపులుగా ఉండకుండా చేస్తున్నారు. నిత్యావసరాలైన పాలు, కూరగాయల దుకాణాలను ఉదయం 9 గంటల వరకు ఉంచారు. దుకాణాలన్నీ మూతపడడంతో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారాయి. ప్రధాన కూడళ్ల వద్ద పోలీసు బలగాలు మోహరించాయి. కౌంటింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పటిష్ట చర్యలను తీసుకుంటున్నారు.

# పల్నాడు జిల్లాలో ప్రత్యేక భద్రత

>> జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలకు చేరుకోవాలన్నారు. సెల్‌ఫోన్లకు అనుమతి లేదన్నారు. కౌంటింగ్ ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్స్ ఓపెన్ చేస్తామన్నారు. సూపర్‌వైజర్లు, అసిస్టెంట్ సూపర్‌వైజర్లకు ఇప్పటికే ఓట్ల లెక్కి ంపుకు శిక్షణ పూర్తి చేస్తామన్నారు. ఎన్నికల ప్రధాన అధికారి ద్వారా అందించిన మీడియా పాసుల ద్వారా మీడియా ప్రతినిధులను అనుమతిస్తామన్నారు.
మీడియా ప్రతినిధులకు కౌంటింగ్ కేంద్రాలలోకి అనుమతి లేదన్నారు. హింసాత్మక సంఘటనలకు దిగితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. రౌండ్ల వారీగా ఫలితాలు, ఓట్ల లెక్కింపు, అవసరమైన శిక్షణను అధికారులకు, సిబ్బందికి ఇవ్వడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రాలలో మోడల్ కోడ్‌ఆఫ్ కాండెక్ట్ ప్రకారం నడుచుకోవాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి విడివిడిగా కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద అత్యంత ప్రతిష్ఠమైన బందోబస్తును, సి.సి.కెమేరాలను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎస్పీ మల్లికా గార్గ్‌లు తెలియజేశారు. వారి వెంట జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, డిఆర్ఓ వినాయకం పాల్గొన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:02/06/24

DAY - SINGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 723971
2nd Prize Rs.7000/- 00240
3rd Prize Rs.3500/-
02875 20601 38364 44709 49937
52160 57109 89646 91237 94217
4th Prize Rs.200/-
2172 2458 2495 2543 4869 5011 6862
7188 8175 9649
5th Prize Rs.100/-
0649 1708 3259 3658 6183 6625 7443
7834 9575 9783
6th Prize Rs.50/-
0141 1680 2523 4493 5993 7409 8478
0317 1767 2637 4571 6192 7419 8513
0344 1805 2914 4658 6415 7440 8788
0433 1815 2962 4672 6459 7549 8919
0467 1888 3282 4683 6568 7589 8969
0691 1964 3324 4783 6691 7641 9052
0736 1993 3405 4864 6705 7688 9278
0888 2087 3503 4988 6714 7807 9340
1067 2113 3548 5232 6793 7809 9458
1073 2145 3563 5319 6811 7889 9494
1174 2244 3773 5439 6844 8070
1212 2267 3912 5469 6867 8245
1230 2311 4094 5684 6941 8342
1278 2326 4110 5688 7118 8374
1368 2349 4276 5916 7235 8401

DAY - KUIL SERIES Dr No:241
1st Prize Rs.100000/- 221340
2nd Prize Rs.7000/- 67668
3rd Prize Rs.3500/-
03933 05871 13848 15451 17450
18523 54738 74180 86682 95331
4th Prize Rs.200/-
0354 0655 1373 1657 3386 6350 7413
8022 8825 9684
5th Prize Rs.100/-
0734 0810 1059 5648 5967 6091 6182
6482 7109 8397
6th Prize Rs.50/-
0302 1470 2819 4048 6208 7738 9248
0379 1548 3043 4219 6226 7844 9392
0399 1655 3201 4515 6340 7989 9403
0518 1688 3288 4546 6360 8139 9423
0676 1702 3326 4688 6470 8348 9439
0730 1757 3375 4691 6511 8382 9444
0778 1799 3419 4746 6615 8405 9604
0790 2106 3504 4938 6685 8468 9714
0799 2264 3620 5140 6836 8569 9894
0835 2298 3628 5260 6851 8796 9984
0922 2348 3636 5317 7265 9016
1125 2405 3660 5497 7412 9035
1317 2409 3700 5557 7541 9084
1325 2537 3949 5621 7575 9121
1395 2558 3966 5925 7685 9204

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:02/06/24

DAY - ROSA SERIES Dr No:241
1st Prize Rs.100000/- 584521
2nd Prize Rs.7000/- 98900
3rd Prize Rs.3500/-
02286 08215 26045 38408 53062
80618 83964 94894 97486 98564
4th Prize Rs.200/-
0591 1267 1801 2676 3794 4402 5391
8073 8251 8402
5th Prize Rs.100/-
2882 3033 3905 4318 4731 5525 5827
6056 8690 9636
6th Prize Rs.50/-
0001 1440 2986 5199 5568 7418 9076
0046 [illegible] 3063 5203 [illegible] 7452 9377
0259 1654 3149 5213 5684 7689 9400
0285 1882 3211 5218 6127 7734 9548
0347 1918 3345 5316 6134 7764 9564
0539 2067 3610 5332 6149 7770 9645
0556 2078 3738 5342 6531 7931 9743
0722 2157 4059 5376 6573 7991 9747
0914 2353 4257 5384 6882 8319 9840
0954 2385 4279 5390 6937 8487 9844
0970 2438 4427 5399 7052 8685
1085 2446 4439 5420 7131 8806
1211 2525 4622 5517 7235 8917
1248 2585 4882 5532 7400 8970
1281 2597 4887 5541 7417 9001

DAY - DEAR SERIES Dr No:241
1st Prize Rs.100000/- 676679
2nd Prize Rs.7000/- 35516
3rd Prize Rs.3500/-
11182 43280 63125 80577 86948
88619 89819 92265 93819 96366
4th Prize Rs.200/-
2238 2451 3002 3554 5289 5999 6278
8184 9145 9988
5th Prize Rs.100/-
1387 2042 2805 5116 6683 6968 7104
7175 8172 8629
6th Prize Rs.50/-
0050 0936 2775 4211 6214 7254 9129
0200 1056 2917 4494 6219 7327 9385
0251 1257 2950 4538 6220 7516 9407
0305 1287 2964 4704 6265 7617 9462
0350 1602 3066 4759 6427 7873 9487
0438 1632 3083 5072 6563 7890 9550
0448 1666 3231 5136 6642 8125 9571
0590 1797 3331 5259 6650 8357 9581
0601 1804 3449 5266 6681 8375 9611
0628 2076 3457 5308 6733 8586 9899
0777 2212 3521 5505 6828 8900
0782 2262 3653 5549 6979 9022
0799 2356 3715 5691 7000 9025
0876 2600 3901 5711 7105 9027
0893 2664 3946 6115 7204 9053

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:02/06/24

DAY - THANGAM SERIES Dr No:241
1st Prize Rs.100000/- 756890
2nd Prize Rs.7000/- 05051
3rd Prize Rs.3500/-
05236 18271 29170 48468 49573
49719 56926 64003 83755 94011
4th Prize Rs.200/-
1674 2467 4066 5255 5535 7444 7523
9323 9721 9992
5th Prize Rs.100/-
1127 1651 1713 2292 3036 4733 7759
9095 9681 9888
6th Prize Rs.50/-
0025 1072 3147 4724 6140 7778 9056
0102 1195 3178 4873 6177 8000 9215
0155 1370 3185 4907 6231 8129 9258
0245 1403 3246 5182 6285 8176 9553
0288 1609 3418 5187 6420 8215 9557
0313 1685 3507 5229 6650 8252 9640
0361 1898 3543 5235 6833 8255 9770
0437 2400 3629 5364 6919 8428 9867
0448 2433 3797 5419 6922 8450 9868
0488 2606 3843 5558 7063 8575 9954
0677 2644 4164 5810 7120 8667
0717 2657 4475 5969 7203 8676
0861 2960 4585 6082 7207 8695
0952 2979 4611 6106 7611 8786
1065 3062 4636 6138 7651 8845

DAY - VAIRAM SERIES Dr No:100
1st Prize Rs.50000/- 292794
2nd Prize Rs.7000/- 93296
3rd Prize Rs.3500/-
04799 27663 30756 56332 74776
74879 78060 79185 80838 82512
4th Prize Rs.200/-
0297 3513 5485 6045 6740 7479 7529
7706 7883 9973
5th Prize Rs.100/-
3619 4348 5101 6316 6369 6964 7805
7824 8600 9748
6th Prize Rs.50/-
0013 1610 3012 4528 6307 7265 8467
0114 1642 3046 4662 6407 7269 8659
0130 1813 3109 4936 6490 7441 8732
0215 1889 3133 5061 6499 7454 8813
0286 1944 3385 5122 6507 7533 8962
0421 2138 3466 5267 6519 7751 9129
0470 2161 3532 5333 6560 7884 9180
0513 2199 3562 5345 6643 7904 9425
0793 2331 3771 5444 6716 7963 9937
0832 2335 3868 5597 6798 7998 9958
0932 2365 3890 5883 6875 8043
1216 2526 4127 5984 7011 8051
1325 2564 4214 6028 7172 8120
1502 2678 4228 6084 7247 8210
1519 2844 4230 6166 7249 8407

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:02/06/24

DAY - NALLANERAM SERIES Dr No:241
1st Prize Rs.50000/- 855743
2nd Prize Rs.7000/- 38551
3rd Prize Rs.3500/-
00362 02197 14795 19114 31531
33390 71268 76617 83725 89031
4th Prize Rs.200/-
0319 1295 2993 4605 5487 5868 6388
6608 8628 9087
5th Prize Rs.100/-
0724 0923 2094 2391 2850 3771 4459
4579 5053 5838
6th Prize Rs.50/-
0013 1476 3056 4902 6406 7960 9507
0046 1488 3331 5017 6600 8022 9513
0076 1551 3339 5164 6772 8132 9529
0243 1769 3343 5203 6799 8157 9547
0271 2056 3660 5246 7132 8256 9568
0294 2260 4033 5566 7145 8430 9602
0407 2328 4086 5581 7277 8626 9815
0506 2367 4375 5611 7302 8712 9818
0594 2372 4425 5644 7424 8854 9924
0659 2396 4447 5657 7425 8911 9936
0874 2468 4563 5857 7438 8952
0894 2767 4568 5869 7439 9092
1144 2801 4679 6103 7528 9144
1397 2818 4739 6227 7585 9325
1449 2958 4890 6352 7745 9352

DAY - MANI SERIES Dr No:100
1st Prize Rs.50000/- 187619
2nd Prize Rs.7000/- 56458
3rd Prize Rs.3500/-
00401 06525 13708 20717 23940
24581 53137 53380 75843 98908
4th Prize Rs.200/-
0193 0351 1410 1575 2634 5085 5592
6337 6808 7625
5th Prize Rs.100/-
0292 0578 3115 5065 5402 5696 7220
7676 8286 9710
6th Prize Rs.50/-
0031 1474 3378 5014 6276 7653 8880
0101 1828 3410 5122 6348 7731 9262
0126 1865 3507 5206 6462 7741 9301
0713 1900 3545 5426 6508 7828 9354
0715 1965 3762 5535 6568 7887 9359
0754 2090 3801 5709 6596 7907 9398
0781 2117 3830 5825 6691 8036 9677
0788 2149 4314 5830 6735 8214 9857
0891 2316 4352 5894 6978 8327 9971
0973 2347 4372 5913 7055 8400 9972
0990 2361 4751 5955 7103 8416
1102 2484 4858 5988 7156 8460
1124 3017 4867 6126 7269 8521
1168 3099 4876 6156 7338 8778
1412 3205 5013 6249 7348 8855

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:02/06/24

DAY - KUMARAN SERIES Dr No:241
1st Prize Rs.50000/- 164645
2nd Prize Rs.7000/- 84339
3rd Prize Rs.3500/-
13320 32265 38032 52577 53468
54503 63426 64056 71283 73436
4th Prize Rs.200/-
0289 1360 4023 4617 4678 5274 6065
6846 8023 9750
5th Prize Rs.100/-
1001 1621 4244 5597 5870 6319 6764
6893 8018 9844
6th Prize Rs.50/-
0066 1816 2666 3704 5357 7727 9317
0085 1818 2803 3983 5382 7835 9388
0091 1821 2942 4204 5808 7901 9413
0136 1863 2946 4292 5847 8236 9475
0297 1882 3066 4299 6225 8290 9535
0463 1924 3079 4462 6453 8372 9593
0553 1937 3104 4594 6638 8424 9618
0616 1945 3129 4769 6857 8684 9748
0640 2254 3224 4848 6930 8732 9795
0730 2282 3351 4869 7057 8835 9910
1207 2299 3464 5025 7105 8937
1453 2584 3477 5046 7303 9071
1469 2621 3511 5056 7564 9118
1587 2638 3531 5322 7602 9137
1806 2642 3652 5337 7621 9220

DAY - VISHNU SERIES Dr No:241
1st Prize Rs.50000/- 468222
2nd Prize Rs.7000/- 74932
3rd Prize Rs.3500/-
08172 09652 20017 38165 44057
54846 55593 60488 78126 78128
4th Prize Rs.200/-
3122 3256 4016 5008 5123 5411 5722
6921 8013 9763
5th Prize Rs.100/-
0124 0546 0550 1886 2379 2535 5312
6735 7390 8789
6th Prize Rs.50/-
0059 1531 3180 4512 5724 7486 9486
0097 1620 3227 4531 5762 7561 9489
0174 1626 3266 4657 5781 7663 9504
0215 1884 3428 4702 5846 7712 9548
0216 2126 3447 4878 5888 8080 9559
0569 2219 3618 4906 5902 8254 9609
0580 2277 3635 5044 6148 8650 9658
0902 2382 3683 5056 6321 8685 9793
0963 2509 3731 5113 6559 8966 9833
1083 2694 3769 5140 6630 8970 9985
1091 2792 3985 5178 6911 9012
1289 2818 4085 5223 6930 9028
1313 3081 4208 5236 7145 9177
1386 3142 4223 5302 7339 9367
1512 3179 4230 5551 7454 9404

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:02/06/24

SWARNALAXMI SERIES Dr No:241
1st Prize Rs.50000/- 258249
2nd Prize Rs.7000/- 71646
3rd Prize Rs.3500/-
14652 25928 36532 36948 47405
58610 69693 71111 82527 93286
4th Prize Rs.200/-
0943 1216 4313 5286 7488 8435 9154
9193 9384 9435
5th Prize Rs.100/-
0074 1237 1360 1579 1838 3950 5607
5729 5894 8574
6th Prize Rs.50/-
0348 1161 2615 3879 5211 6826 8613
0373 1174 2713 4253 5262 6845 8908
0405 1431 2795 4275 5717 6942 8954
0413 1485 2900 4283 5718 6956 9127
0510 1590 2994 4322 5852 6980 9235
0583 1633 3119 4358 6054 7014 9462
0607 1752 3138 4392 6063 7285 9473
0621 1762 3329 4427 6095 7287 9503
0664 1957 3346 4502 6132 7713 9740
0733 1958 3391 4607 6161 7799 9861
0810 1983 3498 4707 6241 7905
0884 2044 3529 4717 6362 7959
0951 2216 3826 4803 6473 8116
1120 2350 3847 4928 6602 8264
1150 2569 3876 5091 6813 8546

DAY - LION SERIES Dr No:100
1st Prize Rs.50000/- 135744
2nd Prize Rs.7000/- 68825
3rd Prize Rs.3500/-
13288 24586 35507 46628 57329
68606 79220 81180 81586 92353
4th Prize Rs.200/-
0502 1318 1324 2081 4843 6148 6525
7485 8026 8536
5th Prize Rs.100/-
0135 1087 2364 2834 4467 6473 6883
7330 8101 9016
6th Prize Rs.50/-
0111 1552 2699 4044 5435 6789 8820
0112 1564 2741 4243 5441 6831 8849
0278 1577 2895 4245 5500 7270 8856
0289 1702 3059 4253 5525 7507 8940
0301 1705 3292 4337 5688 7544 9025
0469 1800 3311 4540 5908 7646 9042
0514 1891 3407 4806 5970 7795 9332
0658 1903 3462 4893 6005 8053 9367
0729 1977 3503 5178 6174 8197 9504
1015 1997 3520 5194 6279 8317 9970
1036 2170 3554 5250 6290 8404
1208 2205 3634 5252 6572 8497
1311 2228 3774 5282 6585 8580
1382 2423 3864 5341 6596 8588
1413 2634 3920 5407 6642 8647

# తెలంగాణ అభివృద్ధే లక్ష్యం

## ఆరు గ్యారెంటీలు విధిగా అమలు : ఆవిర్భావ వేడుకల సందేశంలో సోనియా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్2:** ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ అధిష్ఠానం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అమరవీరులకు నివాళి అర్పించారు. ఈ మేరకు సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు వీడియో సందేశం పంపారు.
ఈ వీడియోను రాష్ట్ర ప్రభుత్వం ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో సోనియా గాంధీ పాల్గొనాల్సి ఉంది, సిఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఢిల్లీకి వెళ్లి సోనియాను ఆహ్వానించనున్నారు. ఆ ఆహ్వానాన్ని మన్నించిన సోనియా... తర్వాత వైద్యుల సూచనతో హైదరాబాద్ ప్రయాణం రద్దు చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ఓ వీడియో సందేశం రిలీజ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర స్వప్నాన్ని నెరవేరుస్తామని 2004లో కరీంనగర్ సభలో హామీ ఇచ్చాం. గడిచిన పదేళ్లుగా ప్రజలు మా పార్టీ పట్ల అత్యంత ప్రేమ, అభిమానాలు చూపారన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా మా పార్టీ పనిచేస్తుందని, సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం అని సోనియాగాంధీ తెలిపారు.

# బిజెపి తొలిగెలుపు

>> ప్రేమ్‌సింగ్ తమాంగ్ విజయంపై మాట్లాడుతూ ప్రజలకోసమే పనిచేసామని అందువల్లనే వారి మనసులు గెలుచుకోగలిగామని అన్నారు. ఇక అరుణాచల్‌ప్రదేశ్‌లో అయితే కాంగ్రెస్ పార్టీ ఒకే ఒక్కస్థానం గెలిచింది. ఎన్సీపీ మూడుస్థానాల్లోను, పీపుల్స్‌పార్టీ ఆఫ్ అరుణాచల్ రెండుస్థానాల్లోను గెలిచింది. మరో మూడుస్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. పోటీలేకుండా ఎన్నికైన వారిలో అరుణాచల్ ముఖ్యమంత్రి పెమాఖండు, డిప్యూటి సిఎం చౌనా మైయిన్‌లు కూడా ఉన్నారు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో జనతాదళ్ యునైటెడ్, ఏడుస్థానాలు గెలిచింది. నేషనల్ పీపుల్స్ పార్టీ ఐదు, కాంగ్రెస్ నాలుగు పీపుల్స్ పార్టీ ఆఫ్ అరుణాచల్ ఒకస్థానం గెలిస్తే ఇద్దరు స్వతంత్రులు గెలిచారు. అదేవిధంగా సిక్కింపరంగాచూస్తే 2019 ఎన్నికల్లో 25 ఏళ్ల సిక్కిం డెమొక్రటిక్‌ఫ్రంట్‌ను గద్దెదించి ఎస్కేఎం మొదటిసారి పాలన చేపట్టింది. 2019లో ఎస్కేఎం 17 స్థానాలు, ఎస్డీఎఫ్ 15 స్థానాలు గెలుచుకున్నాయి. ఎస్‌డిఎఫ్‌ను అధికారంనుంచి దించి ఎస్కేఎం పాలన పగ్గాలుచేపట్టింది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లోకూడా మళ్లీ ఎస్కేఎం అధికారానికి వస్తోంది. ఈసారి ఎన్నికల్లో సిక్కిమ్‌లో 79శాతం పోలింగ్ కాగా, అరుణాచల్‌ప్రదేశ్‌లో 82.7శాతం పోలింగ్ జరిగింది. అసెంబ్లీ స్థానాల ఓట్లలెక్కింపు ముగిసిన ఈ రెండు రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికల స్థానాలకు మాత్రం యధావిధిగా జూన్ 4వ తేదీనే జరుగుతుంది.

# లొంగిపోయిన కేజ్రీవాల్

>> తర్వాత తీహార్ జైలుకువెళ్లి లొంగిపోయారు. ఈనెల 5వ తేదీవరకూ జ్యుడిషియల్ కస్టడీలో ఉంటారు. లొంగిపోయే ముందు రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ స్మారకాన్ని, కన్నాట్‌ప్లేస్ ప్రాంతంలోని హనుమాన్ ఆలయాన్ని సందర్శించారు. ఈ విషయంపై ఆదివారం ఉదయం కేజ్రీవాల్ సోషల్‌మీడియాలో తన పార్టీ కార్యకర్తలకు ప్రజలకు సందేశం ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు నేను 21 రోజులపాటు ఎన్నికల ప్రచారానికి వచ్చాను. ఈ అవకాశం ఇచ్చినందుకు సర్వోన్నత న్యాయస్థానానికి కృతజ్ఞతలు. ఈరోజు తిరిగి లొంగిపోతాను. మధ్యాహ్నం 3 గంటలకు ఇంటినుండి బయలుదేరి రాజ్‌ఘాట్‌లోని మహాత్మాగాంధీ సమాధి వద్ద నివాళులర్పిస్తాను. అక్కడినుంచి హనుమాన్ ఆలయానికి వెళ్లి హనుమంతుని ఆశీర్వాదం తీసుకుంటాను. అనంతరం పార్టీ ఆఫీస్‌కి వెళ్లి నేతలను, కార్యకర్తలను కలిసి అటునుంచి తీహార్ జైలుకు వెళతాను. మీరు ఇక్కడ సంతోషంగా ఉంటేనే మీ ముఖ్యమంత్రి సంతోషంగా జైల్లో ఉండగలుగుతాడు. అంటూ పోస్టులోవెల్లడించారు. మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టు అయిన ఢిల్లీముఖ్యమంత్రి లోక్‌సభ ఎన్నికల ప్రచారంకోసం సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌పై మే 10న జైలునుంచి విడుదలయ్యారు. కోర్టు ఆయనకు 21 రోజుల మధ్యంతర బెయిల్ మంజూరుచేస్తూ జూన్2న తిరిగి లొంగిపోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించి వైద్యపరీక్షలు చేయించుకోడానికి మధ్యంతర బెయిల్‌ను మరో ఏడురోజులపాటు పొడిగించాలని కేజ్రీవాల్ ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. దీనిపై శనివారం కోర్టు విచారణచేసింది.
విచారణ సమయంలో కేజ్రీవాల్‌కు బెయిల్‌ను ఇడి వ్యతిరేకించింది. ఆయన వాస్తవాలను తొక్కిపట్టి తన ఆరోగ్యంతో సహా పలు అంశాల్లో తప్పుడు ప్రకటనలుచేసారని దర్యాప్తుసంస్థ తరపున న్యాయవాది కోర్టుకువెల్లడించారు. ఆరోగ్యకారణాలతో బెయిల్ ఇవ్వాలని సిఎం తరపు న్యాయవాది కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టుతీర్పును జూన్ 5కు వాయిదావేసింది.

## వారం - వర్జ్యం

తేది : 03-06-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
ద్వాదశి రా.12.19
అశ్వని రా.12.04,
వర్జ్యం రా.8.20-9.50,
దు.మ.12.40, 1.32,
2) మ.3.17-4.09,
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** పనులు నత్తనడకన సాగుతాయి. ఇంటాబయటా చికాకులు ఎదురైనా అధిగమిస్తారు.

**వృషభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**మిథునం:** విందు, వినోదాలలో చురుకుగా సాగుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.

**కర్కాటకం:** పనులు, విజయవంతంగా పూర్తిచేస్తారు. ఆర్థిక ప్రగతి సాధిస్తారు.

**సింహం :** శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు.

**కన్య :** రాబడి కంటే ఖర్చులు అధికంగా వుంటాయి. పనుల్లో ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి.

**తుల :** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**వృశ్చికం:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కార దశకు చేరు కుంటాయి. ఉద్యోగాలలో ఒడిదుడుకులు తొలగుతాయి.

**ధనుస్సు:** ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుతాయి. స్థిరాస్తివృద్ధి చెందుతుంది.

**మకరం:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన మాట పట్టింపులు తొలగుతాయి. ఆరోగ్యం పట్ల మెలకువ చాలా అవసరం..

**కుంభం :** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. ముఖ్యవ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోలి, హైదరాబాద్

# తిరుమల సమాచారం

## గోవిందా..నీ దర్శనమెప్పుడయ్యా!

### 30గంటలు నిరీక్షణతో భక్తుల అసహనం

**తిరుమల,జూన్ 2 ప్రభాతవార్తప్రతినిధి:**వేసవిసెలవులు ముగింపునకువస్తుండటం.. వారాంతం, వరుససెలవులతో ఏడుకొండలు భక్తజన సంద్రంగా మారాయి. గత వారంరోజులుగా రద్దీ కొనసాగుతోంది. ఆదివారం ఉదయానికే తిరుమలలో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి ఆలయం వెలుపల మూడుకిలోమీటర్లు భక్తుల క్యూలైన్లు శిలాతోరణం వరకు చేరాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీగా చేరుకుంటున్నారు. టోకెన్‌లేని భక్తులకు వెంకన్న దర్శనానికి 30 గంటలపైగానే భక్తులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది.



## బాలాంజనేయునికి నాగవల్లి దళార్చన

### అంజనాద్రికి పోటెత్తుతున్న భక్తులు

**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై మహిమాన్వితక్షేత్రం ఆకాశగంగ అంజనాద్రిలోని బాలాంజనేయస్వామి ఆలయంలో జయంతి ఉత్సవాల్లో రెండవరోజు ఆదివారం స్వామివారికి నాగవల్లి దళార్చన సేవ నిర్వహించారు. హనుమజ్జయంతి ఉత్సవాల్లో భాగంగా రెండవరోజు ఆదివారం ఏకాదశి సందర్భంగా తమలపాకులతో ఆలయ అర్చకులు విశేష సహస్రనామార్చన జరిపించారు. టిటిడి వైఖానస ఆగమ సలహాదారు మోహనరంగాచార్యులు హనుమంతుని విశిష్టత, ఆకాశగంగలోని బాల ఆంజనేయస్వామి విశిష్టతను వివరించారు. అనంతరం స్వామివారికి పంచామృత స్నపన తిరుమంజనం చేశారు. తమలపాకులతో సహస్రనామార్చన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ. ఏవి ధర్మారెడ్డి దంపతులు, వైఖానస ఆగమ సలహాదారు మోహనరంగాచార్యులు, ఆలయ డిప్యూటీ ఇఒ. లోకనాథం, వేదవిజ్ఞానపీఠం పండితులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఫలితాల్లో కూటమిదే అధికారం

### గంటాశ్రీనివాసరావు, నారాయణ



**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడనున్న నేపథ్యంలో కూటమిదే అధికారం రాబోతుందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థులు గంటా శ్రీనివాసరావు, నారాయణ అన్నారు. ప్రజలు మంచికోసం టిడిపి,జనసేన,బిజెపి కూటమికే ఓట్లేశారని తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో వీరంతా ఆలయంలోనికి చేరుకుని దేవదేవుడు వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆశీస్సు లందుకున్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు అందరికీ కలగాలి

### మాజీ సిజెఐ జస్టిస్ రమణ



**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ శుభాలు కలగాలని,మంచి జరగాలని వేడుకున్నట్లు మాజీ సిజెఐ జస్టిస్ ఎన్‌వి రమణ తెలిపారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టిమొక్కులు చెల్లించుకున్నారు.

## ఓట్ల లెక్కింపులో అప్రమత్తంగా ఉండాలి

### సిబ్బందికి అవగాహన కార్యక్రమంలో బాపట్ల జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్ బాషా

**బాపట్ల,జూన్ 2,ప్రభాతవార్త:** ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పారదర్శకత,ఖచ్చితత్వం,అప్రమత్తత ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి.రంజిత్‌బాష తెలిపారు.స్థానిక అచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఆదివారం కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్‌లకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ రంజిత్‌బాష మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు విధి నిర్వహణలో అధికారులు స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. ఓట్ల లెక్కింపు పై ఎన్నికల కమీషన్ నిబందనలను తప్పని సరిగా అనుసరించాలన్నారు. సమస్యలు తలెత్తకుండా సమర్థతతో లెక్కింపులో సమయపాలన పాటించాలన్నారు. పొరబాట్లు చేయవద్దన్నారు. గుర్తింపు కార్డులు,విదులకు నియమిస్తూ జారీ చేసిన ఆర్డర్ కాపీ ఉన్నవారినే కౌంటింగ్ కేంద్రంలో కి అనుమతి ఉంటుందన్నారు. కళాశాల వద్ద 100 మీటర్ల పరిదిలోపు వాహనాలకు అనుమతి లేనందున అధికారులు,సిబ్బంది ముందస్తుగా అక్కడకు చేరుకోవాల్సి ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమర్థంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ అన్నారు. విది నిర్వహణలో అధికారులు మరింత చురుగ్గా పనిచేయాలని అదేశించారు. ఈవీఎం కంట్రోల్ యూనిట్లు, పోస్టల్ బ్యాలెట్‌లు లెక్కింపు సమయంలో పక్కాగా




ఆదివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి పి.రంజిత్‌బాష

విదులు నిర్వహించాలన్నారు. ఈసీఐ మార్గదర్శకాలపై అవగాహన పొందాలన్నారు. నిర్ధేశించిన సమయానికి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంబించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించారు.విదులు నిర్వహించే అదికారులు,సిబ్బంది వారి వారి పరిదిని గుర్తించుకోవాలాన్నరు. ఏసమస్య వచ్చినా తక్షణమే ఆర్వోలను సంప్రదించాలన్నారు. ఈవీఎం కంట్రోల్ యూనిట్,పోస్టల్ బ్యాలెట్ పరిశీలించాలన్నారు.

కౌంటింగ్ కేంద్రాల విదులలో చాలా అప్రమత్తత అవసరమన్నారు. నాలుగో తేదిన లెక్కింపు ప్రక్రియ ప్రారంభం నుంచి ముగిసే వరకు చేపట్టాల్సిన విది వినా లపై పిపిటి ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్‌ఓలు, శిక్షణ నోడల్ అధికారి ఏపిఎంఐపి పిడి బీవి రమణ,మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రెండోసారి జగన్ సిఎం కావడం ఖాయం

### ఎగ్జిట్‌పోల్స్‌పేరుతో కథలు వండుతున్నారు: మంత్రి రోజా



**తిరుమల,జూన్ 2ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎవరెన్ని చెప్పినా...ఎక్కడ ఏం మాట్లాడినా వైఎస్ జగన్ రెండోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యంఅని రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా జోస్యం చెప్పారు. ప్రజలకు మేలుచేయాలన్న చిత్తశుద్ధి, పాలనలో పారదర్శకత ఉంది కాబట్టే విజయంపై ఇంత ఆత్మవిశ్వాసం వ్యక్తం చేయగలుగుతున్నామని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రప్రజలు సంక్షేమానికి, అభివృద్ధికి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారు. కావునే మహి ళలు, వృద్ధులు కూడా రాత్రి 9గంటలైనా సరే ఓపిగ్గా క్యూలైన్లలోఉండి ఓటేశారని వివ రించారు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంత పెద్ద ఎత్తున సంక్షేమాన్ని,అభి వృద్ధిని ప్రజలకు అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని రోజా కీర్తించారు. రాష్ట్రం విడిపోయి కష్టనష్టాల్లో ఉన్నా కూడా ప్రజలకు మంచి చేయాల్సిన బాద్యత ప్రభుత్వంపై ఉంది అని జగన్ గుర్తించారన్నారు. అందుకే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తూ చిత్తశుద్ధితో పాలన అందించారని ఆమె వివరించారు. ఎగ్జిట్‌పోల్స్ పేరుతో ఎవరికి కావాల్సిన కథలు వాళ్ళు వండుతున్నారని రోజా వ్యాఖ్యానించారు. ఆదివారం ఉదయం తిరుమలకు చేరుకున్న మంత్రి రోజా విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## 'కెవిపి'కి విమానాశ్రయంలో ఘనస్వాగతం

### పలికిన ముండ్రు పెదబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 2, ప్రభాతవార్త :** జాతీయ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ చీఫ్ సెక్రటరీ కెవిపి రామచంద్రరావుకు మధురపూడి విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. ఆయన హైదరాబాద్ నుంచి ఇండిగో విమానంలో రాజమండ్రి విచ్చేశారు.ఆయనతో పాటు రాజమండ్రి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రివర్యులు ఎంఎం పల్లంరాజులు కూడా ఉన్నారు. వారికి రాజానగరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముండ్రు వెంకట శ్రీనివాస్ ( పెదబాబు) సారథ్యంలో ఆ పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో విమానాశ్రయంకి తరలివచ్చి స్వాగతం పలికారు. కాగా రాజమండ్రి మాజీ ఎంపి ఉండవల్లి అరుణ కుమార్ కూడా ఎయిర్పోర్ట్‌లో కేవిపిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముండ్రు వెంకట శ్రీనివాస్ (పెదబాబు) కేవిపిని, గిడుగును సాలువాలు కప్పి పూలమాలలు, పుష్పగుచ్చాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ఎన్ రాజా, శ్రీమతి అరుణ, పాకా సురేష్ , ఐల శేషగిరి రావు, కర్రి వీర గణేష్, దోసపాటి సత్తిబాబు, అబ్బులు,, అడ్డాల ముత్యాలరావు, శ్రీను, ఏసు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రైల్వే ట్రాఫిక్ పనులు: పలు రైళ్ల రద్దు


**గుంతకల్లు రైల్వే, జూన్ 2 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వేగుంటూరు, విజయవాడ డివిజన్లలో జరుగుతున్న రైల్వే ట్రాఫిక్ పనుల కారణంగా రైల్వే శాఖ పలు రైలు సర్వీసులను రద్దు చేయడంతోపాటు మరికొన్ని సర్వీసులను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విజయవాడ-గుంటూరు-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ మధ్య 07464/65 మెమో ప్రత్యేక పాసింజర్‌రైలుతోపాటు గుంటూరు-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 07976 డెమో ప్రత్యేక పాసింజర్ రైలును ఈ నెల 14 వరకు రద్దు చేశారు. అలాగే రాయలసీమ జిల్లాల మీదుగా హుబ్లీ-విజయవాడ-హుబ్లీల మధ్య తిరిగే నెంబర్ 17329/30 ఎక్స్‌ప్రెస్‌ను జులై 01 నుంచి 14 వరకు, రాజమండ్రి-విజయవాడ-రాజమండ్రిల మధ్య తిరిగే నెంబర్ 07767/07459 మెమో ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 30 వరకు రద్దు చేశారు. అలాగే చెన్నై నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 12077 జన శతాబ్ది ఎక్స్‌ప్రెస్, చెన్నై నుంచి కత్రా వెళ్లే నెంబర్ 16031 ఎక్స్‌ప్రెస్, చెన్నై నుంచి లక్నో వెళ్లే నెంబర్ 16093 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 01 నుంచి జులై 14 వరకు తెనాలి, దుగ్గిరాల, క్రిష్ణ కెనాల్ స్టేషన్ మీదుగా మళ్లించినట్లు తెలిపారు.

## సిఎం జగన్ పై దాడి కేసులో సతీష్ విడుదల

**నెల్లూరు క్రైం, జూన్ 2, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై గులక రాయి దాడి కేసులో నిందితుడిగా ఉన్న విజయవాడకు చెందిన వేముల సతీష్ ఆదివారం నెల్లూరు కేంద్ర కారాగారం నుండి బెయిల్ పై విడుదలయ్యారు. కోర్టు ఆదేశాలు మేరకు సతీష్‌కు రెగ్యులర్ బెయిల్ వచ్చిన విషయాన్ని ఆయన తరపు న్యాయవాదులు జైలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అందుకు సంబంధించిన పత్రాలను సమర్పించడంతో ఆదివారం జైలు నుండి విడుదలయ్యారు. ఈ సందర్భంగా సతీష్ తరపు న్యాయవాది సలీం మాట్లాడుతూ ఏఫ్రిల్ 14న తన క్లైంట్ సతీష్ పుట్టిన రోజు సందర్భంగా వేడుకల్లో ఉన్నాడని, కానీ అన్యాయంగా సిఎం జగన్ మోహన్ రెడ్డిపై గులకరాయతో దాడి చేశాడంటూ అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. తీసుకు బెయిల్ రాకుండా అధికార పార్టీ నేతలు రకరకాలుగా అడ్డుకున్నారని, చివరకు హైకోర్టు తమ వాదనలకు సానుకూలంగా స్పందించి బెయిల్ ఇవ్వడం జరిగిందన్నారు. సతీష్ అరెస్టు వెనుక రాజకీయ కుట్ర కోణం దాగి ఉందని ఆరోపించారు. కోడి కత్తి కేసుమలె ఇది కూడా జరిగేదని, చివరకు న్యాయమే గెలిచిందని సంతోషం వ్యక్తం చేశారు.

## రాష్ట్రాలు రెండైనా తెలుగు ప్రజలంతా ఒక్కటే


### పేదరికం లేని సమాజం దిశంగా ప్రయాణం సాగాలి: చంద్రబాబు



**అమరావతి, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** రెండురాష్ట్రాలు ఏర్పడి నేటి 10 యేళ్లు అయ్యిం దని, రాష్ట్రాలు రెండైనా తెలుగు ప్రజలంతా ఒక్కటే అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు పేరొకన్నారు. 10కోట్ల తెలుగు జాతి మేటిగా వెలగాలన్నదే నా ఆకాంక్ష అని తెలిపారు. నాటి ఆర్థిక సంస్కరణలు తర్వాత సంపద సృష్టికి బీజం పడిందని తెలిపారు. ప్రభుత్వ విధానాల ద్వారా సంక్షేమం, అభివృద్ధితో ప్రజల జీవితాల్లో మార్పులు మొదలయ్యాయని పేర్కొన్నారు. నాలెడ్జ్ ఎకానమీతో అవకాశాలను అందిపుచ్చుకుని, భారతీయులు, ముఖ్యంగా తెలుగుప్రజలు అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. పేదరికంలేని సమాజం దిశగా రెండు రాష్ట్రాల ప్రయాణం సాగాలన్నారు. రానున్న రోజుల్లో ఆర్థిక అసమానతలను నిర్మూలించి, సమగ్ర సాధికారత సాధించాలని పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు ఏర్పడి 10 యేళ్లు అవుతున్న నేటి ఈసందర్భంగా తెలుగు ప్రజల విజయాలు, కీర్తి ప్రపంచవ్యాప్తం కావాలన్నారు. భారతదేశం స్వాతంత్ర్యం సాధించి 100 యేళ్ల పూర్తి అయ్యే 2047 నాటికి ప్రపంచంలో భారతీయులు అంతా అగ్రస్థానంలో ఉండాలని, అందులో తెలుగు జాతి నెం.1 అవ్వాలని ఆకాంక్షిస్తున్నానని చంద్రబాబు ట్వీట్ చేశారు.

## 'సజ్జల'ను పట్టిపీడిస్తున్న అరెస్టు భయం

### టిడిపి అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ



**అమరావతి, జూన్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:**ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై కేసు నమోదు అయినకారణంగా ఆయనకు అరెస్టు భయం పట్టుకుందని టిడిపి అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతోమాట్లాడారు. అసలు రెచ్చగొట్టింది సజ్జలే అని అన్నారు. వైఎస్సార్సీ ఏజెంట్లు రూల్స్ పాటించాల్సిన అవసరం లేదని, వైఎస్సార్సీ ఏజెంట్లు పోట్లాడాలని, మెతకవారు ఏజెంట్లుగా కూర్చోవద్దని, దౌర్జన్యాలు చేసేవారు మాత్రమే రండని సజ్జల పేర్కొనటం పట్ల టిడిపి తరపున న్యాయవాది గూడపాటి లక్ష్మీనారాయణ ఆధారాలతో ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. ఈమేరకు సజ్జలపై పోలీసులు కేసు నమోదుచేశారని గుర్తుచేశారు. విచారణ కూడా ప్రారంభమైందన్నారు. దీంతో సజ్జలకు, వైఎస్సార్సీ నాయకుల్లో వణుకు మొదలైందన్నారు. రూల్స్ పాటించవద్దనటం ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించటమే అవుతుందన్నారు. ఈనెల 4వ తేదీన ప్రభుత్వంమారబోతోందని అన్నారు. ఈ ఐదేళ్లలో వైఎస్సార్సీ నేతల దౌర్జన్యాలు, దాడులు, హత్యలు అన్నీఇన్నీకావని, ఇప్పటికే చాలా మంది విశాఖ, విజయనగరం వైఎస్సార్సీ నాయకులు కోల్‌కతా, భువనేశ్వర్‌కు పారిపోతున్నారని అన్నారు. విజయవాడ, గుంటూరు వైఎస్సార్సీ నేతలు హైదరాబాద్‌కు సర్దుకుంటున్నారని అన్నారు.


BAJAJ FINSERV

### బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(11-06-24) గుడివాడ; P563SGL6282590, 7116319, 7147727, 7147100, 7147186, 7146845, 7294990, 7384548, 7384360. గుంటూర్ - కొత్తపేట; P73FSGL7060060, 7094540, 7315375, 7409225. మార్కాపూర్; PW03SGL6776358, 6777362, 7183347, 7209681, 7209360, 7268576. నెల్లూరు; P468SGL6794889, 7065946, 7065774, 7116058, 7115019, 7145292, 7157539, 7257399, 7295092, 7353654, 7353410, 7401747. తణుకు; P614SGL7129625, 7259701, 7290970, 7291168. తిరుపతి; P442GOL5790638, 6722219, 7118016, 7118257, 7117610, 7117936, 7118144, 7117175, 7117818, 7118415, 7117672, 7117311, 7114816, 7117467, 7118807, 7205140, 7204156, 7205664, 7205411. (12-06-24) నెల్లూరు - కనకమహల్ సెంటర్; P19ISGL6850436, 6850170, 6974920, 6968841, 7144851, 7268196, 7290175, 7374955, 7375653, 7374718, 7375222, 7371765, 7371977, 7375990, 7386477, 7397085. వైజాగ్ - ద్వారకానగర్; PI52SGL7048179, 7061118, 7184844, 7183358, 7182842, 7227806, 7227637, 7234705, 7252586, 7288958, 7315887, 7316006, 7315432, 7316151, 7316294, 7315731, 7316803, 7330471, 7359384, 7395752. వైజాగ్ - గోపాలపట్నం; PB91SGL7066248, 7078694, 7106003, 7146627, 7156803, 7178958, 7194466, 7228250, 7278641, 7293827, 7353637, 7403546, 7398646. వైజాగ్ - కంచర పాలెం; PI54SGL7247066, 7316501, 7342265, 7368083, 7383346. వైజాగ్ - పాత గాజువాక; PB47GOL6878817, 7087134, 7103041, 7149128, 7161243, 7197617, 7197175, 7198957, 7250535, 7246048, 7250213, 7341313, 7360463, 7414536, 7412665. వైజాగ్ - పెద్దవాల్తైర్; PI56SGL7050177, 7043128, 7415937. (13-06-24) GUDUR; P5N7SGL7060673, 7412159. విజయవాడ - అజీత్ సింహ్ నగర్; PLB9SGL7075529, 7132291, 7180879, 7225214, 7258817, 7281217, 7280611, 7280486, 7328421, 7417061, 7414516, 7415229. వైజాగ్ - డాబాగార్డెన్స్; PI55SGL7220486, 7249016, 7304367, 7383119, 7382573, 7382865, 7400461. వైజాగ్ - హెచ్‌బీ కాలనీ; PI58SGL7089321, 7205113, 7399894. వైజాగ్ - కూర్మన్నపాలెం; PI57SGL7047252, 7049062, 7049146, 7049591, 7062238, 7074057, 7087713, 7095774, 7093460, 7101391, 7104369, 7103094, 7119028, 7131616, 7161113, 7181025, 7183926, 7204189, 7225555, 7250244, 7270135, 7288786, 7309406, 7317350, 7316232, 7314185, 7316455, 7346201, 7375220, 7386660, 7399200, 7399450, 7401436, 7411982. వైజాగ్ - మర్రిపాలెం; PI94SGL7082107, 7093461, 7162759, 7193902, 7193745, 7235712, 7235429, 7247646, 7296671, 7304939, 7304573, 7374200, 7384873, 7411723. వైజాగ్ - పెందుర్తి; PI92SGL7090903, 7104177, 7119582, 7114139, 7127935, 7149720, 7267789, 7288061, 7297147, 7305152, 7328416, 7327836, 7368430, 7374625, 7389404, 7387200, 7385385. వైజాగ్ - రవీంద్ర నగర్; PI95SGL7046601, 7091034, 7106253, 7192961, 7221104, 7236296, 7271048, 7271384, 7278290. (14-06-24) తిరుపతి - బైరాగి పట్టెడ; PMB8SGL5600906, 6896013, 7106812, 7302172, 7319478, 7367903. విజయవాడ - భవానీపురం; PMB1SGL7062354, 7163223, 7345465. విజయవాడ - గవర్నర్‌పేట్; PMB7SGL7043233, 7096449, 7095892, 7096279, 7267082, 7320728, 7321149, 7320985, 7321303. విజయవాడ - సత్యనారాయణపురం; PMB4SGL7204885, 7227843, 7398291. వైజాగ్ - అక్కయ్యపాలెం; PI90SGL7082099, 7081897, 7182636, 7203478, 7240494, 7250005, 7250399, 7258866, 7261691, 7259008, 7281463, 7281154, 7280726, 7281311, 7357098, 7395121, 7395365, 7411126. వైజాగ్ - మధురవాడ; PI93SGL7043093, 7118083, 7292822, 7292942, 7317171. వైజాగ్ - కొత్త గాజువాక; PI53SGL7149011, 7158234, 7157970, 7238749, 7313935, 7358232, 7384424, 7409895, 7415550. (15-06-24): అనకపల్లి - భార్గవి ప్లాజా; P570SGL7049704. కాకినాడ - జగన్నాయిక్‌పూర్; P469SGL7101162, 7106737, 7333212, 7360399. కర్నూల్ - గాంధీ నగర్; P482SGL7091041, 7145334, 7181305, 7334267, 7375410, 7375502, 7367562. నెల్లూరు - నవాబ్‌పేట్; PXB4SGL7192148, 7368782, 7376390, 7390338. నెల్లూరు - వేదయపాలెం; PXB5SGL7195574, 7320559, 7315391. తిరుపతి - కొర్లగుంట; PNB1SGL7289347, 7390117. తిరుపతి - తిలక్ రోడ్; PMB9SGL7060568, 7228040, 7237015, 7251886, 7251712, 7321063. విజయవాడ - ఎలూరు రోడ్; PMB2SGL7271128, 7315205. (17-06-24) రాజమండ్రి - దేవీ చౌక్; P467SGL7046177, 7128741, 7146968, 7203673, 7203552, 7304200, 7301452, 7318367, 7318824, 7342178, 7342468, 7372241, 7370823, 7382847, 7388338, 7402647, 7413179. రాయచోటి - బంగ్లో రోడ్; P6Y3SGL7063006, 7107047, 7101953, 7101745, 7158409, 7198370, 7287138, 7287772, 7288662, 7386872, 7386424, 7384128, 7395832, 7394731, 7396063, 7414576, 7417315. శ్రీకాకుళం - రామలక్ష్మణ జంక్షన్; P525SGL7126795, 7157017, 7157152, 7382641, 7394860. శృంగవరపు - కోట; P25WSGL7192929. సూళ్లూర్‌పేట - పాండు రంగ స్ట్రీట్; PT47SGL7149034, 7179570, 7221598, 7320175, 7398869. తాడిపత్రి - యల్లనూర్ రోడ్; P6F5SGL7104191, 7102531, 7194526, 7239412, 7241346, 7241688, 7241599, 7240669, 7239029, 7241254, 7239983, 7239286, 7241444, 7239688, 7241127, 7240144, 7249915, 7249439, 7331589, 7344137, 7344462, 7386124, 7395820, 7417458, 7417290. తుని - సినిమా రోడ్; P613SGL7146397, 7181084, 7388020. విజయవాడ - చిట్టి నగర్; PMB3SGL7067899, 7359614. (18-06-24) భీమవరం - ప్రకాష్ చౌక్; P519SGL7155948, 7225285, 7332551. ఏలూరు - వసంత్ మహల్ స్ట్రీట్; P566SGL7066211, 7220352, 7279480. హిందూపూర్ - ధన లక్ష్మి రోడ్; P4J6SGL7313157, 7315903, 7347990, 7416354. కాశీబుగ్గ - కేటీ రోడ్; P6X9SGL7046968, 7064452, 7251365, 7251152, 7250299, 7251489, 7321026, 7332105, 7329207. ఒంగోలె అద్దంకి - బస్ స్టాండ్ సెంటర్; P564SGL7044607, 7132796, 7132097, 7146929, 7179640, 7206836, 7244838, 7287102, 7328196, 7357873, 7386787, 7410236. పీలేరు - కడప రోడ్; P6U9SGL7224441, 7286743, 7334114, 7349367, 7376879. తిరుపతి - ఆర్‌సీ రోడ్; PNB2SGL7049713, 7066304, 7081055, 7151429, 7160161, 7373360. విజయవాడ - రామవరపాడు; PMB5SGL7108080, 7115888, 7380831. విజియనగరం - పోర్ట్ ఏ జీ రోడ్; P470GOL5683405, 5754598, 5754711, 7048840, 7065726, 7117576, 7117842, 7129187, 7148871, 7151025, 7223184, 7234105, 7235742, 7235105, 7291360, 7287983, 7321975, 7316846, 7359789, 7413016. (19-06-24) అమలాపురం - మైన్ రోడ్; P5T2SGL7063613, 7114933, 7133940, 7162897, 7194798, 7283534, 7388234, 7384652, 7396164. అనంత్‌పూర్ - సుభాష్ రోడ్; P567SGL7046987, 7210385. కడప - భాగ్యనగర్ కాలనీ; P583SGL7347353. గుంటూర్ - అరుండేల్‌పేట్; P443SGL7116773, 7273374, 7273153, 7282562, 7360561, 7360629, 7360847, 7361090, 7360417. మదనపల్లె - ఎన్‌టీఆర్ సర్కల్; P6Q8SGL6752944, 7095291, 7095179, 7117197, 7132074, 7132204, 7147283, 7158604, 7198461, 7228280, 7372992, 7372361, 7373634, 7380625. నంద్యాల్ - శ్రీనివాస్ నగర్; P4J5SGL7090325, 7101321, 7182458, 7182696, 7205656, 7389651, 7386006, 7390030, 7385707. నరసారావుపేట - అరుండేల్‌పేట్; P6W7SGL7193670, 7246380, 7287492, 7384429, 7395564, 7395316, 7411331. తెనాలి - గాంధి చౌక్; P5L0SGL7160409, 7220204. విజయవాడ - ఇబ్రాహింపట్నం; PMB6SGL7143987, 7196108, 7223322, 7402415. విజయవాడ - మొఘల్‌రాజ్‌పురం; P409SGL7126330, 7161448, 7161549, 7161260, 7345833. (20-06-24) చీరాల - సంత బజార్; P6R9SGL7064504, 7074121, 7150281, 7158803, 7183893, 7184090, 7205294, 7221518, 7246832, 7267622, 7280123, 7300775, 7301338, 7312935, 7331116, 7343909, 7343711, 7383639, 7381430, 7384218. జంగారెడ్డిగూడెం - ఏలూరు మైన్ రోడ్; PU29SGL7089807, 7089582, 7100585, 7179996, 7203932, 7206163, 7225459, 7246322, 7347370, 7366846, 7365947, 7396676, 7398579, 7409774, 7414509. రైల్వే - కోడూరు నేతాజీ రోడ్; PW04SGL7116557, 7147937, 7246013, 7274075, 7302905, 7315212, 7335170, 7327215. శ్రీకాళహస్తి - మైన్ రోడ్; PX96SGL7129865, 7143851, 7211351, 7411994, 7410707. విజయవాడ - గురునానక్ కాలోనీ; PA76SGL7064843, 7152713, 7152615, 7261003, 7272186. వైజాగ్; P408SGL6710708, 6711176, 6860437, 6860365, 6860913, 6860751, 6883821, 6909644, 6937845, 6949047, 6948100, 7046520, 7067110, 7067042, 7063210, 7065074, 7092036, 7088750, 7087391, 7104884, 7107281, 7121460, 7127842, 7144961, 7144321, 7183631, 7183437, 7181558, 7183863, 7183219, 7207576, 7207289, 7207467, 7209757, 7205722, 7233469, 7237315, 7237419, 7238147, 7250176, 7249077, 7251203, 7261238, 7273399, 7279087, 7296606, 7295127, 7306264, 7304636, 7305074, 7315400, 7318320, 7315967, 7327690, 7327535, 7333920, 7357819, 7358730, 7354182, 7373751, 7402624, 7402256, 7402473, 7397595, 7402755, 7416812, 7412944.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

మీ శత్రువు కోసం మీరు రాజేసిన నిప్పు మీ శత్రువు కంటే మిమ్మల్నే ఎక్కువగా కాలుస్తుంది.

-ఫ్రాన్సిస్ బేకన్

# ప్రజాపంపిణీ పథకానికి ఇక పాతరేనా!

*దేశ జనాభా 140 కోట్లు కాగా 90 కోట్ల మంది కటిక దరిద్రంలో ఉన్నారని, వారందరికి ఉచిత బియ్యం ఇస్తున్నామంటే భారతదేశం ఎంత దరిద్రంలోఉందో ఆలోచించాలి. మిగిలిన 50కోట్ల జనాభాలో కోటీశ్వర్లు, లక్ష లాధికారులు, పారిశ్రామికవేత్తలు, బడావ్యాపారస్తులు, భూస్వాముల కుటుంబాలవారు ఉన్నారని ప్రభుత్వం చెప్ప కనే చెబుతుంది. ఈ ఎటిఆర్‌పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా పెట్టి జూన్ నెలలో మొత్తం దేశవ్యాప్తంగా విస్తరించేందుకు చురుకుగా పావులు కదుపుతుంది. రేషను డీలర్లను రోడ్డుపాలు చేస్తుంది. ప్రజాపంపిణీ పథకాన్ని ఎటిఆర్ సెంటర్ల ద్వారా పంపిణీ చేసిన 90కోట్ల ప్రజానీ కంలో సగం కంటే ఎక్కువ మందికి సాంకేతిక అవగాహన లేని నిరక్షరాస్యులు ఎక్కువ ఎటిఆర్ సెంటర్ల ద్వారా అనేక ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉన్నా ప్రభుత్వం తన మొండి విధానాలను కొనసాగిస్తున్నది.*

**ఎస్.బాల్‌రాజ్**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1955లో ప్రజాపంపిణీ పథకం కొనసాగించుటకై చట్టం చేసి నాటి నుండి నేటి వరకు కొనసాగించడంలో అనేక మార్పులు చేసి పథకాన్ని కొనసాగిస్తుంటే చివరకు ప్రజాపంపిణీ పథకం చట్టాన్ని రద్దు చేసి 90కోట్ల పేదల నోట్లో మట్టికొట్టే కేంద్ర ప్రభుత్వం పథకాలను రచించింది. ప్రజాపంపిణీ పథకం అమలులో భాగంగా దేశ ప్రజలలో ఏ ఒక్కరు తిండిలేక పస్తులుండరాదని చట్టంచేసి బియ్యం, గోధుమలు, చక్కెర, కిరోసిన్, మంచినూనె, పప్పులు ఉప్పులు లాంటి అనేక నిత్యావసర వస్తువులను ప్రజలకు అందించిన గత ప్రభుత్వాలు, నేడు అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం ప్రజాపంపిణీ పథకాన్ని రద్దు చేసి నిర్వీర్యం చేస్తూ నిత్యావసర వస్తువులను కేవలం బియ్యం, గోధుమలు, చక్కెరను పరిమితంగా పంపిణీ చేస్తూ ఆ కుటుంబానికి సరిపోని విధంగా 'అరచేతిలో బెల్లం పెట్టి మోచేతితో నకపెట్టినట్లు' పంపిణీ చేస్తున్నారు. ప్రజాపంపిణీ పథకం నిర్విరామంగా కొనసాగేందుకు దేశంలోని రైతులు తమ రెక్కలను ముక్కలుగా చేసుకొని, చెమటను చిందిస్తూ అహర్నిశలు పనిచేస్తూ పండించిన పంటల ఉత్పత్తులే ప్రజాపంపిణీ పథకం ద్వారా దేశంలోని 90కోట్ల పేద ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుంది. కేంద్రప్రభుత్వం తన విధానాలలో భాగంగా ప్రభుత్వ రంగ సంస్థలను, తెగనమ్మి, కొన్నింటిని కార్పొరేట్‌శక్తులకు, పెట్టుబడిదారులకు లీజుకు ఇచ్చి వ్యవసాయాన్ని కూడా కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు ప్రయత్నం చేసింది. కేంద్రప్రభుత్వం ప్రజాపంపిణీ పథకం చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు, మరో పేరుతో మోడీ గరీబ్ కల్యాణ్ యోజన పథకం అనేపేరుతో ప్రజాపంపిణీ పథకంలో ఐదు సంవత్సరాల కాలంపాటు ఉచితంగా ఐదు కేజీల బియ్యంఉచితంగా ఐదు లక్షల రేషన్ షాపుల ద్వారా 90 కోట్ల మందికి పంపిణీ చేయడం జరుగుతుంది. మోడీ ప్రభుత్వం ప్రజాపంపిణీ పథకాన్ని పాతర వేసేందుకు ఎటిఆర్ (ఎనీ టైం రేషన్)అనే పేరుతో ఐదులక్షల రేషన్ డీలర్ల భవిష్యత్తును అగాధాలలోకి నెట్టుతూ, బడా వ్యాపారస్తులు ధనవంతులు, కోటీశ్వరులు ఎటిఆర్ అనే సెంటర్లను ఏర్పాటుచేసి ప్రజాపంపిణీ పథకాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వం ఇప్పటికే దేశవ్యాప్తంగా తమకు అనుకూలురైన కొంతమందికి శిక్షణ ఇచ్చి ఎటిఆర్‌లను ఏర్పాటు చేసి రేషన్ డీలర్లకు ఇచ్చే కమిషన్‌ను బడా వ్యాపారస్తులకు చెల్లించి 'కాకులను కొట్టి గద్దలకు వేసినట్లు' ప్రజాపంపిణీ పథకాన్ని సంపూర్ణంగా రద్దు చేసే ఆలోచనతో కేంద్ర ప్రభుత్వం ముందుకెళుతుంది. కేంద్ర ప్రభుత్వం భారత్ రైస్ (సన్నబియ్యం) పంపిణీలోని కిలోకు రూ.29ల చొప్పున చెల్లించి 10 కిలోల బస్తాను ఆధార్ కార్డు కలిగిన వారికి కార్పొరేట్ రైస్ మిల్లుల్లో పెట్టి భారత్ రైస్‌ను అమ్మటం కూడా ప్రజాపంపిణీ వ్యవస్థను లేకుండా చేయడమే. ఎవరైనా వినియోగదారులు భారత్ రైస్ కొనాలంటే రైస్ మిల్లు దగ్గరకెల్లి 10 కేజీల బియ్యం బస్తాను 290 రూపాయలు చెల్లించి కొనెలా రేషన్‌షాపుల ద్వారా పంపిణీ చేయకుండా కేంద్రప్రభుత్వం కుట్రబుద్ధి తేటతెల్లమవుతుంది. ప్రభుత్వానికి ప్రజాపంపిణీ వ్యవస్థను కొనసాగించాలనే చిత్తశుద్ధి ఉంటే భారత్ రైస్‌ను షాపులలో పెట్టి ఎందుకు అమ్ముతలేరని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారంటే ప్రభుత్వ విధానం కార్పొరేట్ విధానం పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడేలా కేంద్ర ప్రభుత్వం చేయలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దేశ జనాభా 140 కోట్లు కాగా 90 కోట్ల మంది కటిక దరిద్రంలో ఉన్నారని, వారందరికి ఉచిత బియ్యం ఇస్తున్నామంటే భారతదేశం ఎంత దరిద్రంలోఉందో ఆలోచించాలి. మిగిలిన 50కోట్ల జనాభాలో కోటీశ్వర్లు, లక్ష లాధికారులు, పారిశ్రామికవేత్తలు, బడావ్యాపారస్తులు, భూస్వాముల కుటుంబాలవారు ఉన్నారని ప్రభుత్వం చెప్ప కనే చెబుతుంది. ఈ ఎటిఆర్‌పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా పెట్టి జూన్ నెలలో మొత్తం దేశవ్యాప్తంగా



విస్తరించేందుకు చురుకుగా పావులు కదుపుతుంది. రేషను డీలర్లను రోడ్డుపాలు చేస్తుంది. ప్రజాపంపిణీ పథకాన్ని ఎటిఆర్ సెంటర్ల ద్వారా పంపిణీ చేసిన 90కోట్ల ప్రజానీకంలో సగం కంటే ఎక్కువ మందికి సాంకేతిక అవగాహన లేని నిరక్షరాస్యులు ఎక్కువ ఎటిఆర్ సెంటర్ల ద్వారా అనేక ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉన్నా ప్రభుత్వం తన మొండి విధానాలను కొనసాగిస్తున్నది. అదేవిధంగా దాదాపుగా గత 70సంవత్సరాల నుండి రేషన్ డీలర్లుగా కొనసాగుతున్నవారు చదువు సంధ్యలుండి రేషన్ డీలర్లుగా పనిచేస్తున్నవారు రోడ్లపై పడతారని తెలిసి కూడా ఆ డీలర్ల సంక్షేమాన్ని వారిరక్షణకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ప్రణాళికలు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వం తన కుటిలబుద్ధి బయట పెట్టుకుంది. ఇంతకాలం పనిచేసిన రేషన్ డీలర్లకు కనీసం బతకడానికి కావాల్సిన కమిషన్ కూడా రాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో వారంతా ఆందోళన చెందుతున్న విషయాన్ని ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. డీలర్లకు ఏ విధమైన సౌకర్యాలను కల్పించకుండా కనీసం వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి చూపకుండా కేంద్రప్రభుత్వం ఈ వ్యవస్థను లేకుండా చేస్తుందంటే కార్పొరేట్‌లకు, పెట్టుబడిదారులకు మేలు చేసేందుకే అని తెలుస్తుంది. భవిష్యత్తులో దశలవారీగా ప్రజాపంపిణీ పథకాన్ని రద్దు చేస్తుంది. ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అన్నిరాష్ట్రాలలో రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించకుండా ప్రజా అభిప్రాయాలను స్వీకరించకుండా ఏకపక్షంగా ఎటిఆర్‌లు కార్పొరేట్, బడా వ్యాపారస్తుల చేతుల్లో పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకించాల్సి ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాన్ని ఎటిఆర్‌లకు వ్యతిరేకంగా స్పందించి తెలంగాణ రాష్ట్రంలో ఎటిఆర్‌లను ఏర్పాటు చేయడానికి వ్యతిరేకించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని మధ్యాహ్నభోజన పథకానికి, గురుకులాల్లో విద్యార్థులకు, సంక్షేమ హాస్టల్, అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. తన ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ రేషన్ అర్హులైన వినియోగదారులకు, కొత్త రేషన్‌కార్డులు ఇస్తూ రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తామని ప్రకటించినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీకి కూడా ఒక సవాలుగా మారే అవకాశం ఉంది. తెలంగాణలో రైతుల మెజార్టీగా దొడ్డుబియ్యాన్ని పండిస్తున్నారు. ఈ బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా రేషన్ వినియోగదారులకు ఉచితంగా పంపిణీ జరుగుతున్నది. రాష్ట్రంలో రైతులు మెజార్టీగా దొడ్డుబియ్యం పంటల్ని పండిస్తున్నందున మార్కెట్‌లలో సన్నబియ్యం కిలో రూ.70లు పైగానే ఉన్నదంటే సన్న బియ్యానికి ఉన్న ప్రాధాన్యత వినియోగదారులు సన్నబియ్యం వైపు మొగ్గుచూపడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందరికి రేషన్ కార్డు కలిగిన వారికి సన్న బియ్యం ఇస్తామని ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ఈ ఎటిఆర్ వల్ల రాష్ట్రప్రభుత్వం ఈ పథకం పుట్టుకలోనే పతనమైనట్టు భావించాల్సివస్తుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే ఎటిఆర్ కేంద్రాల వల్ల రాష్ట్రంలో 187 మండల పాయింట్ల గోడౌన్లుఅందులో పనిచేసే హమాలీ ఇతర సిబ్బంది, ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లు, హమాలీలు, డిపోలలో, కార్యాలయాలలో ఐదులక్షల రేషన్ డీలర్లు రోడ్డునపడే ప్రమాదం ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఎటిఆర్ పథకాన్ని పూర్తిగా వ్యతిరేకించి తెలంగాణలో ప్రజాపంపిణీ పథకాన్ని కొనసాగించాలి. రేషన్ షాపుల ద్వారా పంపిణీకై సిఎంఆర్ రైస్ యేడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది. అయితే సన్న బియ్యానికి అలవాటు పడ్డ వినియోగదారులు దొడ్డుబియ్యాన్ని అమ్ముకుంటున్న విషయం అందరికి తెలిసిన విషయమే. కానీ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ప్రజలను చైతన్యం చేసి దొడ్డు బియ్యమే ఆరోగ్యానికి మంచిదని చెప్పలేని దుస్థితిలో ఉన్నది. ఎందుకంటే దొడ్డు బియ్యం దంచిన బియ్యానికి ఉన్నతవుడే బలం. బియ్యంలో లేదు బలం.చాలామంది అమ్ముకుంటున్న దొడ్డు బియ్యాన్ని రైస్ మిల్లర్స్ కొనుక్కొని రీసైకిలింగ్ చేసి ఆ బియ్యంపైఉన్న తవుడు తొలగించడంతో బ్రిటానియా బిస్కెట్లు తయారు చేసి అమ్ముకుంటున్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం పెద్దలు ఎన్నికల ప్రచారంలో ఎక్కడ ఎటిఆర్ కార్పొరేట్‌శక్తుల గురించి చెప్పకుండా ఎన్నికలఫలితాలు రాకముందే కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొ రేట్ శక్తులకు, బడా వ్యాపారస్తులకు మేలుచేస్తూ 90కోట్ల మంది ప్రజలకు ప్రజాపంపిణీ పథకాన్ని దూరంచేయడం ఎంతమాత్రం సరికాదు.కావున ప్రజలు రేషన్‌వినియోగదారులు సహజ సేవకులు, కార్మికులు రాష్ట్రప్రభుత్వ అధినేతలు కేంద్రం ప్రజాపంపిణీ పథకాన్ని రద్దుచేసే ఆలోచననుతిప్పికొట్టాలి. ●

# 'హద్దులు' మీరుతున్న చైనా!


చైనా మరోసారి మన సరిహద్దుల్లోకి వస్తూ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది.రైలు రోడ్డు మార్గాలు విస్తృతంగా నిర్మించిన డ్రాగన్ దేశం పదేపదే భారత్‌పై కవ్విస్తూ చొరబాట్లకు యత్నిస్తోంది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని చొరబాట్లను తీవ్రంగా ప్రతిఘటించిన తర్వాత బుద్ధి తెచ్చుకుందని భావించినప్పటికీ ఆసియాలో అతిపెద్ద దేశంగా చెపుతున్న చైనా ధోరణిలో ఎక్కడా మార్పురాలేదు. డోక్లాం ట్రైజంక్షన్‌లో భారత్ చైనా సైనికుల మధ్య 72 రోజులపాటు ప్రతిష్టంభన నుంచి తూర్పులడక్‌లో ఇరుదేశాల సైనికుల మధ్య జరిగిన ఘర్షణ భారత సైనికులకు జరిగిన నష్టం వంటి సంఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో భారత్ అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తూ రక్షణ చర్యలను పటిష్టం చేసింది. ఈ చర్యలు ఎంతమాత్రం జీర్ణించుకోలేని చైనా మరింతగా నిరంతర కవ్వింపులకు దిగుతూనే ఉంది. సరిహద్దుల పరంగా చర్చించుకుంటే భారత్ చైనాల మధ్య ఉన్న సరిహద్దు 4056 కిలోమీటర్లుగా మన దేశ చరిత్ర చెపుతోంది. ఈసంఘటనలు ఎలా ఉన్నా ఒకపక్క సిక్కిం, భూటాన్, అరుణాచల్‌ప్రదేశ్‌లు చైనాలో అంతర్భాగమేనని చెప్పుకుంటూ అంతర్జాతీయ వేదికలపై ఘోషించే చైనా పాలకులు ఏ చిన్న అవకాశం వచ్చినా భారత్‌ను ఇరుకున పెట్టాలనే విఫల యత్నాలు చేస్తున్నారు. అటు శ్రీలంకను మచ్చికచేసుకుని నిఘా నౌకను సముద్రజలాల్లోకి ప్రవేశపెట్టింది. మాల్దీవులను మచ్చిక చేసుకుని రక్షణార్థం అక్కడ ఉన్న భారత సైనిక స్థావరాలను ఖాళీచేయించింది. వెనువెంటనే ఇరుదేశాల సముద్ర జలాల్లోకి చైనా విన్యాసాలు ప్రారంభించి తన పెత్తనం పెంచుకునే కుట్రలు చేసింది. చైనాతోనే సంబంధాలకు మొగ్గుచూపించే కొత్త అధ్యక్షుడు మొయిజ్జు రావడం చైనాకు కలిసొచ్చింది. అందువల్లనే ఇప్పుడు దోస్తీకోసం తహతహలాడింది. చిన్నదేశాలను మచ్చిక చేసుకుంటూ నయాన్నో భయాన్నో లొంగదీసుకోవడం అనేది ఈ ఆసియా అగ్రరాజ్యం విస్తరణ కాంక్షలో భాగం. ఇవన్నీ పక్కనపెడితే ఇప్పుడు ఏకంగా సిక్కింకు కేవలం 150 కిలోమీటర్ల దూరంలోనే అత్యంత శక్తివంతమైన ఆరు జె20 యుద్ధవిమానాలను దించింది. ఈ వైమానిక సంపత్తి ప్రదర్శన దేనికి? చైనా అప్రకటిత యుద్ధానికి దిగుతోందా? ఒపక్క 20దఫాలుగా అంతర్జాతీయ సరిహద్దులోనే చర్యలు జరిపిన చైనా ఇప్పటికీ దౌత్యమార్గంలో సుముఖమేనని చెపుతూ ఇలాంటి చర్యలకు దిగడం యుద్ధోన్మాద ధోరణిని స్పష్టం చేస్తోందనే చెప్పాలి. సముద్ర మట్టానికి 12వేల అడుగులకుపైగా ఎత్తులో నిర్మించిన షిగాట్సే వైమానిక స్థావరంలో ఒకటికాదు ఏకంగా ఆరు జె20 యుద్ధవిమానాలను మొహరించింది. ఈపరిణామాలు కేవలం భారత్‌పై కాలుదువ్వేందుకేనని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇలా యుద్ధవిమానాలను దించడం చైనాకు కొత్తేమీ కాదు. మూడేళ్లలో ఎక్కువ సార్లు వీటిని సరిహద్దుల్లో ప్రవేశపెట్టిన రికార్డులున్నాయి. మైటీడ్రాగన్‌గా పిలుచుకునే ఈ యుద్ధవిమానం ఒక్కసారి ప్రయోగిస్తే 300 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలు ఛేదిస్తుంది. చైనా తన వైమానిక సంపదను పెంచుకోవచ్చు. అది ఆ దేశ రక్షణరంగ చర్యల్లో అంతర్భాగం.ఒకదేశ రక్షణకు సంపత్తిని పెంచుకోవడాన్ని ఎవ్వరూ కాదనరు.మరెవ్వరూ ప్రశ్నించలేరు కూడా. అయితే పదేపదే ఒకదేశ సరిహద్దుల్లో పనిగట్టుకుని అత్యంత సమీపంలో ఇలా యుద్ధవిమానాలను దించడం అంటే ఆలోచించాల్సిన అంశమే. అదేమని ప్రశ్నిస్తే ఇది కేవలం మా వార్షిక చర్యల్లో భాగమేనని నమ్మబలికే చైనా లోలోపల మాత్రం సామ్రాజ్య విస్తరణ కాంక్షతో రగిలిపోతూనే ఉంటుంది. నిజానికి చైనా తన వైమానిక శక్తి సామర్థ్యాన్ని భారత్‌కు సరిహద్దుల్లోనే ఉన్న టిబెట్ ఇతర కీలక స్థావరాల్లో పెంచుకుంటూ వస్తోంది. గత ఐదేళ్లలో ఈ చర్యలు మరింతగా పెరిగాయి. జె20 విమానాలేకాదు అణుసామర్థ్యం ఉన్న బాంబర్లను కూడా సరిహద్దుప్రాంతాలకు తీసుకువచ్చింది. ఇవన్నీ కేవలం తాత్కాలిక చర్యలేనని పైపైకిచెపుతున్నా ఇదంతా డ్రాగన్ యుద్ధతంత్రమేనన్న అనుమానాలు బలపడుతున్నాయి. తనసొంత క్షిపణి వ్యవస్థలతోపాటు రష్యా నుంచి కొనుగోలు చేసిన క్షిపణులను కూడా ఈప్రాంతాలకు తరలించిందంటే ఆలోచించాల్సిన అంశమే. ఎంతమనం రాఫెల్ యుద్ధవిమానాలను కొనుగోలు చేసినా అందుకు ధీటుగా తన వైమానిక సంపదను పెంచుకుంటూనే వస్తోంది. పెంచుకుంటే సరిపోలేదు. ఎకాఎకీన సరిహద్దుల్లోకే తెస్తోంది. తన రక్షణరంగ సామర్థ్యాన్ని, సంపదను ప్రపంచ దేశాలకు చాటిచెప్పే లక్ష్యం అయితే పట్టించుకోనవసరంలేదు. అయితే సరిహద్దుపరంగా భారత్‌తో కొనసాగుతున్న వివాదాల కారణంగా ప్రస్తుతం ఆ దేశం అనుసరిస్తున్న వైఖరిని నిశితంగా పరిశీలన చేయాల్సివస్తోంది. ఉభయ దేశాల మధ్య సరిహద్దు వివాదం స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుంచి కొనసాగుతోంది. ఇప్పటికీ పరిష్కారం జరగలేదు. అందువల్లనే వీలుచిక్కినప్పుడల్లా చైనా సరిహద్దుల్లోకి వచ్చి భారత్‌ను వెక్కిరించే విఫల యత్నాలు చేస్తోంది. చైనా దూకుడు వ్యవహారానికి కళ్లెం వేయకపోతే భారత్‌కు చైనా వెంబడి ఉన్న సరిహద్దులనుంచి ఎప్పటికైనాముప్పు తప్పదని భారత్ గుర్తించాలి. సరిహద్దుల్లో రవాణా వ్యవస్థను మెరుగుపరిచిన భారత్ ఇప్పుడు సరిహద్దులకు సమీపంలో ఏర్పడుతున్న చైనా స్థావరాలపై గట్టి నిఘా వేయకపోతే ఎప్పటికైనా ప్రమాదమే. ఇందుకు సంబంధించి గడచిన పదేళ్లలో మనకు ఎదురైన అనుభవాలే ఉదా హరణ. రక్షణరంగ సామర్థ్యాలను రెట్టింపు చేసిన ప్రస్తుత పాలకులకు చైనా వైఖరి కూడా తొలినాళ్లలోనే కట్టడి చేయకపోతే మొక్కై వంగనివాడు మ్రానై వంగునా? అన్న సామెతను గుర్తుచేసినట్లవుతుంది.

అధర్మంగా ఆర్జించిన సంపాదనతో ఆచరించిన సత్కర్మలు సత్ఫలితాలనివ్వవు.



ఆస్కార్‌వైల్డ్

ధైర్యంతో అన్ని సమస్యల్ని పరిష్కరించుకోవచ్చు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ ధైర్యాన్ని కోల్పోరాదు.



జి. ఇలియట్

# ప్రజావాక్కు



## మాతృభాషనే అమలు చేయాలి

**కర్ణాటక**, తమిళనాడు రాష్ట్రాలు ప్రాథమిక స్థాయి నుంచే ఆంగ్లాన్ని విద్యాబోధన మాధ్యమంగా ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. తెలుగు రాష్ట్రాలు రెండూ ప్రాథమిక విద్యనుంచే ఆంగ్లమాధ్యమంలో బోధన ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపడుతున్నాయి. జపాన్, ఐర్లాండ్, పోలాండ్, ఫిన్లాండ్, దక్షిణ కొరియా వంటి దేశాల్లో ప్రాథమిక విద్య మాతృభాషలోనే జరుగుతోంది. భారత రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన విద్యాహక్కు చట్టం విభాగం 29(2)లో ఎలిమెంటరీస్థాయిలో వీలైనంతవరకుమాతృభాషా మాధ్యమాన్నే అమలుచేయాలని నిర్దేశించింది. నూతన జాతీయ విద్యా విధానం కూడా ఐదవతరగతి వరకు మాతృభాషలోనే బోధన జరగాలి అని చెబుతోంది. మాతృభాషలో విద్యాబోధన వల్ల విద్యార్థికి బోధన అంశం సమగ్రంగా అర్థమవుతుంది. నైపుణ్యాలు పెరుగుతాయి.

-ఎం.రామ్‌ప్రసాద్, కర్నూలు

## పిల్లలకు దూరంగా సెల్‌ఫోన్‌లు

**పిల్లలు** విసిగించకుండా ఉంటారనికొంతమంది పిల్లల చేతికి ఫోన్‌ఇస్తున్నారు.సాంకేతికత అబ్బుతుందని,చదువు, పరిజ్ఞానం పెంచుకుంటారని పిల్లలు ఎంతసేపు ఫోన్ చూస్తున్నా మరి కొంతమంది ఏంపట్టించుకోకుండా ఊరుకుంటున్నారు. అతి ఏదైనా ప్రమాదమే అని ఎన్నో అధ్యయనాలు చెబుతున్నాయి. పిల్లల చేతికి ఫోన్‌ఇస్తేవాళ్ల భవిష్యత్తు దెబ్బతింటుంది.చెడుప్రభావం కలిగిస్తుంది.కమ్యూనికేషన్, సమస్యా పరిష్కార నైపుణ్యాల్లో లోపాలు వస్తాయి.చుట్టూ ఉన్న వాళ్లతో గడపటానికి ఇష్టపడకుండా తయారవుతారు.

- కె.రామరాజు, కర్నూలు జిల్లా

## రక్షణ ఏదీ?

**నేడు** ఇటు రాష్ట్రంలోనూ అటు దేశంలోనూ మహిళలకు రక్షణ లేకుండాపోయింది.దేశం నలుమూలలా ప్రతినిత్యం మహిళలుముఖ్యంగా యువతులు బాలికలు కామాంధుల చేతుల్లో బలైపోతున్నారు.వరకట్న వేధింపులకు గురి చేసి ఎంతోమంది మహిళల చావులను,ఆత్మహత్యలుగా మార్చేస్తున్నారు. చట్టాలు ఎన్ని వస్తే మాత్రం ఏమి లాభం? రాజకీయనాయకులు కొమ్మకాయడం వల్ల నిందితులకు సరైన శిక్షపడకుండా తప్పించుకు తిరుగుతూ మరెన్నో దారుణలకు పాల్పడుతున్నారు.

–టి. రమణారావు, అక్కరాపల్లి

## సామాన్యులకు అందని రైల్వే సేవలు

**వేలకోట్ల** రూపాయలతో వందల రైల్వేస్టేషన్లు ఆధునీకరించి ప్రయాణీకులకు అద్వితీయ సేవలందించేందుకు పూనుకున్నట్లు రైల్వేశాఖ తెలియచేస్తుంది.ఇప్పటికే పలుస్టేషన్లు మూసివేశారు. మధ్యతరగతి ప్రయాణికులు పయనించే పలు ప్యాసింజర్ రైళ్లు రద్దు చేశారు. ఎక్స్‌ప్రెస్ సూపర్ ఫాస్ట్ రైళ్లలో జనరల్ బోగీలు కేవలం రెండు, లేదా మూడు మాత్రమే ఉండటంతో సుదూర ప్రాంతాలకూ నిలబడి, వ్రేలాడుతూ ఉన్నారు. గంటల కొద్దీ ప్రయాణించే దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. అరవైఏళ్లు నిండిన వృద్ధులకు టికెట్ ధరలో నలభైశాతం రద్దు చేశారు. ఇలా అన్ని రకాలుగా ప్రయాణికులను దూరం చేస్తూ రైల్వేస్టేషన్లు ఆధునీకరించడం ఎవరికొరకు? సామాన్యులకు ఆమడదూరంలో ఉన్నాయనేదది వాస్తవం. పాసింజర్ రైళ్లు జనరల్ బోగీలు పెంపు, వృద్ధులకు రాయితీ పునరుద్ధరణ తదితర సేవలు పెంచితే ప్రయాణీకులు ఆకర్షితులవుతారు.

-ఎం. ధర్మరాజు, ధవళేశ్వరం

## బస్సు షెల్టర్లకు పేర్లు పెట్టాలి

**గ్రేటర్** హైదరాబాద్ పరిధిలో ఉన్న సిటీ బస్సు ప్రయాణికుల కోసం నగరవ్యాప్తంగా బస్సుషెల్టర్లు ఏర్పాటు గావించబడినవి. అయితే ఈ బస్సు షెల్టర్లకు ప్రదేశం ప్రాంతం సూచించే పేరు పెట్టకపోవడం వలన సిటీ బస్సులో ప్రయాణం చేసే వారికే కాకుండా ప్రజలకు కూడా ఇబ్బంది కలుగుతున్నది. ప్రదేశం ప్రాంతం తెలియక అయోమయానికి గురి కావాల్సి వస్తుంది. నగర ప్రజలకే కాకుండా ఇతర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు కూడా ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ షెల్టర్లకు ప్రదేశం, ప్రాంతం సూచించే పేర్లతోపాటు ఇరుపక్కల ఉన్న ప్రదేశం, ప్రాంతం సూచికలు ఏర్పాటు చేస్తే చేరవలసిన గమ్యస్థానాల గురించి అవగాహన కలుగటమేకాకుండా ప్రస్తుతం ఉన్న ప్రదేశం గురించి తెలుస్తుంది.

-డి. రాంచందర్ రావు, పాతబోయినపల్లి

## అడుగంటుతున్న భూగర్భజలాలు

**రాష్ట్రవ్యాప్తంగా** ఎండు మండిపోతున్నాయి. భూగర్భజలాలు తగ్గిపోతున్న నేపథ్యంలో మళ్లీ బావుల పూడికతీత ద్వారా ఊట కుంటల నిర్మాణం ద్వారా మళ్లీ భూగర్భజలాలు పెంచేట్టు చర్యలు చేపట్టాలి.దానికి ఉపాధి హామీ మంచి స్వావలంబనగా నిలుస్తుంది. అలాగే రైతుల పొలాలకు నీటిని కూడా అందించే చర్యగానిలుస్తుంది.కావున ప్రభుత్వం ఆదిశగాచర్యలు చేపట్టాలి.

-సి. రాజేందర్ , విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలర e-mail: editpage@vaartha.com

# వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని అధిగమించలేరా?

**చిలగాని జనార్ధన్**

బతుకమ్మ చీరల ఆర్డర్ రద్దుతో కార్మికులకు ఉపాధి లేకుండాపోయింది. ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించకపోవడంతో కార్మికులు మృతి చెందుతున్నారు. ఈ మూడు మాసాల్లో ఐదుగురు మృతి చెందిన సంఘటన బాధాకరం. ఎన్నికల నేపథ్యంలో 50కోట్ల బకాయిలు విడుదల చేసినా, కార్మికులకు పెద్దగా ఉపయోగం లేకుండాపోయింది. ఎందుకంటే ప్రభుత్వం విడుదల చేసే బకాయిలు పెట్టుబడిదారుల జేబుల్లోకి వెళ్లడంతో మళ్లీ సమస్య మొదటికే వచ్చింది. నిరంతరం పనిలేకపోవడం వల్ల కుటుంబాల పోషణ భారమై ఆత్మహత్యలకు దారితీస్తున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుత ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణ సహాయక చర్యలతోపాటు ఉపాధికల్పించి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనాఉంది. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మరోసారి సంక్షోభం ఎదుర్కొంటోంది. రాజన్న సిరిసిల్లా కేంద్రంలోని 138 మ్యాక్స్ సొసైటీలు, ఎస్ఎస్ఐ యూనిట్లలో సుమారు 15వేల మందికిపైగా కార్మికులు పనిచేస్తున్నారు. గత ఏడు సంవత్సరాలుగా బతుకమ్మ చీరల ఉత్పత్తితో యేటా ఐదు నెలల వరకు ఉపాధి పొందేవారు. మరో రెండు నెలలు ఆర్వీఎం, ఇతర వస్త్రోత్పత్తితో కాలం వెల్లదీసేవారు. అయితే ప్రభుత్వం బతుకమ్మ చీరెల ఆర్డర్ నిలిపివేయడం, ప్రత్యామ్నాయ ఉపాధిచూపకపోవడంతో కార్మికులకు ఉపాధి లేక కుటుంబాల పోషణ భారంగా మారి తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కర్ణునిచావుకు కారణాలెన్నో అన్నట్లు వస్త్రపరిశ్రమ సంక్షోభానికి అనేక కారణాలున్నాయి. గతంలో ఇక్కడి కార్మికులు తమిళనాడు చీరల ఉత్పత్తి చేసేవారు. గత కొద్దికాలంగా ఆ రాష్ట్ర కార్మికులే ఉత్పత్తి చేసు కోవడంతో, పారిశ్రామికులకు ఆర్డర్ ఇవ్వడంలేదు. మహారాష్ట్రలోని మాలేగాం నుండి హైదరాబాద్ తదితర బడా వ్యాపార వేత్తలు వస్త్రాలు కొనుగోలు చేస్తున్నారు. దీంతో సిరిసిల్ల పట్టణంలో సుమారు 35కోట్లకు పైగా పాలిస్టర్ వస్త్రాలు నిల్వకున్నాయి. దీంతో ఆసాములు వారి వద్ద పనిచేసే కార్మికులకు పనిలేకుండా పోయింది. సిరిసిల్ల పవర్‌లూమ్ పరిశ్రమ సంక్షోభానికి చెక్‌పెట్టేందుకు ఓ ప్రత్యేక పాలసీని తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సంవత్సరం పొడవునా కార్మికులకు చేతినిండా పని,గిట్టుబాటు కూలితోపాటు సంక్షేమాలు అమలు చేయాల్సి ఉంటుంది. నిరంతరం పని కల్పించాలంటే ఎంత మేరకు ఆర్డర్స్ ఇవ్వాల్సి ఉంటుంది? ఇందుకు ఆర్టీసీ, సింగరేణి సంస్థలు, సంక్షేమ శాఖలతోపాటు ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలతో చర్చించి పవర్‌లూమ్ కార్మికులకు ఆర్డర్స్ ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. టెక్స్‌టైల్ అధికారుల పర్యవేక్షణలో వస్త్రోత్పత్తి, సరఫరా పారదర్శకంగా జరగాలి. దీంతోపాటు కార్మికుల పిల్లలకు విద్య,వైద్య సేవల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటే ఆయాకార్మిక కుటుంబాలపై ఆర్థికభారం పడకుండా ఉంటుంది. పవర్‌లూమ్ కార్మికులకు త్రిఫ్ట్‌ఫండ్,నూలు రాయితీ, హెల్త్ కార్డులు, బీమా సౌకర్యం కల్పించడం వల్ల ఆయా కుటుంబాలకు భరోసా కలుగుతుంది. ఈ వ్యవస్థ మారాలంటే సొసైటీలను బలోపేతం చేయాలి. ప్రభుత్వ కంట్రోల్‌లో సొసై టీలు నడిచేలా కార్యాచరణ చేపట్టాలి.చేనేత సహకార సంఘాలకు ఇస్తున్న తరహాలోనే బ్యాంకు ద్వారా క్యాష్ క్రెడిట్ ఇప్పించి, వడ్డీని ప్రభుత్వం భరించాలి. దీంతో నూలు, రంగు, రసాయనాల కొనుగోలుతో పాటు కార్మికులకు కూలీ ఎప్పటికప్పుడు అందుతుంది. ఉత్పత్తి చేసిన వస్త్రాని పవర్‌లూమ్ కార్పొరేషన్ ద్వారా ఆయా సంస్థలకు చేరవేసి సొసైటీ కార్మికులకు ఎప్పటికప్పుడు పేమెంట్ అందేలా ప్రభుత్వం చొరవ చూపాలి. ఇలా నిరంతరం పని ఉండేలా టెక్స్‌టైల్ కార్పొరేషన్ ద్వారా చర్యలు తీసుకోవాలి. దీనివల్ల ప్రభుత్వంపై కేవలం వడ్డీ భారం మాత్రమే పడుతుంది. గతంలో బతుకమ్మ చీరల బకాయిలు సుమారు రూ.300 కోట్లలో రూ.50కోట్లు ఇటీవల విడుదల చేసింది సర్కారు. మరో రూ.250 కోట్ల బకాయిలు చెల్లించా ల్సి ఉంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ శాఖకు బడ్జెట్‌లో రూ.1300 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించినా ఇందులో 25 శాతం మేర కూడా ఖర్చు చేయలేదు. దీంతో సంక్షేమం అటకెక్కింది. కాంగ్రెసప్రభుత్వం చిత్తశుద్ధితో బడ్జెట్ కేటాయింపు, ఖర్చు పూర్తిస్థాయిలో చేపడితే మంచి ఫలితాలు వచ్చే అవకాశాలున్నాయి. ●

# అధ్యాపకుల కొరత తీరేదెన్నడు?

**మోటె చిరంజీవి**

పాఠశాల విద్యారంగంలో నెలకొన్న మౌలిక వసతుల కొరత వల్లే విద్యార్థులు బడికి దూరమవుతున్నారని, నాణ్యమైన విద్య అందడం లేదని గతంలో అనేక అధ్యయనాలు చాటాయి. ప్రస్తుత పరిస్థితుల్లో మౌలిక వసతులతోపాటు మానవ వనరుల కొరత తీవ్రంగా ఉందని యునెస్కో ఆధ్వర్యంలో వెలువడిన విద్యానివేదిక 2021 చాటుతోంది. ఆ నివేదిక ప్రకారం దేశంలో మొత్తం 15.51 లక్షల పాఠశాలలు ఉండగా, వాటిలో 21.83 కోట్ల మంది విద్యార్థులు చదువుతున్నారు. 91.30 లక్షల మంది ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. అందులో ఏడుశాతం ఏకోపాధ్యాయ పాఠశాలలే కావడం గమనార్హం. ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఖ్య యేటా పాఠశాలల్లో తగ్గుతూ ఉంది. పాఠశాలల్లో విద్యార్థి ఉపాధ్యాయ నిష్పత్తి 26:1 క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంది. ప్రధానంగా ప్రాథమికోన్నత పాఠశాలలోనే ఉపాధ్యాయుల కొరత అధికంగా ఉంది.ప్రాథమికోన్నత పాఠశాలల్లో గణితం, సైన్స్,సోషల్, భాషా సబ్జెక్టులను బోధించేందుకు తప్పనిసరిగా అధ్యాపకులు ఉండాల్సిఉన్నా క్షేత్రస్థాయిలో అలాంటి పరిస్థితి లేకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. నీతి ఆయోగ్ 2019లో విడుదల చేసిన పాఠశాల విద్యా నాణ్యత సూచీ ప్రకారం దేశంలో ఎనిమిదో తరగతి చదివే విద్యార్థుల్లో కేవలం 30 శాతానికే గణితంలో ప్రావీణ్యం ఉందని తేలడం వంటి ఉదంతాలే ఇందుకు నిదర్శనం. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉండటం విద్యావ్యవస్థపై ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. 2021 లెక్కల ప్రకారం మధ్యప్రదేశ్‌లో 21077,ఉత్తరప్రదేశ్‌లో 17,683 బడులు ఏకోపాధ్యాయ పాఠశాలలుగా పనిచేస్తున్నాయి. దేశంలోని పాఠశాలల్లో ఇప్పుడున్న విద్యార్థుల నిష్పత్తికి సుమారుగా 11.16 లక్షల మంది ఉపాధ్యాయుల అవసరం ఉంటుందని యునెస్కో స్పష్టం చేసింది. అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో 3.23లక్షలు, బీహార్‌లో 2.22 లక్షలు, మధ్యప్రదేశ్‌లో 87,630,పశ్చిమ బెంగాల్‌లో 84,912 మంది ఉపాధ్యాయుల కొరతఉంది.ఆంధ్రప్రదేశ్‌లో 27,398 మంది, తెలంగాణలో ఉపాధ్యాయుల కొరత వేదిస్తోంది. గత దశాబ్దకాలంలో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయ నియామకాలను విస్మరించాయి. అనేక పాఠశాలల్లో విద్యా వలంటీర్లతో సరిపెడుతూ ఉన్నారు. మిజోరం, ఒడిశా, మధ్యప్రదేశ్, పంజా



బ్, జార్ఖండ్ వంటిరాష్ట్రాల్లో ప్రత్యక్ష నియామకాలుచేపట్టడం లేదు. యేళ్ల తరబడి ఒప్పంద ఉపాధ్యాయులు, విద్యావలంటీర్లతో సరిపెడుతుండడంతో విద్యావ్యవస్థ గాడితప్పుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రాథమిక, ప్రాథమికోన్నత జిల్లా సెకండరీ పాఠశాలల్లో టీచర్ల నియామకాన్ని పక్కకు పెట్టారు. గురుకులాలకు ప్రాధాన్యమిస్తూ అనేక బిసి,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలను ప్రవేశపెట్టి కొన్ని లక్షలమందికి విద్యను అందిస్తున్నారు. అయితే అందులో ఎక్కువ శాతం మాత్రం గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేస్తున్నటువంటి వారు ఉండడం గమనార్హం. ఈ క్రమంలో సర్కారీ విద్యా వ్యవస్థను బలహీనపరుస్తూ పరోక్షంగా ప్రైవేట్ పాఠశాలల విశృంఖల విద్యావ్యాపారానికి ప్రభుత్వాలే కారణమవుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.మరోవైపు అనేక సంవత్సరాలుగా ఉపాధ్యాయ నియామకాలు లేకపోవడంతో ఈ వృత్తిలోకి రావడానికి ఆసక్తి సన్నగిల్లుతోంది. కొన్ని విద్యా సంవత్సరాల్లో ఉపాధ్యాయ వృత్తి విద్యాకోర్సు అయిన బిఎడ్‌లో భారీగా సీట్లు మిగిలిపోవడమే అందుకు నిదర్శనంగా నిలుస్తోంది. కరోనా మహమ్మారి కారణంగా గ్రామీణ ప్రాంతాల్లోని అనేక ప్రైవేట్ పాఠశాలలు మూతపడ్డాయి. ఆయా పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మరోమార్గం లేక ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు ముందుకొస్తున్నారు. హరియానాలో 2020వ సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల విద్యార్థులుండగా, ఈయేడాది వారి సంఖ్య 25లక్షలకు పెరిగింది.అయిదు లక్షల విద్యార్థులు అదనంగా చేరారు. ఈయేడాది తెలంగాణలో సుమారు రెండు లక్షలకు పైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోకి అదనంగా వచ్చి చేరారు. రాష్ట్రంలో ఇప్పటికి 18వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.రాష్ట్రంలో విద్యార్థులు ఉపాధ్యాయనిష్పత్తి 22:1గా ఉన్నప్పటికీ ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత ఉంది. రానున్న రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ పరిణామాలతో ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయులపై మరింత భారంపడే అవకాశం ఉంది.విద్యాశాఖ యంత్రాంగం ముందుగానే స్పందించిప్రణాళికబద్ధమైన కార్యాచరణతో, ఉపాధ్యాయుల కొరత తలెత్తకుండా జాగ్రత్తపడాల్సిన అవసరంఉంది. విద్యార్థుల సంఖ్య పెరగడంతో మూతపడిన సర్కారీబడులు మళ్లీ తెరుచుకుంటున్న తీరు ప్రభుత్వపాఠశాలలకు మంచి రోజులు వస్తున్నాయనేందుకు సూచికగా కనిపిస్తోంది. ఈక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాఠశాల విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. తాత్కాలిక విద్యావలంటీర్లతో కాలం గడపకుండా తక్షణమే ఉపాధ్యాయపోస్టులను భర్తీ చేసే ప్రక్రియను వేగవంతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. ●

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

## పిఠాపురం నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎస్వీ రామ్మోహన్ రావు



**గొల్లప్రోలు,జూన్2,ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పిఠాపురం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ ఎస్వీ రామ్మోహన్ రావు స్పష్టం చేశారు.గొల్లప్రోలులో సోమవారం సాయంత్రం టోల్ ప్లాజా వద్ద పోలీస్ బందోబస్తు తో మాక్ డ్రిల్ నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కౌంటింగ్ రోజున ఊరేగింపులు, బైక్ ర్యాలీలు జరగకుండా ఎక్కడికి అక్కడ పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు.అలాగే ట్రాఫిక్ నిరోధానికి ఐదు అంచెల భద్రతా చర్యలు చేపట్టినట్లు చెప్పారు.ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆయన వెంట గొల్లప్రోలు ఎస్ఐ బాలాజీ, పలువురు పోలీసు అధికారులు ఉన్నారు.



# ఓట్ల లెక్కింపునకు పూర్తిగా సన్నద్ధంగా ఉన్నాం

## కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా. కే. మాధవీలత

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, జూన్ 2, ప్రభాతవార్త**



సార్వత్రిక ఎన్నికలు - 2024 కౌంటింగ్ ఏర్పాట్లు, ఎన్నికల సంబంధిత నివేదికలు , ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు , ఖచ్చితమైన ఫలితాలను త్వరితగతిన ప్రకటించేందుకు సిద్ధంగా వున్నామని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా. కే. మాధవీలత వివరించారు. ఆదివారం వెలగపూడి ఏపీ సచివాలయం కాన్ఫరెన్స్ హాల్ నుండి సార్వత్రిక ఎన్నికలు - 2024 కౌంటింగ్ ఏర్పాట్లు, ఎన్నికల ఓట్ల లెక్కింపు , జిల్లాల వారీగా చేస్తున్న ముందస్తు ఏర్పాట్లు, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. స్థానిక నన్నయ్య యూనివర్సిటీ నందు ఏర్పాటు చేసిన తాత్కాలిక ఆర్వో చాంబరు నుంచి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. మాధవీలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. మాధవీ లత మాట్లాడుతూ ఈనెల 4వ తేదీన ఓట్ల లెక్కింపునకు ప్రక్రియ కోసం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ నన్నయ్య యూనివర్సిటీ ఏర్పాటు చేసిన పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద అత్యంత పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టామన్నారు. కౌంటింగ్ పూర్తయిన తర్వాత చేపట్టాల్సిన కార్యకలాపాలపై అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. సజావుగా కౌంటింగ్ ప్రక్రియను చేపట్టేందుకు అన్ని విధాల సంసిద్ధంగా ఉన్నామని, అన్ని రకాల ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కాండాక్ట్ ప్రకారం నడుచుకోవాలని రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు , ఏజెంట్స్ స్పష్టం చేశామన్నారు. పలు పర్యాయాలు సమావేశాలు పెట్టి వారికి కౌంటింగ్ అంశాలను వివరించామని, అభ్యర్థులు, ఏజెంట్లకు ఐడి కార్డులు, వాహనాల పాసులు గురించి తెలియజేశామన్నారు. కౌంటింగ్ ప్రశాంతంగా సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని వివరించారు. ఈ సందర్భంగా ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్, ఈటిపిబిఎస్ / పోస్టల్ బ్యాలెట్ ల లెక్కింపు, ఈవీఎంలలో ఫోల్డ్ అయిన ఓట్ల లెక్కింపునకు అవసరమైన శిక్షణ కార్యక్రమాల నిర్వహణ, రౌండ్ల వారిగా ఫలితాల ట్యాబులేషన్ మరియు ఎన్కోర్ లో ఫీడ్ చేయడం, అందుకు అవసరమైన ఐటీ సిస్టంల ఏర్పాటు, డిజిటల్ స్క్రీన్స్ ఏర్పాటు, ఓట్ల లెక్కింపు పూర్తయిన తదుపరి ఈవీఎంలను సీల్ చేసే విధానంపై అవగాహన, స్టేట్యూటరీ నివేదిక, రౌండ్ వైస్ నివేదికలు పంపించేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసినట్లు వివారించారు. , ఈ నెల 8వ తేదీలోపు నివేదించాల్సిన ఇండెక్స్ కార్డు రూపొందించే విధానం మరియు మూడు అంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు తదితర అంశాలపై జిల్లాల వారీగా జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు.

# కాంగ్రెసు నేత గిడుగు పరామర్శ



**అమలాపురం,జూన్2, ప్రభాతవార్త**

నరసాపురం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కె బి ఆర్ నాయుడు మాతృమూర్తి కొర్లపాటి సావిత్రమ్మ మృతి పట్ల సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు, రాజమండ్రి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి గిడుగు రుద్రరాజు సంతాపం వ్యక్తం చేశారు.ఆదివారం కొర్లపాటి కుటుంబాన్ని గిడుగు పరామర్శించి తన సానుభూతిని తెలిపారు. దివంగత సావిత్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన వెంట పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరి శ్రీనివాస్, అమలాపురం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయితాబత్తుల సుభాషిణి, పట్టణఅధ్యక్షులు వంటేద్దు బాబి,నాయకులు యార్లగడ్డ రవీంద్ర, కుడిపూడి శ్రీనివాస్, పేరి శర్మ,అయితాబత్తుల కుమార్ సింగ్ పాల్గొన్నారు.

# బివిసిలో ఘనంగా అచీవర్స్ డే



**అమలాపురం,జూన్2, ప్రభాతవార్త**

అమలాపురం మండలం భట్లపాలెం బీవీసీ కాలేజీ నిర్వహించిన బివిసి కళాశాలలో 2023-24 సంవత్సరంలో పాసైనా విద్యార్థులులో ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ ద్వారా వివిధ కంపెనీలలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులుతో అచీవర్స్ డే నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో కళాశాలల చైర్మన్ బోనం కృష్ణ సతీష్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం సాఫ్ట్వేర్ ఉద్యోగాలు కు విపరీతమైన కొరత ఉన్నదని అయ్యినప్పటికి బివిసి గ్రూప్ కి ఉన్న స్ట్రాంగ్ ప్లేసెమెంట్ నెట్వర్క్ కారణం చేతనే 1000కి పైగా విద్యార్థులు వివిధ మల్టీ నేషనల్ కంపెనీ లలో ఉద్యోగాలు సాధించారని అన్నారు.విద్యార్థులు కళాశాలలో జాయిన్ అయ్యిన మొదటి రోజు నుండి ఉద్యోగం పొందడానికి అవసరమైన తర్ఫీదును ఇవ్వడం మొదలవుతుందని తెలియ జేశారు, విద్యార్థులకు చదువుతో పాటు వాళ్ళ ఉన్నతమైన భవిష్యత్ కు అవసరమైన వివిధ సర్టిఫికెట్ కోర్స్ లను కూడా నేర్పిస్తున్నామని తద్వారా వారు మంచి వార్షిక వేతనాలను అర్జిస్తున్నారని అందువలన ఇన్ఫోసిస్ అసెంచర్ టెక్మహేంద్ర విప్రో , ఎంపీహాసిస్ , లాంటి పెద్ద కంపెనీ లలో ప్లేసెమెంట్స్ సాధించారాని తెలియజేసారు ఐఐటి లలో కూడా 35% విద్యార్థులు కు ఉద్యోగాలు ఇవ్వలేకపోయాయని కానీ బీవీసీ విద్యార్థులు లో అర్హత ఉన్నవారిలో 90% మంది ఉద్యోగాలు సాధించారు అన్నారు ఈ కార్యక్రమంలొ ప్రిన్సిపాల్ జీవిజె రామారావు, డీన్ టీవీ జనార్దన్,ఏవో జక్కం కృష్ణారావు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ బండారు ఫణి శంకర్, కంట్రోలర్ అఫ్ ఎగ్జామ్స్ అందే రాజగోపాల్ మరియు వివిధ విభాగ అదిపతులు పాల్గొన్నారు.

# దగ్గుబాటి పురందేశ్వరి, వెంకటేశ్వరరావులను కలిసిన వేగుళ్ళ, నల్లమిల్లి...

**రాజమహేంద్రవరం జూన్ 2, ప్రభాతవార్త**

రాజమహేంద్రవరం పార్లమెంట్ ఎన్డీయే ఉమ్మడి అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు లను రాజమహేంద్రవరంలో శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు, అనపర్తి నియోజకవర్గం ఎన్డీయే అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసారు. దేశం లో ఎన్డీయే, రాష్ట్రం లో ఎన్డీయే కూటమి విజయం ఖాయమని వారు ధీమా వ్యక్తంచేశారు. పురంధేశ్వరి కి అభినందనలు తెలియజేశారు. దగ్గుపాటి దంపతులను దుస్సలువా తో సత్కరించి పూల బొకెలు అందజేశారు.



# నాగబాబును కలిసిన తుమ్మలపల్లి



**కిర్లంపూడి/గండేపల్లి జూన్ 2 (ప్రభాతవార్త):**

జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబుని పిఠాపురంలో మర్యాదపూర్వకంగా జగ్గంపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ కలిశారు.ఈ సందర్భంగా ఎన్నికల కౌంటింగ్ తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు.

# ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి జన్మదినోత్సవం

## -ప్రత్యేక పూజలు నిర్వహించిన తుమ్మలపల్లి రమేష్



**కిర్లంపూడి/గండేపల్లి జూన్ 2 (ప్రభాతవార్త):**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జన్మదిన ఉత్సవాల సందర్భంగా నమామి సాయి శత రుద్రీయం కార్యక్రమం
లోక కళ్యాణార్థం, ప్రజలంతా ఆరోగ్యంగా, ఆనందంగా ఆధ్యాత్మికంగా వర్ధిల్లాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా నమామి శ్రీ సాయి శత రుద్రీయం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని సత్యసాయి సేవా సంస్థలు రాష్ట్ర వేదాధ్యయన సమన్వయకర్త డాక్టర్ కొరారు సాయి శ్రీ హరిప్రసాద్ శర్మ అన్నారు.ఆదివారం కిర్లంపూడి మండలం రామచంద్రపురం శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ తుమ్మలపల్లి జోగేంద్రనాథ్ ఆధ్వర్యంలో నమామి శ్రీ సాయి శత రుద్రీయం కార్యక్రమాన్ని నిర్వహించారు. కొరారు సాయి శ్రీ హరిప్రసాద్ శర్మ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా 108 ప్రదేశాలలో నమామి శ్రీ సాయి శత రుద్రీయం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.దీనిలో భాగంగా ఆదివారం 81 వ కార్యక్రమాన్ని రామచంద్రపురం గ్రామంలో నిర్వహించామన్నారు. భక్తులలో పాపభీతి, దైవప్రీతి, సంఘనీతి కలగజేయాలని, దైవనామస్మరణతో నిరంతరం ఆధ్యాత్మిక జీవితాన్ని గడపాలనే ధ్యేయంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి భక్తుల నుంచి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. ప్రతి చోట ఇటువంటి కార్యక్రమాలు జరిగితేనే హిందూ, సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటంతో పాటు భావితరాలకు ఆధ్యాత్మిక సంపదను అందించే వాళ్ళమవుతామన్నారు.దీని బాధ్యత తల్లిదండ్రులే చేపట్టాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున ఓంకారం, సుప్రభాతం, బాబా చిత్రపటంతో మహానగర సంకీర్తన, ప్రశాంతి పథకావిష్కరణ, గోపూజ, కల్పతరువు పేరిట మొక్కలు నాటారు.లింగమూర్తికి పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు,జగ్గంపేట నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, గ్రామ సర్పంచి తుమ్మలపల్లి సాయి గుణ శేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎంపీటీసీ సభ్యుడు బండారు వరప్రసాద్, రాష్ట్ర వేదాధ్యయన సభ్యులు శకుంతల, శివాణి, ద్రాక్షాయిని, సుబ్రహ్మణ్యం, రాజు, శ్రీకాంత్ ,లక్ష్మణ్, సురేష్, పట్టాభి,తూర్పుగోదావరి, కోనసీమ జిల్లా అధ్యక్షులు బులుసు వెంకటేశ్వర్లు, అడబాల కొండబాబు, జిల్లా సేవాదళ్ సమన్వయకర్తలు బిక్కిన రామలక్ష్మి, పాలచర్ల శ్రీనివాస్, తుమ్మలపల్లి చిట్టి కామేశ్వరి, విద్యావిభాగ,సేవాదళ్,యువజన విభాగ సమన్వయకర్తలు, శ్రీ సత్య సాయి సేవా సమితి,భజన మండలిల కన్వీనర్లు, సేవాదళ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.పాల్గొన్న భక్తులందరికీ అన్నదానం చేశారు.అనంతరం కిర్లంపూడి శ్రీ సత్య సాయి బాలవికాస్ విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు.



# వైభవంగా హనుమజ్జయంతి వేడుకలు



**రాజమహేంద్రవరం జూన్ 2, ప్రభాతవార్త**

వైశాఖ బహుళ దశమి పూర్వాభాద్ర నక్షత్రంలో హనుమజ్జయంతి సందర్భంగా మండల కేంద్రమైన ఆలమూరుతో పాటు చిలకలపాడు, చొప్పెల్ల, మూలస్థాన అగ్రహారం, జొన్నాడ, చెముడులంక, సందిపూడి గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. తెల్లవారుజాము నుండి స్వామివారి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిలకలపాడులో ఆలయ ప్రధాన అర్చక స్వామి వి విజయ శర్మ ఆధ్వర్యంలో శ్రీ ఆంజనేయస్వామికి సుగంధ ద్రవ్యాలు, పలురకాల పండ్లరసాలు, పంచామృతాలు, సింధూరం, తమలపాకులు, తులసీదళాలతో విశేష పూజలు నిర్వహించారు. మామిడిపండ్లు, ద్రాక్ష పండ్ల రసాలు, పులిహోర, చక్రపొంగలితో స్వామికి నైవేద్యంసమర్పించారు. అలాగే మరికొన్ని ఆలయాల వద్ద భారీ అన్నదానం నిర్వహించారు.

# 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'కి మంచి రెస్పాన్స్ వస్తోంది



## హీరో విశ్వక్‌సేన్, దర్శకుడు కృష్ణ చైతన్య

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాచారు. మే 31న 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అన్ని వర్గాల నుంచి ఈ సినిమా విశేష స్పందన వస్తోంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో హీరో విశ్వక్‌సేన్ మాట్లాడుతూ 'గామి', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' ఇలా విశ్వక్ సేన్ సినిమాల ఎంపిక వైవిధ్యంగా ఉందని ప్రశంసలు రావడం ఆనందగా వుంది. ఏదైనా ఛాలెంజిగ్‌గా ఉంటేనే చేస్తాను. ఇక ముందు కూడా ఇలాగే ప్రేక్షకులకు కొత్తదనం ఉన్న సినిమాలను అందిస్తానని అన్నారు. సినిమాకి వస్తున్న స్పందన పట్ల చాలా హ్యాపీగా ఉన్నాము. త్వరలోనే సక్సెస్ మీట్ ఏర్పాటు చేస్తామనా్రు. దర్శకుడు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన పట్ల చాలా సంతోషంగా ఉన్నాము. యువత యాక్షన్ సిన్నివేశాలను, డైలాగ్స్‌ను బాగా ఎంజాయ్ చేస్తున్నారు. అన్ని ఏరియాలకు చెందిన డిస్ట్రిబ్యూటర్లు మంచి వసూళ్లు వస్తున్నాయని ఫోన్లు చేస్తున్నారని తెలిఆపురు. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చిత్రానికి సీక్వెల్ ఉంటుంది. దీనికి సంబంధించి వివరాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.




# ఆకట్టుకుంటోన్న 'మ్యూజిక్ షాప్ మూర్తి' ట్రైలర్

అజయ్ ఘోష్, చాందినీచౌదరి, ముఖ్యపాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి' ఫ్లై హై సినిమాస్ బ్యానర్‌పై హర్షగారపాటి, రంగారావు గారపాటి ఈ మూవీని నిర్మించారు. శివ పాలడుడు ఈ సినిమా కథ, కథనాన్ని అందించి దర్శకత్వం వహించారు. కాన్సెప్ట్, కంటెంట్ బేస్ట్ సినిమాగా రాబోతోన్న ఈ మూవీ టీజర్, పాటలు, పోస్టర్లు ఇప్పటికే మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి. 'మూజిక్‌షాప్ మూర్తి' సినిమాను జూన్ 14న విడుదల చేయబోతున్నారు. మ్యూజిక్ షాప్ మూర్తి సినిమా ట్రైలర్‌ను తాజాగా రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్‌ను చూస్తే నవ్వించేలా, ఏడిపించేలా ఉంది. మిడిల్‌క్లాస్ కష్టాలను, కలకనడానికి, ఆ కలను నెరవేర్చుకోవడానికి వయసుతో సంబంధం లేదనేలా ఈ చిత్రంలో చూపించబోతున్నారని ట్రైలర్ చూస్తే అర్ధమవుతోంది. అన్నీ మన కోసమే చేసుకోకూడదు, కొన్ని మన అనుకునేవాళ్ల కోసం వదులుకోవాలి' అంటూ అజయ్ ఘోష్ చెప్పిన ఎమోషనల్ డైలాగ్ ఆకట్టుకుంటుంది. ఇక ఫ్యామిలీ ఎమోషనల్ డ్రామా జూన్ 14న థియేటర్లోకి రాబోతోంది.

అంబాజీ పేట మ్యారేజ్ బ్యాండ్, బేబీ,డిజెటిల్లు వంటి బ్లాక్‌బస్టర్లను విజయవంతంగా పంపిణీ చేసిన ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైనర్‌మెంట్ ద్వారా ఈ చిత్రం గ్రాండ్ రిలీజ్ అవుతోంది. ఈ చిత్రానికి శ్రీనివాస్ బెజుగం కెమెరామెన్‌గా పనిచేయగా, పవన్ సంగీతం అందించారు.

# 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానున్న 'యేవమ్'



రొటిన్‌కు భిన్నంగా, కొత్త కంటెంట్‌తో చేసిన సినిమాలకు తెలుగు ప్రేక్షకుల ఆదరణ ఎప్పుడూ వుంటుంది. డిఫరెంట్ అండ్ న్యూ కంటెంట్‌తో రాబోతున్న మా సినిమాపై అందుకే పూర్తి విశ్వాసంతో వున్నాం అన్నారు దర్శకుడు ప్రకాష్ దంతులూరి. ఆయన దర్శకత్వంలో రూపొందు తున్న చిత్రం 'యేవమ్'. చాందిని చౌదరి, వశిష్ట సింహా, భరత్ రాజ్, ఆషు రెడ్డి ముఖ్యతారాణగణంగా రూపొందుతున్న ఈ చిత్రానికి నవదీప్, పవన్ గోపరాజు నిర్మాతలు. తాజాగా ఈ చిత్ర విడుదల తేదీని ప్రకటించారు. జూన్ 14న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ మహిళ సాధికారితకతను చాటిచెప్పే నేపథ్యంలో ఈ సినిమా వుంటుంది. చిత్రంలోని ప్రతి పాత్ర ఎంతో మీనింగ్‌ఫుల్‌గా వుంటుంది. ఈవ్వకుండా చిత్రం అందరికీ నచ్చుతుందనే నమ్మకం వుంది అన్నారు.



# 'భజే వాయువేగం'కు సూపర్ హిట్‌టాక్

## - సక్సెస్ మీట్‌లో మూవీ టీమ్

ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై హీరో కార్తికేయగుమ్మకొండ హీరోగా నటించిన సినిమా 'భజే వాయు వేగం' ఐశ్వర్యమీనన్ హీరోయిన్‌గా నటించింది. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్‌టైసన్ కీలక పాత్రను పోషించారు. దర్శకుడు ప్రశాంత్‌రెడ్డి ఈ చిత్రాన్ని రూపొందించారు. ఈ రోజు వరల్డ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వచ్చిన 'భజే వాయు వేగం' సినిమా అన్నిచోట్ల నుంచి మంచి సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం హైదరాబాద్‌లో సక్సెస్‌లో మీట్ నిర్వహించారు ఈ సందర్భంగా హీరో కార్తికేయ మాట్లాడుతూ, 'భజే వాయు వేగం' సినిమాకు అందరి దగ్గర నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. ఒక్కరు కూడా నెగిటివ్‌గా చెప్పడం లేదు. సాధారణంగా సినిమాలో ఫలానా ఎలిమెంట్ బాగుందని చెబుతారు. కానీ భజే వాయువేగం సినమా చూసిన వాళ్లు కంప్లీట్‌మూవీ నచ్చిందని అంటున్నారన్నారు.

దర్శకుడు ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ నిన్న మా క్లోజ్ సర్కిల్, ఫ్యామిలీ మెంబర్స్‌కు షో వేశాం. వాళ్ల దగ్గర నుంచి వచ్చిన రెస్పాన్స్‌తో నాలో కొంత ఒత్తిడి తగ్గింది. ఇందాకే సంధ్య థియేటర్‌లో మూవీ చూసి వచ్చాను. థియేటర్‌లో ఆడియెన్స్ రెస్పాన్స్ చూశాక మా కెంతో హ్యాపీ ఫీలింగ్ కలిగింది. సినిమాలో ఎమోషన్స్ బాగా వర్కవుట్ అయ్యాయని, సెకండాఫ్ గ్రిప్పింగ్‌గా ఉందని చెబుతున్నారు. మేము ప్రేక్షకుల్ని గౌరవించి, వాళ్లకు నచ్చే ఎమోషన్స్‌తో సినిమా రూపొందించాం. ప్రేక్షకులు మాకు తిరిగి రెట్టింపు గౌరవాన్ని ప్రేమ అందిస్తున్నారు. రాహుల్ టైసన్‌మాట్లాడుతూ, 'భజేవాయువేగం' సినిమాను ఈ రోజు మొదటిసారిగా థియేటర్‌లో చూశాం. ప్రేక్షకుల నుంచి మంచిరెస్పాన్స్ వచ్చింది. నాకు 15 ఏళ్ల తర్వాత ఒక హిట్ సినిమా దక్కింది. యూవీ బ్యానర్‌కు థ్యాంక్స్ అన్నారు. బ్యాగ్రౌండ్ ఇచ్చిన కపిల్‌కుమార్ మాట్లాడుతూ, భజే వాయు వేగం సినిమా హిట్ అవుతుందని మేము ముందే ఉహించాం. నా మీద నమ్మకం పెట్టుకుని అవకాశం ఇచ్చి ప్రశాంత్, యూవీ ప్రొడ్యూసర్స్‌కు థ్యాంక్స్ అన్నారు.




# గ్రాండ్‌గా 'ఇంద్రాణి' ట్రైలర్ లాంచ్



యానీయా, అంకిత, అజయ్ ప్రధాన పాత్రల్లో స్టీఫెన్ పల్లం స్వీయ దర్శక నిర్మాణంలో రూపొందుతున్న ఇండియన్ సూపర్ విమన్ మూవీ ఇంద్రాణి. శ్రేయ్ మోషన్ పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చాత్రానికి కెకె రెడ్డి, సుధీర్ వెల్పుల, జె సేన్ సహ నిర్మాతలు. జూన్ 14న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకొస్తుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ సినిమా ట్రైలర్‌ని లాంచ్ చేశారు. 'ఇండియన్ సూపర్ ఫోర్స్' గురించి పవర్‌ఫుల్ వాయ్ ఓవర్, అద్భుతమైన విజువల్స్‌తో ప్రజెంట్ చేస్తూ మొదలైన ట్రైలర్ ఆద్యంతం అద్భుతంగా సాగింది. గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్స్ హాలీవుడ్ స్థాయిలో ఉంటూ అత్యున్నత సాంకేతిక ప్రమాణా లతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ స్టీఫెన్ పల్లం మాట్లాడుతూ 'ఇంద్రాణి' ఒక ఎపిక్‌లాంటి సినిమా చాలా అద్భుతమైన కంటెంట్ వుంది. ఇందులో లీడ్ రోల్‌తోపాటు ఒక రోబోని కూడా క్రియేట్ చేశాం. ఆ ఇద్దరి జర్నీ చాలా అద్భుతంగా ఉంటుంది. వందేళ్ల తర్వాత ఎలాంటి టెక్నాలజీ వుండబోతోందో ఇందులో చూపించడం జరిగింది. ఈ సినిమా ఖచ్చితంగా అందరికీ నచ్చుతుందన్నారు. కబీర్‌సింగ్ మాట్లాడుతూ.. డైరెక్టర్ ఈ సినిమా ఒక విజువల్ వండర్‌లా తీర్చిదిద్దారు. ఇండియాలో చాలా సూపర్ హీరో సినిమాలు వచ్చాయి. కానీ ఇంద్రాణి ఫస్ట్ ఇండియన్ సూపర్ విమన్ సినిమా. ఇందులో సూపర్ విలన్‌గా చేశాను. అందరూ థియేటర్స్‌లో చూసి ఎంజాయ్ చేయండన్నారు. ఈ చిత్రంలో యానియా, అంకిత, అజయ్, కబీర్‌సింగ్, షతాఫ్ ఎఫగర్, సప్తగిరి, ఫ్రనైటా, గరిమా సునైనా ప్రధాన పాత్రల్లో నటించారు.



# 'శ్వాగ్' నుంచి ఉత్పల దేవిగా మీరా జాస్మిన్

టైటిల్ స్టోరీ గ్లింప్స్, క్వాన్ గారి శ్వాగ్ గ్లింప్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసిన తర్వాత 'శ్వాగ్' మేకర్స్ ఎవర్ గ్రీన్ బ్యూటీ మీరా జాస్మిన్‌ను ఉత్పతల దేవిగా పరిచయం చేశారు. ఆమె రాణి కావాల్సింది కానీ ఆమె హీడెన్నెస్, కైండ్ నేచర్ కారణంగా సింహాసనాన్ని కోల్పోయింది. ఇది చాలా స్ట్రేంజ్ రీజన్? 'శ్వాగ్' వరల్డ్ ఎంత ఎక్స్‌ట్రార్డినరీ వుంటుందో దీన్ని బట్టి ఊహించుకోవచ్చు. శ్రీవిష్ణు, హసిత్ గోలి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. క్వీన్ రుక్మిణిదేవిగా రీతూవర్మ లీడ్ రోల్ పోషిస్తున్నారు.

# ఘనంగా ఒసి మూవీ ట్రైలర్ లాంచ్




కౌండిన్య ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బివిఎస్ నిర్మాతగా విష్ణు బొంపెల్లి దర్శకత్వంలో హరీష్ బొంపెల్లి, మాన్య సలాడి ప్రధాన పత్రలో తెరకెక్కుతున్న చిత్రం ఒసి. ఈ రోజు ఘనంగా ఒసి థియేట్రిక్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి నటుడు మురళీమోహన్, కామారెడ్డి ఎమ్మెల్యే కాటెపల్లి వెంకట రమణారెడ్డి, మాజీ డిసిసి సుకరర సత్యనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈచిత్రం జూన్ 7న విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ డబ్బులున్నంత మాత్రాన హీరో అవలేదు. దానికి ఎంతో శ్రమ పట్టుదలతో పాటు అదృష్టం కూడా ఉండాలి అన్నారు. ఈ సందర్భంగా సినిమా దర్శక, నిర్మాలతలో పాలటు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటపల్లి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ చిత్ర పరిశ్రమలో విజయం సాధించాలంటే మామూలు విషయం కాదని, ఎంతో ట్యాలెంట్, ఓపిక ఉండాలని ఆ రెండూ ఈ ఇద్దరి అన్నదమ్ములకు ఉందని డైరెక్టర్, హీరోలు ఉద్దేశించా అభినందించారు. ట్రైలర్ బాగుందని, కచ్చితంగా ప్రేక్షకులను అలరిస్తుందని అన్నారు. మాజీ డిసిపి సుంకర సత్యనారాయణ మాట్లాడుతూ ఒసి చాలాద ఇంట్రెస్టింగ్ సబ్జెక్ట్‌లా ఉందని ట్రైలర్ చూస్తే అర్థం అవుతుందని ఒసి సినిమా కచ్చితంగా ప్రేక్షకులకు నచ్చుతుందని తెలపిఆరు. హీరోయిన్ మాన్య సలాడి మాట్లాడుతూ ఈ చిత్రంలో తాను బాలారాణి క్యారెక్టర్ చేస్తున్నట్లు ఆపాత్ర కచ్చితంగా ప్రేక్షకులకు గుర్తుండిపోతుందని అన్నారు. చిత్ర దర్శకుడు విష్ణ బొంపెల్లి మాట్లాడుతూ కేవలం పాషన్‌తో చేస్తున్న జాబ్ వదిలేని ఇండస్ట్రీకి వచ్చినట్లు తెలిపారు. చాలా కష్టలు దాటుకంఒని 7న సినిమాను విడుదల చేయగలుగుతున్నామని తెలిపారు. ఈ సినిమా కచ్చితంగా అందరిని అలరిస్తుందని తెలిపారు. చిత్ర హీరో హరీష్ బొంపెల్లి మాట్లాడుతూ ఈ చిత్రంకోసం ఎన్నో కష్టాలు పడ్డామని చెప్పారు. ఎన్నో అవమానాలు పడ్డామని కానీ అన్ని అవమానాలను మరిచిపోయేలా డిస్ట్రిబ్యూటర్ ప్రశాంత్ గౌడ్ తమకు అండగా నిలబడినట్లు హరిష్ బొంపెల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాస్ట్ అండ్ క్రూతోపాటు యువ హీరో శ్రీరామ్ నిమ్మల, అదిరే అభి తదితరులు పాల్గొన్నారు.

# సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకోబోతున్న విల్లా 369



విజయ్, శీతల్ భట్ జంటగా, విగన్ క్రియేషన్ సమర్పణలో, విద్యా గణేష్ నిర్మించిన చిత్రం 'విల్లా 369', సురేష్ ప్రభు దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రానికి లైన్ ప్రొడ్యూసర్ శీలం ప్రణయ్ కె.రెడ్డి. అండ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ చిత్రం శ్రీను, ఏం లక్ష్మణ్‌బాబు, దర్శకుడి మాటల్లో 'విల్లా 369' షూటింగ్ విజయవంతంగా పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులన్నీ పూర్తిచేసుకుంది. ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని డైరెక్టర్ తేజ విడుదల చేయగా ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ పూర్తి చేసుకుని సెన్సార్‌కి వెళ్తున్నట్టుగా తెలుస్తోంది. ఆ విల్లాలో ఏం జరిగింది అనే థ్రిల్లింగ్ కాన్సెప్ట్‌తో ఈ సినిమా మన ముందుకు రాబోతోంది. అతి త్వరలో ఈ సినిమాకు సంబంధించిన టీజర్, ట్రైలర్, రిలీజ్ డేట్ ఆప్టేట్స్ ముందుకు రానుంది.

# 'మనమే' మ్యూజికల్ బ్లాక్‌బస్టర్

## - హీరో శర్వానంద్



గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ లాంచ్ చేసిన శర్వానంద్, శ్రీరామ్ ఆదిత్య, టిజి విశ్వప్రసాద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, రామ్సే స్టూడియోస్ 'మనమే' హైలీ ఎంటర్‌టైనింగ్ ట్రైలర్. డైనమిక్ హీరో శర్వానంద్ హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మనమే' ఈ నెల 7న థియేటర్స్‌లోకి వస్తోంది. ఆదివారం ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ లాంచ్ చేశారు. శర్వానంద్ తన చార్మ్, స్క్రీన్ ప్రెజెన్స్, చరిష్మాతో మెస్మరైజ్ చేశాడు. అతని కామిక్ టైమింగ్ అద్భుతంగా ఉంది. కృతిశెట్టి చాలా స్ట్రిక్ట్. కేరింగ్‌గా ఉండే క్యారెక్టర్‌లో ఆకట్టుకున్నారు. విక్రమ్ ఆదిత్య క్యూట్‌గా ఉన్నాడు. ట్రైలర్ సచిన్ ఖేడేకర్, వెన్నెల కిషోర్, సీరత్ కపూర్, రాహుల్ రామకృష్ణ, అయేషాఖాన్ మొదలైన ఇతర ప్రముఖ నటీనటులను కూడా పరిచయం చేసింది. వివేక్ కూచిబొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తుండగా, కృతి ప్రసాద్, ఫణి వర్మ ఎగ్జిక్యూటివ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. హీరో శర్వానంద్ మాట్లాడుతూ.. స్వామీ శరణం, ఈసారి కుమ్మేశాం. బ్లాక్‌బస్టర్ గ్యారంటీ.'మనమే' మ్యూజికల్ బ్లాక్‌బస్టర్ సినిమా. జూన్ 7న సెలెబ్రెట్ చేసుకుందాం. శతమానం భవతి కంటే డబుల్ హిట్ కావాలని కోరుకుంటున్నాని అన్నారు.డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య మాట్లాడుతూ.. ట్రైలర్‌లో మీరు చూసింది కొంచమే. సినిమాలో చాలా ఉంది. థియేట్రికల్‌గా మోస్ట్‌బ్యూటిఫుల్ ఎక్స్‌పీరియన్స్ అవుతుంది. హీరోయిన్ కృతిశెట్టి మాట్లాడుతూ.. అందరికీ థాంక్ యూ సో మచ్. ట్రైలర్ కంటే ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుంది. త్రీ జనరేషన్స్ ఈ సినిమాతో కనెక్ట్ అవుతారన్నారు.

# ఆకట్టుకుంటోన్న 'యావరేజ్ స్టూడెంట్ నాని' మోషన్ పోస్టర్



ప్రస్తుతం దర్శకులు హీరోలుగా, హీరోలు దర్శకులుగా మారి సినిమాలు చేస్తూ సక్సెస్‌లు కొడుతున్నారు. మెరిసే మెరిసే చిత్రంతో కొత్తూరి దర్శకుడిగా విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు దర్శకుడు హీరోగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. 'యావరేజ్ స్టూడెంట్ నాని' అనే చిత్రంతో హీరోగా, దర్శకుడిగా, నిర్మాతగానూ పవన్ కుమార్ ప్రేక్షకుల మందుకు రాబోతున్నారు. శ్రీ నీలకంఠ మహదేవ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై పవన్‌కుమార్ కొత్తూరి ఈ చిత్రాన్ని నిర్మించారు. యూత్‌ఫుల్ లవ్, యాక్షన్,ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌గా రాబోతున్న ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్ ఇదివరకే రిలీజై అందరినీ ఆకట్టుకుంది. ఇదొక యూత్‌ఫుల్, ఫీల్ గుడ్ లవ్‌స్టోరీ అని అందరికి అర్థమవుతోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. శక్తి శ్రీ గోపాలన్ పాడినపాట బ్యాక్‌గ్రౌండ్‌లో వినిపిస్తుంటే.. హీరో హీరోయిన్ల జోడి ఎంతో చూడముచ్చటగా కనిపిస్తోంది. ఈ సినిమాలో సాహిబా భాసిన్, స్నేహమాల్వియ, వివియాసంత్‌లు హీరోయిన్లుగా నటించారు.

# జాబిల్లికి ఆవలివైపు చాంగే-6 ల్యాండింగ్

## చంద్రునిపై ప్రయోగాల్లో చైనా ముందంజ



**బీజింగ్, జూన్ 2:** ఖగోళ పరిశోధనల్లో రాటుదేలిన డ్రాగన్ దేశం తాను ప్రవేశపెట్టిన లూనార్ ల్యాండర్ చాంగే-6 జాబిల్లి ఆవలివైపు విజయవంతంగా ల్యాండ్ అయింది. ఈ విషయాన్ని చైనా నేషనల్‌స్పేస్ అడ్మినిస్ట్రేషన్ ప్రకటించింది. బీజింగ్ కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం అయిట్కిన్ బేసిన్‌పేరిట ఉన్న ప్రదేశంలో సురక్షితంగా ఉపరితాలాన్ని తాకినట్లు వెల్లడించింది. చైనా అంతరిక్షప్రయోగాల్లో ఇదొక కీలకముందడుగు. ఇప్పటివరకూ ప్రయోగించిన వాటిల్లోకల్లా ఇదే అత్యాధునికమైనది. అక్కడి నమూనాలను సేకరించిన తర్వాత ఇది తిరిగి భూమికి బయలుదేరనుంది. గతంలో 2019లో కూడా చైనా చాంగే-4ను చంద్రుడి ఆవలివైపునకు ప్రయోగించింది. తాజాగా పంపిన ఈ మిషన్‌లో ఆర్బిటర్, ల్యాండర్, అసెండర్ రీఎంట్రీ మాడ్యూల్ అనే నాలుగు రకాల పరికరాలను అమర్చారు. గతనెల 3వ తేదీ చాంగే-6 నింగికెగిరి సుమారు 53 రోజులపాటుప్రయాణించి జాబిల్లిని చేరింది. అక్కడ రోబోల సాయంతో తవ్వకాలు జరిపి రెండుకిలోల మట్టిని ఇది భూమిపైకి తీసుకురానుంది. ఇందుకోసం సుమారు 14 గంటల సమయం పడుతుంది. ఆ తర్వాత అసెండర్ మాడ్యూల్ చందమామ ఉపరితలం పైనుంచి దూసుకువెళుతుంది. చంద్రుడి కక్ష్యలోని ఆర్బిటర్‌తో అనుసంధానం అవుతుంది. తర్వాత ఈ శాంపిళ్లు ఆర్బిటర్‌లోని రీఎంట్రీ మాడ్యూల్ లోకి చేరిపోతాయి. ఆర్బిటర్ భూమి దిశగా పయనాన్ని ఆరంభిస్తుంది. పుడమికి చేరువయ్యాక రీ ఎంట్రీ మాడ్యూల్ ఆర్బిటర్ నుంచి విడిపోతుంది. భూవాతావరణంలోకి ప్రవేశిస్తుంది. చైనాలోని ఇన్నర్ మంగోలియా అటానమస్ ప్రాంతంలో రీ ఎంట్రీ మాడ్యూల్ దిగుతుంది. చాంగే-6తో కమ్యూనికేషన్లు సాగించడానికి ప్రత్యేక ఉపగ్రహాన్ని చంద్రుడి కక్ష్యలోకి చైనా ఇప్పటికే పంపింది. ఈప్రయోగం విజయవంతం అయి 2030న అక్కడికి వ్యోమగాములను పంపేందుకు కసరత్తులు ముమ్మరం చేసింది. చంద్రుడికి సంబంధించినంతవరకూ ఎప్పుడూ కనిపించే ఈవలిభాగం నుంచి చైనా ఇప్పటికే నమూనాలను సేకరించి భూమికి తీసుకొచ్చింది. ఆవలి భాగంనుంచి వీటిని తీసుకురావడం సంక్లిష్టమైన ప్రక్రియ. ఉపరితలం ఎగుడుదిగుడుగా ఉంటుంది. తాజా యాత్ర ద్వారా అక్కడి వాతావరణంతో పాటు శిలలు, ధూళిలోని పదార్థాల గురించి కొత్త విషయాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు. చంద్రుడి రెండుప్రాంతాలు పూర్తిగా భిన్నమని రిమోట్‌సెన్సింగ్ పరిశీలనలో వెల్లడయింది. ఈవలిభాగం ఒకింత చదునుగా ఉంటుంది. ఆవలివైపు అంతరిక్ష శిలలు ఢీకొనడంవల్ల ఏర్పడిన బిలాలతో నిండిపోయి ఉంటుంది. చంద్రుడి ఉపరితల మందం కూడా రెండు భాగాల్లో భిన్న రీతుల్లో ఉందని ఇప్పటికే డ్రాగన్ స్పష్టం చేసింది.

# ఐస్‌ల్యాండ్‌కు రెండో మహిళా అధ్యక్షురాలుగా టోమాస్ డోట్టిర్ ఎన్నిక



**రేక్జావిక్(ఐస్‌ల్యాండ్), జూన్ 2:** వ్యాపారవేత్త, ఇన్వెస్టర్‌గా కొనసాగుతున్న హల్లా టోమాస్‌డోట్టిర్ ఐస్‌ల్యాండ్ కొత్త ప్రధానిగా విజయం సాధించారు. టోమాస్‌డోట్టిర్‌కు 34.6శాతం ఓట్లు లభించాయి. నార్డిక్ దేశంలో రెండో మహిళా అధ్యక్షురాలిగా ఇపుడు హల్లా టోమాస్డోట్టిర్ కసరత్తులుచేయనున్నారు. విచిత్రం ఏమిటంటే ఈసారి ఎన్నికల్లో టాప్ మూడుస్థానాల్లోకూడా మహిళలే నిలిచారు. 55 ఏళ్ల టోమాస్‌డోట్టిర్ 34.3శాతం ఓట్లతో అంతరికంటే ఎక్కువ ఓట్లు సాధించిన వనితగా నిలిచారు. మాజీ ప్రధాని కాట్రిన్ జాకోబ్స్‌డోట్టిర్‌ను సైతం ఆమె పోలింగ్‌లో వెనక్కి నెట్టేసారు. కాట్రిన్‌కు 25.2 శాతం ఓట్లు రాగా హల్లా హ్రాండ్ లోగాడోట్టిర్‌కు 15.5శాతం ఓట్లు వచ్చినట్లు ఆదేశ ప్రధాన టీవి ప్రకటించింది. ప్రస్తుతం టోమాస్‌డోట్టిర్ బిటీమ్‌కు చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా ఉంటూనే శెలవులో వచ్చి పోటీచేసారు. యుకె బిజినెస్ దిగ్గజం రిచర్డ్ బ్రాన్సన్ లాభాపేక్షలేని సంస్థగా స్థాపించారు. రాజ్యాంగానికి గ్యారంటార్‌గాను, జాతీయ సమైక్యతకు ప్రతినిధిగాను నిలుస్తారు. పురుషుడు అయినా మహిళానేత అయినాసరే వీటో అధికారాలు ఉంటాయి. ఒకచట్టాన్ని కాదనాలన్నా లేదా రిఫరెండమ్‌కు పంపాలన్నా కూడా అధ్యక్షుడికి అధికారాలుంటాయి. ఇప్పటివరకూ అధ్యక్షుడుగా ఉన్న గుడ్నిటిహెచ్ జోనాస్సెన్‌స్థానంలో ఆమె పదవులు చేపడతారు. ఇప్పటికే ఆయన రెండుపర్యాయాలు అధ్యక్షుడుగా కొనసాగారు. మరోసారి పోటీకి ఆయన ఆసక్తిచూపించక పోవడంతో ఎన్నికల్లో కూడా పోటీచేయలేదు. కొత్త అధ్యక్షురాలు టోమాస్డోట్టిర్ ఆగస్టు ఒకటవ తేదీ బాధ్యతలు స్వీకరిస్తారు. నార్డిక్ ద్వీపకల్ప దేశంగా ఉత్తర అట్లాంటిక్ సముద్ర భాగంలో ఉన్న ఈ చిన్న దేశంలో మహిళలను అత్యున్నత స్థాయి పదవులుకు సైతం ఎన్నుకునే సాంప్రదాయం ఉంది. 1980 ప్రాంతాల్లో ఐస్‌ల్యాండ్‌కు విగ్డిస్ ఫిన్‌బోగాడోట్టిర్ మొదటి మహిళా అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. ప్రధాని పదవిలో కూడా ఇద్దరు మహిళలు కొనసాగారు. 2009 నుంచి 2013 వరకూ జోన్నా సిగుర్డార్‌డోట్టిర్ ప్రధానిగా కొనసాగారు. 2017లో జాకోబ్స్ డోట్టిర్ మహిళా ప్రధానిగా వచ్చారు. అయితే ఆమె ఏప్రిల్‌లో రాజీనామాచేసి అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి సిద్ధం అయ్యారు. 3.80 లక్షలమంది మాత్రమే జనాభా ఉన్న ఈ చిన్నదేశంలో ఏ వ్యక్తి అయినా సరే 1500 సంతకాలు సేకరిస్తే అధ్యక్షపదవికి, ప్రధాని పదవి వంటి వాటికి పోటీచేసే వీలుంది. ఇక అధ్యక్ష ఎన్నికల్లో ఫ్రంట్ రన్నర్లు కాగా మొత్తం 13 మందిలో రాజకీయ శాస్త్రం ప్రొఫెసర్, కమెడియన్, ఆర్కిటిక్, ఎనర్జీ స్కాలర్ వంటి వారున్నారు.



## మరణవాంగ్మూలాన్ని విశ్వసిస్తే శిక్ష వేయొచ్చు

### సుప్రీం కోర్టు సమర్థన

**న్యూఢిల్లీ, జూన్ 2:** ఒక వ్యక్తి ఇచ్చిన మరణ వాంగ్మూలం నిజమైనదని కోర్టు విశ్వసిస్తే నిందితుడికి శిక్షవేయడానికి అదొక్కటే చాలని దానికి వేరెవరి ధృవీకరణ అక్కర్లేదని సుప్రీంకోర్టు మే 15వ తేదీ స్పష్టం చేసింది. 22 ఏళ్లక్రితం మహారాష్ట్రలోని బీడ్‌జిల్లాలో ఒక మహిళా కానిస్టేబుల్‌ను హతమార్చిన ఆమె భర్తకు దిగువకోర్టు విధించిన యావజ్జీవఖైదును సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. హంతకుడయిన భర్త మాజీ సైనికోద్యోగి. హతురాలిని భర్త, మరిది ఇతర బంధువులు నిత్యం వేధించేవారని ప్రాసిక్యూషన్ తెలిపింది. ఒకరోజుభర్త, మరిది హతురాలి కాళ్లుచేతులు తువ్వాలుతో కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కారని తర్వాత మరిది కిరోసిన్ సీసా అగ్గిపెట్టె తీసుకురాగా భర్త ఆమెపై కిరోసిన పోసి నిప్పంటించాడని వివరించింది. పూర్తిగా ఒళ్లుకాలిన స్థితిలో ఆమెను ఆసుపత్రిలో చేర్చగా తన భర్తే ఈ ఘాతుకానికి పాల్పడ్డాడంటూ ఆమె తన మరణ వాంగ్మూలంలో పేర్కొంది. దాని ఆధారంగా 2008లో దిగువకోర్టు భర్తకు యావజ్జీవ కారాగారశిక్ష 25వేల రూపాయలు జరిమానా విధించింది. ఆ తీర్పును తర్వాత బాంబే హైకోర్టు నిర్ధారించింది. నిందితుడు సుప్రీం కోర్టును ఆశ్రయించగా ఆతడు ఇప్పటికే తొమ్మిదేళ్ల జైలుశిక్ష అనుభవించి ఉన్నందున 2016లో బెయిల్ ఇచ్చింది. ఈ నెల 15న అతడిని రెండు వారాల్లో దిగువ కోర్టులో హాజరై శిక్షా కాలాన్ని పూర్తి చేయాలని సుప్రీం ఆదేశించింది.

## విమానాశ్రయంలో కస్టమ్స్ స్పెషల్ డ్రైవ్..

# రూ. 6.75 కోట్ల విలువైన బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులు స్వాధీనం



**ముంబై, జూన్ 2:** విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రూ. 6.75 కోట్ల విలువైన బంగారం, ఎలక్ట్రానిక్స్ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అలాగే రూ. 88 లక్షల విలువైన విదేశీ కరెన్సీని పట్టుకున్నారు. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఈ సంఘటన జరిగింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రమంలో మే 27 నుంచి మే 30 వరకు నాలుగు రోజులపాటు స్పెషల్ డ్రైవ్‌ను కస్టమ్స్ అధికారులు నిర్వహించారు. స్మగ్లింగ్‌కు సంబంధించి 20 కేసులు నమోదు చేశారు. పలువురు వ్యక్తులను అరెస్టు చేశారు. కాగా, షార్జా, మస్కట్ నుంచి ముంబైకి విమానంలో ప్రయాణించిన ఇద్దరు విదేశీయులు బంగారం పౌడర్ కలిగి ఉన్నట్లు కస్టమ్స్ అధికారులు గుర్తించారు. ప్రార్థన చేసే చాపల్లోని రబ్బరు షీట్ల మధ్య దాచిన గోల్డ్ డస్ట్‌ను స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు బ్యాంకాక్ వెళుతున్న భారతీయుడు రెండు షాంపూ బాటిళ్లలో దాచిన రూ. 88.6 లక్షల విలువైన విదేశీ కరెన్సీతో ముంబై విమానాశ్రయంలో పట్టుబడ్డాడు. అలాగే దుబాయ్ నుంచి ప్రయాణించిన భారత పౌరుడు శానిటరీ ప్యాడ్‌లో దాచిన బంగారం పౌడర్‌ను కస్టమ్స్ అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కాగా, కొలంబో, దుబాయ్ నుంచి ముంబైకి ప్రయాణించిన ఐదుగురు విదేశీయులు తమ లోదుస్తుల్లో దాచిన బంగారాన్ని కస్టమ్స్ అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అలాగే దుబాయ్, మస్కట్, జెడ్డా నుంచి ప్రయాణించిన 11 మంది భారతీయులు దాచిన బంగారం, మొబైల్ ఫోన్స్‌ను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# బుల్లితెరపై మాలాలా ప్రత్యక్షం



**న్యూయార్క్, జూన్ 2:** పాకిస్థాన్‌లో బాలికల విద్యకోసం పోరాడుతున్న నోబెల్ బహుమతి గ్రహీత మలాలా యూసఫ్‌జాయ్ వెండితెరపై మెరిసింది. బ్రిటిష్‌షో వి ఆర్ లేడీ పార్ట్స్ రెండో సీజన్‌లో అతిథి పాత్రలో తెరపై అలరించింది. ఆమెకు సంబంధించిన ఫస్ట్‌లుక్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. టివి సిరీస్‌లో మలాలా నటించిన టివిషో సీజన్ రెండు అమెరికాలోని ఎన్బీసీ యూనివర్సల్ స్ట్రీమర్ బ్రిటన్‌లోని చానల్4లో ప్రారంభం కానుంది. విడియోలో బ్యాండ్‌లోపాట పాడే ఒ మహిళ కుమార్తె తన గురువుపై గుడ్లు విసురుతుంది. దీంతో ఎందుకలా చేశావని ఆమె తల్లిప్రశ్నించగా మలాలా ఏమి చేస్తుందో అదే చేస్తున్నానంటూ ఆమె బదులిస్తుంది. మలాలా ప్రతిరోజూ బాలికల విద్యకోసం పోరాడుతుంది. ఇలా గుడ్లు విసరదని చెపుతున్న సమయంలో బ్యాండ్ మలాలా మేడ్‌మీ డు ఇట్ పాటను ప్రదర్శిస్తుంది. ఈ పాటలోని ఒక ఫాంటసీ సీక్వెన్స్‌లో మలాలా యూసఫ్‌జాయ్ కౌబాయ్‌టోపీని ధరించి గుర్రపు స్వారీచేస్తూ కనిపిస్తుంది. ప్రస్తుతం ఈ చిత్రం సోషల్ మీడియాలో వైరల్ అయింది.


బ్రిటన్‌లో ప్రత్యేక ఇంటర్వ్యూలో సీక్వెన్స్ గురించి మలాలా మాట్లాడుతూ తాను తెరపై కనిపిస్తానని ఎప్పుడూ అనుకోలేదన్నారు. ఈ రెండునిమిషాల క్లిప్‌కోసం ఎన్ని టేకులు తీసుకున్నానో కూడా నాకు గుర్తు లేదు. ఇందులో నాకు డైలాగులు లేనందున ఎక్కువ కష్టపడాల్సిన అవసరం రాలేదు.

# ఫతేపూర్‌సాహిబ్‌లో రెండు గూడ్స్‌రైళ్లు ఢీ



**అమృత్‌సర్, జూన్ 2:** పంజాబ్‌లోని ఫతేఘర్ సాహిబ్‌లో రైలు ప్రమాదం సంభవించింది. సిర్హింద్ రైల్వేస్టేషన్‌కు కూతవేటు దూరంలోని మాధోపూర్‌చౌకి సమీపంలో ఆదివారం తెల్లజాముజామున జరిగినప్రమాదంలో ముందు రెండు గూడ్స్ రైళ్లు ఢీకొన్నాయి. ఒక గూడ్స్‌రైలుకు చెందిన ఇంజన్ బోల్తాపడి ప్యాసింజర్ రైలును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు లోకో పైలట్లకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితులను యూపిలోని సహా రాన్ పూర్‌కు చెందిన వికాస్‌కుమార్(37), హిమాన్షు కుమార్ (31) గా గుర్తించారు. వారిని 108 అంబులెన్స్‌లో ఫతే ఘర్ సాహిబ్ లోని ఆసుపత్రి కి తరలించారు. వికాస్ కుమార్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆతడిని రాజింద్ర ఆసుపత్రికి తరలించారు. వికాస్‌కు మార్ తలకు బలమైన గాయమైందని డాక్టర్ ఈవెన్‌ప్రీత్‌కౌర్ తెలిపారు. హిమాన్షు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో పెద్దగా ప్రాణనష్టం జరక్కపోవ డంతో రైల్వే అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గూడ్స్ రైళ్లకోసం నిర్మించిన న్యూ సిర్హింద్‌స్టేషన్ సమీపంలోని డిఎఫ్‌సిసి ట్రాక్‌వద్ద ఈ ప్రమాదం జరిగింది. అప్పటికే బొగ్గు లోడుతో కూడిన రెండు గూడ్స్ రైళ్లను నిలిపి ఉంచారు. అయితే ఒక గూడ్స్ రైలుకు చెందిన ఇంజన్ విడిపోయి మరో గూడ్స్‌ను ఢీకొంది. తర్వాత అంబాల నుంచి జమ్ముతావికి వెళుతున్న సమ్మర్‌స్పెషల్ ప్యాసింజర్‌ను ఢీకొంది. దీనితో ఆరైలులోని ప్రయాణీకులు ఆందోళనతో కేకలు వేసారు. వెంటనే రైలు నిలిచిపోవడంతో ఎవరికీ ఎటు వంటి అపాయం కలగలేదు. ఈ ప్రమాదంతో అంబాలానుంచి లూథియానా వైపువెళ్లే రైళ్లరాకపోకలను నిలిపివేసారు. అంబాలా డివిజన్ డిఆర్ఎం, రైల్వే జిఆర్‌పి, ఆర్పీఎఫ్‌సీనియర్ అధికారులు ప్రమాదస్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు.

## తోటి ఖైదీల చేతిలో ముంబయి పేలుళ్ల దోషి హత్య



**ముంబయి, జూన్ 2:** మహారాష్ట్ర రాజధాని ముంబయిలో జరిగిన వరుస బాంబు పేలుళ్ల కేసు దోషిని ఖైదీలు జైలులో హత్యచేసారు. ఒక ఇనుపపైపుతో ఆతడి తలపై కొట్టి చంపారు. కొల్హాపూర్‌లోని కొలాబా సెంట్రల్ జైలులో ఈసంఘటన జరిగింది. 1993 మార్చి 12న ముంబయిలో జరిగిన వరుస బాంబు పేలుళ్లలో 257 మంది మరణించగా వెయ్యిమందికిపైగా గాయపడ్డారు. ఈ కేసులో దోషి అయిన 59 ఏళ్ల మున్నా అలియాస్ మహ్మద్ ఆలీఖాన్‌అలియాస్ మనోజ్‌కుమార్‌భవర్‌లాల్ గుప్తా జైలులో జీవితఖైదు అనుభవిస్తున్నారు. ఆదివారం జైలులోని బాత్‌రూమ్‌ప్రాంతంలో స్నానం చేయడంపై ఆలీఖాన్ ఇతరఖైదీలమధ్య వాగ్వాదంజరిగింది. దీనితో కొంతమంది ఖైదీలు డ్రైనేజికి చెందిన ఇనుప పైప్‌తో ఆతడి తలపై కొట్టారని జైలు అదికారులు తెలిపారు. తలపగిలి తీవ్రంగా గాయపడిన ఖాన్‌ను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు ధృవీకరించారని జైలు అదికారులు తెలిపారు. మరోవైపు జైలులో దాడిచేసి మహ్మద్ అలీఖాన్ ను హత్య చేసిన నిందితులను ప్రతీక్ అలియాస్ పిల్యా సురేష్‌పాటిల్, దీపక్ నేతాజీ ఖోట్, సందీప్ శంకర్‌చవాన్, రీతురాజ్ వినాయక్ ఇనామ్‌దార్, సౌరభ్ వికాస్‌లుగా గుర్తించామని కొల్హాపూర్ పోలీసులు తెలిపారు. ఈ ఐదుగురిపై హత్యకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎగ్జిట్‌పోల్‌లో దిగ్విజయ్‌కు ప్రతికూలం..



**భోపాల్, జూన్ 2:** లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన ఎగ్జిట్‌పోల్స్ పలువురు సీనియర్ నాయకుల అంచనాలను తల్లకిందులు చేస్తున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జాతీయ ప్రధానకార్యదర్శి మాజీ సీఎం దిగ్విజయ్‌సింగ్ తనకు ఇవే చివరి ఎన్నికలంటూ మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గడ్‌లోక్‌సభ స్థానం నుంచి పోటీకి దిగారు. భవిష్యత్తులో తాను పోటీచేయబోనని యువతకు రాజకీయాల్లో అవకాశం కల్పిస్తానని రాజ్‌నాథ్ తెలిపారు. పీపుల్స్ ఇన్‌సైట్, పోల్‌స్ట్రాట్ సంయుక్తంగా నిర్వహించిన ఎగ్జిట్‌పోల్ డేటా దిగ్విజయ్‌సింగ్‌కు చేదు అనుభవం ఎదురు కానున్నదని చెపుతున్నాయి. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు ఒక్కసీటు కూడా రాదని పీపుల్స్ ఇన్‌సైట్, పోల్‌స్ట్రాట్ ఎగ్జిట్‌పోల్స్ సంస్థలు స్పష్టంచేసాయి. మధ్యప్రదేశ్‌లో 2019లో కాంగ్రెస్‌కు ఒక్కసీటు మాత్రమే వచ్చిందని, రాజ్‌గడ్‌సీటు బిజెపి ఖాతాలో పడింది. ఎగ్జిట్ పోల్స్‌ప్రకారం ఈసారి కూడా ఈసీటు బిజెపి పరం అవుతుందని అంచనావేసాయి. దిగ్విజయ్ సింగ్‌పై బిజెపి రోడ్మల్ నాగర్‌ను పోటీకి దించింది. 2014, 2019లలో రాజ్‌గడ్ లోక్‌సభ ఎన్నికల్లో రోడ్మల్ విజయం సాధించారు. ఎగ్జిట్‌పోల్ ఫలితాలు ఈసారి కూడా రోడ్మల్‌కే విజయ సంకేతాలు చూపిస్తున్నాయి.

# 'పోల్' పదనిసలు



ఆదివారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ప్రదర్శన జరిపిన ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్ తదితరులు

## లోక్‌సభ ఎన్నికల విధుల్లో 33 మంది సిబ్బంది మృతి



**న్యూఢిల్లీ, జూన్ 2:** దేశవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. ఎండల వేడిమిని తట్టుకోలేక చాలామంది ప్రాణాలు కోల్పోతున్న పరిస్థితులు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల విధుల్లో పాల్గొన్న 33 మంది సిబ్బంది శనివారం ఎండల కారణంగా మృతి చెందారు. వీరిలో హోంగార్డులు, శానిటేషన్ సిబ్బంది ఉన్నారు. సార్వత్రిక ఎన్నికల తుది దశ పోలింగ్ శనివారంతో ముగిసింది. ఏడో విడత పోలింగ్‌లో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని 13 నియోజకవర్గాలకు శనివారం ఎన్నికలు జరిగాయి. అత్యధిక వేడి కారణంగా 33 మంది ఎన్నికల సిబ్బంది మరణించారని ఉత్తరప్రదేశ్ చీఫ్ ఎలక్టోలర్ ఆఫీసర్ నవదీప్ రిన్వా తెలిపారు. బల్లియా లోక్‌సభ నియోజకవర్గంలోని సికందర్‌పూర్ ప్రాంతంలోని ఓ బూత్‌లో ఓటరు కూడా మృతి చెందాడని తెలిపారు. పోలింగ్ బూత్ వద్ద నిలబడి ఉన్న ఓటరు రామ్‌బదన్ చౌహాన్ స్పృహతప్పి పడిపోయాడని వెంటనే ఆరోగ్య కేంద్రానికి తరలించగా అప్పటికే ఆయన చనిపోయినట్లు వైద్యులు తెలిపారన్నారు. వివిధ నియోజకవర్గాల్లో పోలింగ్ సిబ్బంది మృతి చెందడంపై సమగ్ర నివేదిక సమర్పించాలని అన్నిజిల్లాల కలెక్టర్లను సిఇఒ రిన్వా ఆదేశించారు.

**మృతుల కుటుంబసభ్యులకు పరిహారం:** ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు విధినిర్వహణలో మృతి చెందిన ఎన్నికల సిబ్బంది కుటుంబ సభ్యులకు రూ. 15 లక్షల పరిహారం అందజేస్తామని ఉత్తరప్రదేశ్ చీఫ్ ఎలక్టోలర్ ఆఫీసర్ నవదీప్ రిన్వా తెలిపారు.

## ఎగ్జిట్‌పోల్స్ కాదు మోడీ మీడియా పోల్స్

### రాహుల్ సెటైర్లు



**న్యూఢిల్లీ, జూన్ 2:** కేంద్రంలో బిజెపి రికార్డు స్థాయిలో మూడోసారి గెలుస్తుందని ఎగ్జిట్ పోల్స్ అంచనావేయడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించారు. ఇవి ఎగ్జిట్ పోల్స్ కావని మోడీ మీడియా పోల్స్ అని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత పార్టీ కార్యాచరణ ఎలా ఉండాలనే దానిపై చర్చించడానికి ఇండియా కూటమి నేతలు శనివారం సమావేశం అయ్యారు. ఈభేటీ అనంతరం రాహుల్‌గాంధీ మీడియాతోమాట్లాడారు. ఎన్నికల్లోప్రతిపక్ష ఇండియా కూటమి 295 సీట్లు సాధిస్తుందని ధీమా వ్యక్తంచేసారు. కానీ శనివారం విడుదలయిన వివిధ సంస్థల ఎగ్జిట్‌పోల్స్ కేంద్రంలో ఎన్డీయే కూటమి తిరిగి అధికారంలోకి వస్తుందని వెల్లడించాయి. ఇండియా కూటమి ప్రతిపక్ష హోదాతోనే సరిపెట్టుకోవాల్సి వస్తుందని చెప్పాయి.

## కాంగ్రెస్‌నేత జైరామ్‌రమేష్‌కు ఎన్నికల సంఘం తాఖీదు




**న్యూఢిల్లీ, జూన్ 2:** సార్వత్రిక ఎన్నికలకు ఓట్లలెక్కింపు ఈనెల 4వ తేదీ జరగనుండగా 150 మంది జిల్లా మేజిస్ట్రేట్లు కలెక్టర్లతో హోంమంత్రి అమిత్‌షా ఫోన్‌లో మాట్లాడారంటూ కాంగ్రెస్ అధికారప్రతినిది జైరామ్ రమేష్ చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ సీరియస్ అయింది. ఇందుకు సంబంధించిన వాస్తవ సమాచారాన్ని తమకు అందచేయాలని జైరామ్ రమేష్‌ను కోరింది. ఎన్నికల సంఘం ఆయనకు ఒక లేఖను పంపించింది. ఓట్ల లెక్కింపు అనేది ప్రతి రిటర్నింగ్ అధికారి పవిత్రబాధ్యత. బాధ్యతకలిగిన అనుభవజ్ఞుడైన సీనియర్‌నేత చేసిన వ్యాఖ్యలు అనుమానాలు లేవనెత్తేలా ఉన్నాయి. విస్తృత ప్రజాప్రయోజనాల రీత్యా దీన్ని ఈసీ తక్షణమే పరిష్కరించాలి. డిఎంలపై ఎలాంటి ప్రభావం పడినట్లు మా వద్ద సమాచారం లేనప్పటికీ రమేష్ అంత బలంగా ఆరోపణలుచేసినందున ఆ వివరాలు అందించాల్సిందిగా ఈసీ కోరుతోందని రమేష్‌కు రాసిన లేఖలో స్పష్టంచేసింది. నిజానికి జైరామ్‌రమేష్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇప్పటివరకూ 150 మంది డిఎంలు కలెక్టర్లతో మాట్లాడారని బిజెపి ఎంత నిరాశానిస్పృహల్లో ఉందో దీనిని బట్టే తెలుస్తోందని జైరామ్‌రమేష్ అన్నారు. ఈనెల 4న ప్రజల మనోభీష్టం వెల్లడి కానుందని, మోడీ, షా, బిజెపికి ఉద్వాసన, ఇండియా జనబంధన్ విజయం సాధిస్తుందని అన్నారు. అధికారులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకూడదని, రాజ్యాంగాన్ని తప్పనిసరిగా పరిరక్షించాల్సి ఉంటుందని పోస్టుచేసారు.

# మూడోసారి మోడీ ప్రధాని అయితే గుండు గీయించుకుంటా..

### ఢిల్లీ ఆప్ అభ్యర్థి సోమ్‌నాథ్ భర్తీ

**న్యూఢిల్లీ, జూన్ 2:** సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి గెలుస్తుంది, బిజెపి సార్థ్యంలోని ఎన్డీయే గెలవబోదని ఆమ్ ఆద్మీపార్టీ సీనియర్ నాయకుడు ఇండియా కూటమి అభ్యర్థి సోమనాథ్ భర్తీ అన్నారు. ఎగ్జిట్ పోల్స్‌పై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. నరేంద్రమోడీమూడోసారి ప్రధానమంత్రి అయితే తాను గుండు గీయించుకుంటానని అన్నారు. తన సోషల్‌మీడియా ఖాతాలో ఈ వ్యాఖ్యలు పోస్టుచేసారు. నామాటలు గుర్తుపెట్టు కోండి. మోడీ మూడోసారి ప్రధాని అయితే నేను గుండు గీయించుకుంటాను అని అన్నారు. ఎగ్జిట్‌పోల్స్ తప్పు అని నాల్గవ తేదీ రుజువు అవుతుందని, మోడీ తిరిగిప్రధాని కాలేరని, ఢిల్లీలోని మొత్తం ఏడుస్థానాలు ఇండియా కూటమి గెలుస్తుందని ఆయన అన్నారు. ఎగ్జిట్‌పోల్స్‌కు మోడీభయం ఉంది అందుకే ఆయన ఓడిపోతారనిచెప్పలేదు. ఓటర్లు బిజెపికి వ్యతిరేకంగా భారీ ఎత్తున ఓట్లువేసారని ఆయన అన్నారు. మరొక ఆప్‌నేత సంజయ్‌సింగ్ కూడా ఎగ్జిట్‌పోల్స్‌పై ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేసారు. ఎగ్జిట్ పోల్స్‌లో అవకతవకలు జరిగాయని అసలు ఓటురు సెంటిమెంట్‌ను ప్రతిబింబించేలా లేవని విమర్శించారు. ఈ ఎగ్జిట్‌పోల్‌ను బిజెపి కార్యాలయంలో సిద్ధంచేసారని ఛలోక్తులు వేసారు. తమిళనాడులో బిజెపికి 34శాతం ఓట్లు వస్తాయంటే ఎవరైనా నమ్ముతారా అన్ని ప్రశ్నించారు. పంజాబ్‌లో ఆప్‌కి ఒక్కసీటురాదంటే ఎవరునమ్ముతారని అన్నారు. ఇండియా కూటమినేతలు పంచుకున్న జనతాకా ఎగ్జిట్‌పోల్ ప్రకారం తమ కూటమికి 295కి పైగా స్థానాలు వస్తాయని సంజయ్ సింగ్ అన్నారు.



ఆదివారం అసోంలో వరదముంపు తీవ్రస్థాయికి చేరిన దృశ్యం

# కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

## కౌంటింగ్ విధి విధానాలుపై అవగాహన కల్పించిన కలెక్టర్ మాధవి లత

**కోరుకొండ జూన్ 2( ప్రభాతవార్త)**
కౌంటింగ్ సిబ్బంది విధులు నిర్వహించే క్రమంలో చక్కటి పనితీరు కనపర్చాలని , సమన్వయం చేసుకోవడం కీలకం అని జిల్లా కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి డా కె మాధవీలత పేర్కొన్నారు ఆదివారం స్థానిక నన్నయ్య యూనివర్సిటీ లో కౌంటింగ్ సిబ్బంది క్షేత్ర స్థాయి శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీ లత మాట్లాడుతూ, జూన్ 4 వ తేదీ మంగళవారం కౌంటింగ్ విధుల్లో పాల్గొనే అధికారులను, సిబ్బందిని తొలి ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేశామన్నారు. ఎన్నికల పరిశీలకులు సమక్షంలో రెండవ ర్యాండమైజేషన్ చేసి, నియోజక వర్గాల వారీగా కేటాయించినట్లు తెలిపారు. కౌంటింగ్ రోజున ఈ వి ఎమ్ యూనిట్స్ ద్వారా పోలైనా ఓట్లు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా పోలైన ఓట్లు లెక్కింపు కోసం శిక్షణ కార్యక్రమం ద్వారా అవగాహన



కల్పించడం జరిగిందన్నారు. వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకునే క్రమంలో కౌంటింగ్ ప్రక్రియపై నేడు శిక్షణ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. జూన్ 4 వ తేదీ ఉదయం 5 గంటలు తదుపరి నియోజక వర్గం లో నిర్దేశించిన కౌంటింగ్ టేబుల్స్ కి అధికారులని సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా బృందాలుగా సాంకేతిక పరమైన విధానంలో ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. కౌంటింగ్ సందర్భంలో మీ మీ బాధ్యతలు నిర్వర్తించడం పైనే దృష్టి పెట్టాలని, తద్వారా త్వరితగతిన అనుకున్న సమయం లోగా కౌంటింగ్ పూర్తి చెయ్యడం సాధ్యం అవుతుందని మాధవీలత తెలియ చేశారు. కౌంటింగ్ చేసే వారి మధ్య సమన్వయం, పరస్పర అవగాహన కలిగి ఉండడం కీలకం అని స్పష్టం చేశారు. ఏదైన సందేహాలు ఉంటే నివృత్తి చేసేందుకు అందుబాటులో రిటర్నింగ్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారి ఉండడం జరుగుతుందనీ అన్నారు. పార్లమెంటు నియోజక వర్గ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రక్రియ కోసం స్థానిక పరిపాలన భవనం లో 15 టేబుల్స్ ఏర్పాటు చేశామని, మొత్తం పోలైన సుమారు 15300 ఓట్లను కౌంటింగ్ కు ముందుగానే సమానంగా అన్ని టేబుల్స్ లకీ అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జిల్లా రెవిన్యూ అధికారి జి. నరసింహులు, కే ఆర్ సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. కృష్ణ నాయక్, ట్రైనీ డిప్యూటి కలెక్టర్ ఎం భాను ప్రకాష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పదవి విరమణ చేసిన రామకృష్ణకు

# ఘనంగా సత్కారం ..





**ప్రత్తిపాడు జూన్ 2 ప్రభాతవార్త:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్తిపాడు బ్రాంచ్లో హెడ్ మెసెంజర్ గా విధులు నిర్వహిస్తున్న తేజోమూర్తుల రామకృష్ణ ఈరోజు పదవీ విరమణ చేశారు.. స్థానిక లయన్స్ క్లబ్ లో కుటుంబ సభ్యులు, సహ ఉద్యోగులతో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తేజోమూర్తుల రామకృష్ణ, శ్రీమతి మాణిక్యాంబ దంపతులను పూలమాలు వేసి దుస్సాలువాలతో ఘనంగా సత్కరించుకున్నారు. ఈ సమావేశంలో బ్యాంకు సిబ్బంది తోటి ఉద్యోగస్తులందరూ రామకృష్ణ గారి సేవలను కొనియాడుతూ, 29 సంవత్సరాలు నిర్విరామంగా విశిష్ట సేవలు అందించారని కొనియాడారు .ఉద్యోగ విరమణ అనేది ప్రభుత్వ ఉద్యోగులకు తప్పనిసరి అని, ఇంతవరకు విశేష సేవలు అందించినందుకు గాను రామకృష్ణ గారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ఐ.కృష్ణారావు, అకౌంటెంట్ ఎస్.వెంకటరత్నం క్యాష్ ఆఫీసర్ టి.మణికుమార్ జూనియర్ అసిస్టెంట్ టి. కళ్యాణ్ తదితర సిబ్బంది కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

## 4వతేదీ వరకు మద్యం

# విక్రయాలు నిలిపివేత

**అమలాపురం,జూన్2, ప్రభాతవార్త:**
ఈనెల నాలుగో తేదీన సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నేపథ్యం లో శాంతి భద్రతల దృష్ట్యా కోనసీమ జిల్లాలో ఈ నెల మూడో తేదీ నుండి 5 వ తేదీ వరకు డ్రై డే గా ప్రకటించి మద్యం విక్రయాలు నిర్వహించడం లేదని జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా ఆదివారం తెలిపారు. ఈ మేరకు. ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ చట్టం 1968 లోని సెక్షన్ 20 (1) అధికారాల ప్రకారం ఏపీ రాష్ట్ర బ్రూవరీస్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు జిల్లాలోని మద్యం దుకాణాలు రిటైల్ అవుట్ లెట్లు, బార్లు మూసివేయాలని ఆదేశించడం జరిగిందన్నారు.ఆ ప్రకారం కల్లు దుకాణాలు, రిటైల్డ్ అవుట్లెట్లు,రెక్టి ఫైడ్ స్పిరిట్, మిథనాలు వంటి అమ్మకాలను ఈనెల 3 నుండి 5 వరకు నిర్వహించ రాదని ఆయన స్పష్టం చేశారు.ఓట్ల లెక్కింపు నేపథ్యంలో చట్ట విరుద్ధంగా శాంతిభద్రతలకు విఘాత%శీ% కలిగించే హింసాత్మక సంఘటనలకు ఆస్కారం లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రజా సంరక్షణ దృష్ట్యా మద్యం విక్ర యాలపై నిషేధం విధించినట్లు ఆయన స్పష్టం చేశారు.

## 'కెవిపి' కి విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన

# ముంద్రు పెదబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కోరుకొండ జూన్ 2 (ప్రభాతవార్త)**
జాతీయ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ చీఫ్ సెక్రటరీ కెవిపి రామచంద్రరావుకు మధురపూడి విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఆయన హైదరాబాదు నుంచి ఇండిగో విమానంలో రాజమండ్రి విచ్చేశారు. ఆయనతోపాటు రాజమండ్రి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రివర్యులు ఎంఎం పల్లం రాజు లు కూడా ఉన్నారు. వారికి రాజానగరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముంద్రు వెంకట శ్రీనివాస్ (పెదబాబు) సారధ్యంలో ఆ పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో విమానాశ్రయంకి తరలివచ్చి స్వాగతం పలికారు. కాగా రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ కుమార్ కూడా ఎయిర్పోర్టులో కేవీపీని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముంద్రు వెంకట శ్రీనివాస్ (పెదబాబు) కేవీపీని, గిడుగును సాలువలు కప్పి పూలమాలలు, పుష్ప గుచ్చాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.ఎన్. రాజా, శ్రీమతి అరుణ, పాకా సురేష్, ఐల శేషగిరిరావు, కర్రీ వీర గణేష్, దోసపాటి సత్తిబాబు, అబ్బులు, అడ్డాల ముత్యాలరావు, శ్రీను, ఏసు, తదితరులు పాల్గొన్నారు.



## కోరుకొండ నార్త్ జోన్ డీఎస్పీ కె. శ్రీనివాస్ అధ్యక్షన

## కౌంటింగ్ ఏజెంట్లకు అవగాహన కార్యక్రమం





**కోరుకొండ జూన్ 2( ప్రభాత వార్త )**
ఆదివారం కోరుకొండ ఆదిత్య ఫంక్షన్ హాల్ లో నార్త్ జోన్ డిఎస్పి కే శ్రీనివాస్ అధ్యక్షతన కౌంటింగ్ ఏజెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ ఏజెంట్లు పలు అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు కౌంటింగ్ ఏజెంట్లకు వసతి సౌకర్యాలను తెలియజేశారు కౌంటింగ్ ఏజెంట్లు ఎన్నికల కమిషన్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని సహకరించాలని ఆయన కోరారు అదేవిధంగా కౌంటింగ్ కి వెళ్లే ఏజెంట్లు ఆల్కహాల్ ముందు రోజు తీసుకోకూడదని అలా తీసుకున్న పక్షాన కేసు నమోదు అవుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ డిఎస్పి కే శ్రీనివాస్, సీఐ ఏ నాగ మురళి, కోరుకొండ ఎస్సై డి .ఆనంద్కుమర్, కౌంటింగ్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా సహస్ర గళ

# హనుమాన్ చాలీసా పారాయణం

**అమలాపురం,జూన్2,ప్రభాతవార్త**
సహస్ర గళ హనుమాన్ చాలీసా పారాయణంకు హనుమద్భక్తితో అమలాపురం మారుమ్రోగింది. స్థానిక కాపు కల్యాణ మండపంలో విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ హనుమ పారాయణం మహాయజ్ఞంలా అంగరంగ వైభవంగా సాగింది.ముఖ్య అతిథులుగా విచ్చేసిన స్వామీజీల దైవభక్తి ఆశీర్వచనాలతో భక్త జనం పులకరించింది.వక్తల దేశభక్తి ప్రేరణలతో ఆద్యంతం ఉత్తేజంగా, ఉత్సాహంగా, నయనానంద కరంగా సాగింది.భక్తుల చాలీసా పారాయణం తో ఆ ప్రాంతం మారుమ్రోగింది.శృంగవృక్షం శ్రీ దత్తపీఠాధిపతి సాయిదత్త నాగా నంద సరస్వతి స్వామిజీ, ఉత్తర కాశీ వాసులు స్వామి సూర్య భాస్కరేంద్ర సరస్వతి, వాసుదేవానంద స్వామీజీలు ముఖ్య అతిధులు గా విచ్చేసారు. ఊహించని రీతిలో అధికంగా భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని సహస్ర గళ హనుమాన్ చాలీసా పారాయణ మరింత శోభనీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ముందుగా ఆధ్యాత్మిక వేత్త రేలంగి కుమార్ శంకర్ గౌడ్ దంపతులు గణపతి పూజ,హనుమత్ లక్ష్మణ సీతా సమేత శ్రీరామచంద్రమూర్తి స్వామి వార్లకు పూజాధికాలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.తదుపరి కుమార్ శంకర్ గౌడ్, పూజ్య



స్వామీజీలను, అతిధులను సభకు పరిచయం చేసారు.వి.హెచ్. పి జిల్లా అధ్యక్షుడు అక్కిరెడ్డి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సభ నిర్వహించారు. శృంగవృక్షం శ్రీ దత్తపీఠాధిపతి సాయిదత్త నాగానంద సరస్వతి స్వామిజీ ఆశీస్సులు ఇస్తూ, హనుమ, శ్రీరాముని గుణగణాలు వివరిస్తూ,హిందూ ధర్మాన్ని రక్షించుకోవాలని హితవు పలికి, హనుమాన్ చాలీసా పారాయణ అర్ధాన్ని విశ్లేషించారు.రాజ్య పాలన, ప్రజా క్షేమం,విశ్వసనీయత లపై వివరించారు.ఉత్తర కాశీ వాసులు స్వామి సూర్య భాస్కరేంద్ర సరస్వతి,వాసు దేవానంద స్వామీజీలు ఆశీర్వచనములు అందించారు. వి. హెచ్. పి ఉత్తరాంధ్ర ప్రాంత కార్యదర్శి తనికెళ్ళ సత్యరవి కుమార్ హిందూ ధర్మ రక్షణకు ఉత్తేజ ప్రసంగం చేసారు. కళాకారుడు మట్టపర్తి చంద్రశేఖర్ బృందం చాలీసా పారాయణం చేయగా,భక్తులు అనుసరిస్తూ గొంతు కలిపుతూ ఆనంద పరవశు లైయ్యారు. అనుకున్న సంఖ్య కంటే అధికంగా భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని సహస్ర గళ హనుమాన్ చాలీసా పారాయణను మరింత దిగ్విజయం చేశారు.భారీ అన్నసమారాధన జరిగింది.బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ళ దొరబాబు, జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు నల్లా పవన్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు తదితరులు హాజరయ్యారు.వి.హెచ్. పి జిల్లా కార్యదర్శి ప్రయాగ నరసింహ మూర్తి, కోశాధికారి నూలు శ్యామల, రత్నకుమార్, వులిశెట్టి గంగాధర్,గొవ్వాల అచ్యుత రామయ్య, శిరంగు నాయుడు, రాళ్లపల్లి పాపయ్యాశర్మ, జి. సుభద్ర, వాణి తదితరులు సేవలు అందించారు.





## కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

### - ఎన్నికల పరిశీలకులు ఎస్. గణేష్



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 2(ప్రభాతవార్త): సార్వత్రిక ఎన్నికల లెక్కింపు నిర్వహణకు కు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కాకినాడ సిటీ నియోజకవర్గ పరిశీలకులు ఎస్. గణేష్ తెలిపారు. స్థానిక జేఎన్టీయూకే ఆవరణలోని ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూమ్ లను ఆయన ఆర్వో వెంకటరావు తో కలిసి ఆదివారం సందర్శించారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కౌంటింగ్ కు పట్టిష్టమైన ఏర్పాట్లు చేసామన్నారు. కౌంటింగ్ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ సిటీ నియోజకవర్గ కౌంటింగ్ కోసం 14 టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ సర్వీస్ ఓట్ల కౌంటింగ్ కోసం మరో ఐదు టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు.17 రౌండ్లలో కౌంటింగ్ జరుగుతుందని ఆర్వో వెంకటరావు తెలిపారు.అలాగే సర్వీస్ ఓట్లు, పోస్టల్ బ్యాలెట్ కోసం 5 టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు పర్యవేక్షణలో వీరి వెంట పలువురు ఎన్నికల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# శివయ్య సేవకు పెరుగుతున్న భక్తులు

## 30వేల మంది దర్శనం

### అభిషేకాలకు పెరుగుతున్న ఆదరణ

### ఆరువేల రాహుకేతుదోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి, జూన్ 2 ప్రభాతవార్త:** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఆదివారం ఆలయం భక్తులతో కిటకిట లాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్ప దోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు. ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది. ఇక వరుస సెలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ ఎస్వి నాగేశ్వరరావు వివరించారు. ఆదివారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు. ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది. ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 4440 మంది కాగా రాహుకేతు దోష నివారణ పూజలు ఆరు వేల ఐదు వందల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 81 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 18 జరిగాయి. అర్చనలు 82, గోపూజలకు 65మంది దీపారాధన 13 హోమాలు 8జరిగినట్లు అధికారులు వివరించారు.

**రాహుకేతు పూజలకు నిరీక్షణ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన లభిస్తుంది. దేశ విదేశాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల సమస్యలు వచ్చిన తరువాత కానీ అర్థం కావటం లేదు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బసకోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది. దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి. కొత్తగా లోబావిలో కైలాస సదన్‌లో 125 గదులున్నా తగిన సమాచారం లేదు. వాటికి సంబంధించి కూడా సమాచారంలేదు. దాంతో ఆటోడ్రైవర్ల ఇష్టా రాజ్యంగా మారింది.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్త జన సందడి

# తిరుమల కొండలను మింగేస్తున్న అనకొండలు

### శుభ్రమైన మంచినీరు, ఆహార భద్రతా ప్రమాణాలు కరవు

### ఇవో తోపాటు పాలకవర్గం మొద్దునిద్ర

### కొండపై దందాకు త్వరలో బుద్ధిచెప్పనున్న దేవదేవుడు

### మీడియా సమావేశంలో టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్

**అమరావతి, జూన్2, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన తిరుమల కొండలను మింగే అనకొండలు తయారయ్యాయని, జగన్ రెడ్డి అండ్ కో తిరుమల పవిత్రతను మంటగలుపుతున్నారని టిడిపి అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ మండిపడ్డారు. తిరుమల దేవస్థానంలో దోపిడీకి అడ్డూఅదుపు లేకుండా పోతోందని ధ్వజమెత్తారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. భక్తులకు సరఫరా చేస్తున్న నీరు, ఆహారం పూర్తిగా అపరిశ్రుభంగా ఉన్నాయన్నారు. కనీస ఆహార భద్రతా ప్రమాణాలను పాటించటం లేదని ధ్వజమెత్తారు. టిటిడి ఈవో ధర్మారెడ్డి మొద్దనిద్ర పోతున్నారని, హెల్త్ ఆఫీసర్లు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు తమ మొద్దు నిద్ర వీడాలన్నారు. కేంద్ర హోంశాఖ నియమించిన కమిటీ విషయాలను బయటపెట్టేవరకు టిటిడి అధికారులు ఏం చేస్తున్నారోతెలియటం లేదన్నారు. లక్షలాది మంది దేశవ్యాప్తంగా స్వామివారిని దర్శనం చేసుకునేందుకు వస్తున్నారని, వీరికి కనీసం నాణ్యమైన, శుభ్రమైన మంచినీరు, ఆహారం కూడా అందించలేని పరిస్థితిలో టిటిడి ఉన్నదంటే అధికారులు ఏం చేస్తున్నారని నిలదీశారు. తిరుమల కొండపైన భక్తులకు నీరు సరఫరా చేసే జలాశయాలు గోగర్భం, ఆకాశగంగ, కుమార ధార, పసుపుధార జలాశయాలను ఎన్నిసార్లు పరిశుభ్రం చేశారో? తెలపాలన్నారు. ఈ నీటికి రక్షణ ఉందా? అని ప్రశ్నించారు సిసి కెమెరాలు ఏర్పాటు చేశారా,? అని కేంద్ర హోంశాఖ పరిశీలించే వరకు మీకు జ్ఞానోదయం కలగలేదా? అని నిలదీశారు. కోట్లాది రూపాయలను దుబారా చేస్తున్నారు గానీ, భక్తులకు సరైన



నాణ్యమైన శుభ్రమైన మంచినీరు అందించటానికి ఖర్చుపెట్టలేరా అని ప్రశ్నించారు. టిటిడి వార్షిక బడ్జెట్ రూ.4వేల కోట్లు ఖర్చుపెడుతన్నారని, మరి భక్తులకు రూ.4కోట్లు కూడా ఖర్చుపెట్టలేరా అన్నారు. జీతాలు తీసుకోవటం, విఐపిల సేవలో తరించటం తప్పించి సామాన్య భక్తుల సమస్యలను, కష్టాలను గాలికి వదిలేస్తున్నారని ధ్వజమెత్తారు. తిరుమల కొండపై ప్లాస్టిక్ నిషేధం పేరుతో మంచినీటి మాఫియా కొనసాగుతోందని అన్నారు. ఒకనీటి సీసా రూ.60 కి అమ్ముకుని భక్తుల రక్తం పీలుస్తున్నారని, అడిగే నాధుడే లేరన్నారు. తిరుమల కొండపై ఏ హోటల్‌లోనూ ధరల పట్టిక కన్పించదని, హోటళ్లన్నీ వైఎస్సార్సీ మాఫియా చేతుల్లో నడుస్తున్నాయని ఆరోపించారు.

అన్నప్రసాదం నాణ్యతా ప్రమాణాలు లేవని, గతంలో అన్నదాన సత్రంలో నాసిరకం భోజనాలు పెడుతున్నారని భక్తులు ఆందోళన వ్యక్తం చేసినా, వీడియోలు వైరల్ చేసినా అధికారుల్లో చలనం లేదన్నారు. మార్కెటింగ్ శాఖ అధికారులు నాణ్యతలేని వస్తువులను కొనుగోలుచేయటం వల్లే అన్నదానంలో భోజనాలు, ప్రసాదాలు నాసిరకంగా ఉంటున్నాయని అన్నారు. హిందూ ధార్మిక క్షేత్రంలో ఉన్న అద్దె గదులు దుర్గంధభరితంగా ఉన్నాయన్నారు. ఇవన్నీ స్వామివారు చూస్తున్నారని, కొండపై జరుగుతున్న దందాకు ఏదోఒక రోజు స్వామివారు తగినవిధంగా బుద్ధిచెబుతున్నారని. ఇప్పటికైనా అధికారులు మేల్కొని భక్తులకు నాణ్యమైన మంచినీరు, ఆహారం అందించాలని , సామాన్య భక్తులు ఉండే గదుల్లో సౌకర్యాలు కల్పించాలని టిడిపి డిమాండ్ చేస్తోందన్నారు.

## సోనియా, మీరాకుమారి, సుష్మాస్వరాజ్‌కు

# తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానం

### ఆవిర్భావ వేడుకల్లో సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 2:** తెలంగాణ చరిత్ర పుటల్లో సోనియాగాంధీ, మీరా కుమారి, సుష్మాస్వరాజ్‌లకు ప్రత్యేక స్థానం ఉంటుందని టిపిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఆయన మాటా ్లడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడంలో ఈ ముగ్గురు మహిళా నేతల కీలక పాత్ర ఉందని తెలిపారు. ఈనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది అంటే అందులో మొట్టమొదటి త్యాగం... సాహసం సోనియా గాంధీ గారిది. ఆనాడు యుపిఏ ఛైర్‌పర్సన్ ఉక్కు సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రక్రియను వారు ముందుకు తీసుకెళ్లారని తెలిపారు.

బాబూ జగ్జీవన్‌రామ్ కూతురు మీరా కుమారి అప్పుడు లోక్‌సభ స్పీకర్‌గా ఉన్నారని, ఒక మహిళగా కన్న తల్లిగా పిల్లలను కోల్పోతే ఒక ఆవేదన ఎట్లుంటదో తెలిసిన అమ్మగా... మీరాకుమారి ఆ రోజు సంపూర్ణమైన సహకారాన్ని అందించారన్నారు. తెలంగాణ బిల్లును లోక్‌సభలో ఆమోదించడంలో అత్యంత కీలకమైన బాధ్యతను పోషించా రన్నారు. ఆనాడు బిజెపి నాయకురాలు సుష్మాస్వరాజ్ ఆనాడు లోక్‌సభలో ప్రతిపక్ష నాయకురాలిగా సంపూర్ణ సహకారం అందించారన్నారు. తెలంగాణ బిల్లు ఆమోదించటంలో రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో తన సంపూర్ణ సహకారాన్ని అందించారన్నారు. ఈ ముగ్గురు మహిళా నేతలు చేసిన త్యాగాలు, అందించిన సహకారం తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరన్నారు. తెలంగాణ నలుమూలల నుంచి తరలివచ్చిన వేలాది మంది ఆడబిడ్డల సాక్షిగా సోనియా గాంధీకి, మీరా కుమారికి, సుష్మాస్వరాజ్‌కు తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ చరిత్ర పుటల్లో మీ త్యాగానికి, మీరు తీసుకున్న గొప్ప నిర్ణయాలకు ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు.



# వెలుగుల రేడుకు ఆరాధనలు



రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి మొమెంటో అందచేస్తున్న ఆలయ ఇఒ కెఎస్ రామారావు

**ఇంద్రకీలాద్రి, జూన్ 2, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం సందర్భంగా లోక సంక్షేమాన్ని కాంక్షిస్తూ సూర్యోపాసనను పండితులు నిర్వహించారు. సూర్యనమస్కారాలు, అరుణ పారాయణ, ద్వాదశ సూర్యోపాసన, ఆదిత్య హృదయం పఠిస్తూ వెలుగుల రేడు దినకరుని పూజించారు. అలాగే శ్రీచక్ర నవావరణార్చన, కుంకుమపూజ, శాంతికళ్యాణం, చండీహోమం తదితర నిత్యఆర్జిత సేవలు యథావిధిగా నిర్వ హించారు. ఆక్రమంలో ఆలయంలో పలువిభాగా లను ఆలయ ఈవో కెఎస్ రామారావు పర్య వేక్షించారు.

**దుర్గమ్మను దర్శించుకున్న విఐపిలు:** దుర్గమ్మను ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్‌రెడ్డి, ఆదివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఇఓ కెఎస్ రామారావు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం ప్రసాదం, శేషవస్త్రాలను అందించారు. వేదాశీర్వచనాలను వేదపండితులు వారికి అందించారు.

**దుర్గమ్మకు నృత్యనీరాజనం:** దుర్గమ్మను ఆరాధిస్తూ జరిగే ధర్మపథంలో భాగంగా ఆదివారం దుర్గమ్మ ఆలయంలో విద్యాధరపురంకు చెందిన శ్రీ నటరాజ నృత్యాలయం బృందం కుప్పా కృష్ణవేణి నేతృత్వంలో శిష్యబృందం చైత్ర, పూర్వజ, శ్రీహాస, రోషిక, తన్వీ, కావ్య, హేమశ్రీ, యశ్విత, సంహిత, తపస్వి, నాగ తేజస్వీ'లు కీర్తనలకు అనుగుణంగా నృత్యాభినయంతో ఆహుతుల మన్ననలందుకున్నారు.



వంట షెడ్డులో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఆలయ ఇఒ

# కార్మికులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

### రాష్ట్ర అవతరణ వేడుకల్లో సింగరేణి సిఎండి బలరామ్

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** ప్రస్తుత పోటీ ప్రపం చంలో నిలబడేందుకు పోటీ తత్వం అలవర్చుకునేలా ఆలోచనా ధోరణుల్లో మార్పు రావాలని సింగరేణి ఉద్యో గులు, కార్మికులకు సిఎండి ఎన్ బలరామ్ సూచించారు. హైదరాబాద్‌లోని సింగరేణి ప్రధాన కార్యలయంలో ఆదివారం రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా జరిగింది. జెండా ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మనం పనిచేస్తూ యంత్రాలను కూడా పనిచేస్తేనే సంస్థను ముందుకు తీసుకెళ్లగలమని, లేకుంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని హెచ్చరించారు. అందరూ పనిచేయడంతోనే 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి చరిత్రలో అత్యధికంగా 37,500 కోట్ల రూపాయల టర్నోవర్‌తో సరికొత్త రికార్డు నమోదైందన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా బొగ్గును ఉత్పత్తిని పెంచాలని చెప్పారు. బొగ్గు బ్లాక్‌ల విస్తరణ, కొత్త వాటిని ప్రారంభించాల్సి ఉందన్నారు. కేవలం బొగ్గుకే పరిమితం కాకుండా విద్యుత్, ఇనుము, రాగి తదితర ఉత్పత్తులను చేపట్టాల్సిన పరిస్థితి తప్పదని తెలిపారు.

# వర్షంలో తడుస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు

# వీక్షించిన తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్, సిఎం రేవంత్‌రెడ్డి

### జైతెలంగాణ నినాదాలతో మార్మోగిన ట్యాంక్‌బండ్

### ఫ్లడ్‌లైట్ల వెలుగులతో సాగరతీరం

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 2, ప్రభాతవార్త:** ట్యాంక్‌బండ్‌పై తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమ య్యాయి. ముందుగా రాష్ట్ర గవర్నర్ సిపి. రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి జ్యోతిని వెలిగించి లాంఛనంగా పదేళ్ళ పండుగను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్, తెలంగాణ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి సుధాకర్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,



టిజెఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరామ్, ఎంపి అనీల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బల్లూరి వెంకట్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపి రవిగుప్త, కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎంఎం.కీరవాణి,, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కిక్కిరిసిన ప్రజల మధ్యంలో గవర్నర్, సిఎంలు కలియ తిరుగుతూ ప్రజలకు అభివాదం చేశారు. ఆనంద సంతోషాలతో జరుపుకున్నారు. కళాకారుల ప్రదర్శనలు అందరిని అలరించాయి. చెంచులు, బీంసా కళాకారులు, కొండకొనల్లో వెండి వెన్నెలు పంచుతున్న కళాకారులు అద్భుతంగా ప్రదర్శనలు ఇచ్చారు.

రేణుక బృందం లంబాడ నృత్యాలు నిర్వహించారు. పదేళ్ళ పండుగ సంబురాలు అద్భుతంగా సాగాయి. 70 నిమిషాల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ పదేళ్ళ సంబురాలను చూడటానికి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఓ వైపు నగరంలో వర్షం పడుతున్నా కూడా వేడుకలను తిలకించేందుకు ప్రజలు అత్యధికంగా రావడంతో ట్యాంక్‌బండ్ పరిసరాలు కిటకిటలాడాయి. వీక్షికుల కోసం ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేశారు. వర్షంలో తడుస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించిన గవర్నర్ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీక్షించడం విశేషం. తెలంగాణకు సంబంధించిన హస్తకళలు, ప్రత్యేక ఉత్పత్తులు, వివిధ రకాల ఫుడ్‌స్టాల్స్ ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్ళను తిలకించారు. ముందుగా మద్దూరి డ్యాన్స్, గోండ్ల గుస్సాడి, చెంచు, కోయ గిరిజన కళాకారూపాలు, అదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు బైండ్ల కళాకారులు భారత, రామాయణ ఇతిహాసాలు ప్రదర్శించారు. వీరంతా సొంతంగా వారి ఆహార్యాన్ని తీర్చిదిద్దుకుని ముస్తాబై వచ్చి ప్రదర్శనలు నిర్వహించారు. డప్పు కళాకారులు లయబద్ధంగా విన్యాసాలు నిర్వహించారు. కల్చరల్ కార్నీవాల్ విచిత్ర వేషధారణలు కళాకారులు వారి అనందానికి ఉత్సాహాన్ని అందించారు.

చివరగా పోలీసుబ్యాండ్ మాజిద్ 7వ బెటాలియన్, 8వ బాటాలియన్ దశరథరామిరెడ్డి నిర్వహించారు. తెలంగాణకు నృత్యనీరాజనం నృత్య కార్యక్రమం అద్భుతంగా సాగింది. స్టేజ్ షో అనంతరం జాతీయ జెండాలతో ట్యాంక్‌బండ్‌పై ఇటు చివర నుంచి అటు చివరి వరకు భారీ ఫ్లాగ్‌వాక్ నిర్వహించారు. ఫ్లాగ్ వాక్‌లో 5వేల మంది పాల్గొనగా ఈ కార్యక్రమం జరుగుతున్నంతసేపు 'జయ జయహే తెలంగాణ' ఫుల్‌వర్షన్ గీతం విడుదల చేశారు. కార్యక్రమం ముగింపుగా పది నిమిషాల పాటు హుస్సేన్‌సాగర్ మీదుగా ఆకాశంలో రంగులు విరజిమ్మేలా ఫైర్‌వర్క్స్ ఆకర్షణగా నిలిచింది.

## రాష్ట్ర గీతం రూపకర్త అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణికి ఘన సత్కారం

రాష్ట్ర గీతం రూపకర్త కవి అందెశ్రీ, సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణిలను రాష్ట్ర గవర్నర్ సిపి. రాధాకృష్ణణ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘనంగా సత్కరించారు.

**మనువడితో కాసేపు..**

కాగా ట్యాంక్‌బండ్‌పై జరుగుతున్న తరుణంలో సిఎం రేవంత్ రెడ్డి తన మనుమడితోసరదాగా గడిపారు. ఈ సందర్భంగా గవర్నర్ రాధాకృష్ణణ్‌కు పరిచయం చేశారు.

**పోలీసుల వలయంలో ట్యాంక్‌బండ్**

ట్యాంక్‌బండ్‌పై ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు మూడంచెలుగా భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. గవర్నర్, సిఎం, మంత్రులు, ఇతర ప్రముఖులు హాజరు కావడంతో భద్రతను కట్టుదిట్టంచేశారు.

# కె-సెట్ 2024 ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌తో నారాయణ ప్రభంజనం

### అన్ని విభాగాల్లో 100లోపు 92 ర్యాంకులు.. 1000లోపు 399 ర్యాంకులు

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** విద్యారంగ అగ్రగామి నారాయణ మళ్లీ తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కె-సెట్ ఎంట్రన్స్ ఎగ్జామ్‌లో నారాయణ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో కదంతొక్కారు. కె -సెట్ స్టేట్ 1, 2, 2, 2, 2, 3, 3, 4, 4, 4, 4, 6, 6, 7, 7, 9, 9, 10, 10 వంటి 10లోపు 19 అత్యుత్తమ ర్యాంకులతో 100లోపు 92 ర్యాంకులు కైవసం చేసుకుని నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. అలాగే వివిధ కేటగిరీల్లో రెండు విభాగాల్లో 1000 లోపు 399 అత్యుత్తమ ర్యాకులు కైవసం చేసుకున్ని నంబర్ 1 స్థానం కైవసం చేసుకుందని నారాయణ విద్యాసంస్థల డైరక్టర్లు డ్టార్ పి సింధూర నారాయణ, పి శరణి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటకలోనూ నారాయణ విజయప్రస్తానం నిరంతరాయంగా కొనసాగు తోంద న్నారు. గతక ఒన్ని సంవత్సరాలుగా కె-సెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్ మరియు మెడికల్ విభాగాల్లో స్టేట్ టాప్ ర్యాంకులు కైవసం చేసకొని చరిత్రి నెలకొల్పామన్నారు. నారాయణ కాలేజీలు నెలకొల్పిన అనతికాలంలోనే పీయూ, జేఈఈ-మెయిన్, అడ్వాన్స్‌డ్, కోమిడ్-కె వంటి పరీక్షల్లో అద్భుత ఫలితాలను సాధించినట్టు పేర్కొన్నారు. అలాగే జాతీయస్థాయిలో నిర్వహించే నీట్‌కి అత్యుత్తమ ప్రణాళికతో బోధన అందిస్తున్నట్టు తెలిపారు. తద్వారా నీట్‌లోనూ దిబెస్ట్ ఫలితాలను సాధిస్తున్నట్టు తెలిపారు. ఇంతటి ఘనవిజయాలను సాధించడానికి కారణాలను విశ్లేషిస్తూ ఇంటిగ్రేటెడ్ సిలబస్‌తో, ప్రణాళికను అనుసరించి రూపుదిద్దిన మైక్రోషెడ్యూల్, ఎక్స్‌పర్ట్‌చే రూపొందించిన స్టడీ మెటీరియల్, అనుభవజ్ఞులైన అధ్యాపకులచే బోధన, రోజువాటి టెస్ట్‌లు, వారిపై సమగ్ర విశ్లేషణతో బలహీనతలను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకుపోయేలా ప్రతి విద్యార్థిని తయారు చేస్తున్నట్టు వారు చెప్పారు. అలాగే నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ కె పునీత్ మాట్లాడుతూ కర్ణాటకలో ఇంతటి ఘనవిజయం సాధించినందుకు సంతోషం వ్యక్తం చేశరు. విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే విధంగా కర్ణాటకలోని అన్ని ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌లో నారాయణ విద్యా ర్థులు టాప్ ర్యాంకులు కైవసం చేసుకునేలా జాగ్రత్తలు వహిస్తున్నట్టు తెలిపారు. ఇక ముందు అధిక స్థాయి ఫలితాలు సాధించేందుకు నిరంతరం కృషి చేస్తామని చెప్పారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పసికూనపై వెస్టిండీస్ గెలుపు

### ఐదు వికెట్ల తేడాతో పపువా న్యూగునియా ఓటమి

**గయానా, జూన్ 2:** టి20 ప్రపంచకప్ టోర్నీలో రెండో మ్యాచ్‌గా జరిగిన పపువాన్యూగునియా వెస్టిండీస్ జట్లమధ్య మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన పసికూన పపువాన్యూగునియా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 136 పరుగులుచేసి వెస్టిండీస్‌కు 137 పరుగుల లక్ష్యం విధించింది. తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన వెస్టిండీస్ బ్యాటర్లు విజృంభించి ఐదు వికెట్ల నష్టానికి ఆరు బంతులు మిగిలి ఉండగానే 137 పరుగులుచేసి విజయం సాధించారు. వెస్టిండీస్‌లో రస్సెల్ అల్జారీ జోసెఫ్‌లు చెరో రెండు వికెట్లతో చేసారు. భారీ స్కోరు చేయలేకపోయినా గౌరవప్రదమైన స్కోరును పపువాన్యూగినియా అందుకుంది. టాస్ గెలిచినవిండీస్ కెప్టెన్ రోవ్‌మన్‌పావెల్ బలింగ్ ఎంచుకున్నాడు. విండీస్ బౌలర్లు గునియా జట్టును ఆరంభంలోనే దెబ్బతీసారు. ఓపెనర్ టోనీ ఉఆ రెండుపరుగులకే ఔట్ కాసేపటికే లిగా సయాకా ఒకే ఒక్కపరుగుచేసి వెనువెంటనే పెవిలియన్ వీడారు. వెంటవెంటనే 50 పరుగులుకు నాలుగు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లోపడింది. ఈ దశలో బౌఅర్థసెంచరీ పూర్తిచేసుకోవడం, ఛార్లెస్ ఎమిని 12తో కలిసి ఐదో వికెట్‌కు 44 పరుగులు సాధించడంతో విండీస్ ధాటికి కొంతవరకూ తట్టుకోగలిగింది.



తర్వాత బ్యాటింగ్‌లోకివచ్చిన వెస్టిండీస్ ఆడుతూ పాడుతూ విజయం సాధించింది.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో నైతిక విజయం కాంగ్రెస్‌దే

## మంత్రి జూపల్లి కృష్ణారావు



ఆదివారం సచివాలయంలోని మీడియా పాయిం ట్ వద్ద మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలలో నైతిక విజయం కాంగ్రెస్ పార్టీదేనని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ లాగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఫిరాయింపులకు పాల్పడలేదనీ, తప్పుడు పద్ధతులను అనుసరించ లేదని పేర్కొన్నారు. ఆదివారం మంత్రి జూపల్లి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డితో కలిసి తెలంగాణ సచివాలయంలోని మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. సాంకేతికంగా బీఆర్‌ఎస్ అభ్యర్థి నవీన్‌రెడ్డి కేవలం 111 ఓట్లతో గెలుపొందారని చెప్పారు. మొత్తం 1437 ఓట్లు పోలవగా 300కు పైగా ఓట్లున్న కాంగ్రెస్ పార్టీ బలం 652కు పెరిగిందన్నారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్లమెంట్ ఎన్నికల ప్రజా తీర్పును చూసి మాట్లాడాలనీ, మరో 48 గంటల్లో ఎవరు భూస్థాపితం అవుతారో తెలుస్తుందని పేర్కొన్నారు.

బీఆర్‌ఎస్ లాగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఫిరాయింపులకు పాల్పడలేదనీ, నిజాయితీగా ఎన్నికల బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అభినందిస్తున్నానని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సీట్లలో విజయం సాధించబోతోందనీ, జూన్ 4 తరువాత బీఆర్‌ఎస్ పార్టీలో ఎవరూ మిగలరని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సముద్రంలో మునిగిపోయే వ్యక్తికి గడ్డిపోచ దొరికినట్లు బీఆర్‌ఎస్ పార్టీకి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ దక్కిందన్నారు. లోక్‌సభ ఎన్నికలలో బీఆర్‌ఎస్ పడవ మునిగిపోనుందనీ, కేటీఆర్ రాజకీయ పరిజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇది బీఆర్‌ఎస్ విజయం కానేకాదనీ, ప్రజామోదం కాంగ్రెస్ పార్టీకి ఉందని ఈ సందర్భంగా యెన్నం స్పష్టం చేశారు.

# సూదిమందు వికటించి గర్భిణి మృతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 2, ప్రభాతవార్త:** సూదిమందు వికటించడంతో గర్భిణి మహిళ మృతి చెందిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడూర్‌కు చెందిన ఎర్రోళ్ల పద్మ(33) రెండోకాన్పు కోసం పురిటి నొప్పులతో ఆదివారం ఉదయం జిల్లా కేంద్రంలోని ప్రియాంక ఆస్పత్రికి వచ్చారు. డాక్టర్ లేకపోవడంతో వైద్య సిబ్బంది స్కానింగ్ నిర్వహించి సూదిమందు ఇచ్చారు. కాసేపటికి పరిస్థితి విషమించడంతో నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లాలని వైద్యసిబ్బంది కుటుంబసభ్యులకు తెలిపారు. హుటాహుటిన ఆమెను జిల్లా ఏరియా ఆస్పత్రికి తరలించగా అక్కడున్న వైద్యులు పరీక్షించి కడుపులోని పాపతోపాటు గర్భిణి కూడా మృతి చెందినట్లు నిర్ధారించారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే గర్భిణీ మృతి చెందిందని కుటుంబసభ్యులు రోడ్డుపై బైఠాయించి ఆస్పత్రి వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని నిరసన వ్యక్తం చేశారు. ఘటనాస్థలానికి చేరుకున్న సీఐ కనకయ్య, ఎస్ఐ గోవర్ధన్, పోలీసులు రోడ్డుపై బైఠాయించిన వారికి నచ్చజెప్పి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మృతురాలికి భర్త మహేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# నేడు పాలిసెట్-2024 ఫలితాలు

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(పాలీసెట్)- 2024 పరీక్ష ఫలితాలను నేడు(సోమవారం) విడుదల చేయనున్నారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు మాసబ్ ట్యాంక్‌లోని ఎస్‌వీ భవన్‌లో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేయనున్నారు.

పాలీ సెట్-2024 మే 24న ప్రశాంతంగా జరిగింది. పరీక్షకి 89.23 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులతోపాటు నాన్ ఇంజనీరింగ్, టెక్నాలజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలీసెట్ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. వాటితోపాటు అగ్రికల్చర్ యూనివర్సిటీలోని అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కోర్సుల్లో, హార్టికల్చర్ యూనివర్సిటీలోని హార్టికల్చర్ డిప్లమా కోర్సుల్లో అలాగే పశువైద్య యూనివర్సిటీలోని యానిమల్ హజ్బెండరీ అండ్ ఫిషరీస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలీ సెట్-2024ని నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షకి 92,808 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో బాలురు 51,618 మంది ఉన్నారు. అందులో 46,313 మంది పరీక్షకి హాజర య్యారు. పరీక్షకి దరఖాస్తు చేసుకున్న బాలురలో 89.72 శాతం మంది హాజరయ్యారు.

# అమరుల త్యాగస్మరణతో రాష్ట్రప్రగతి కోసం ముందడుగు

## రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు



బిసి కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ఉపేంద్ర, కిషోర్‌గౌడ్, శ్రీనివాసరావు తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రావిర్భావ దశమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బిసి కమిషన్ కార్యాలయంలో తెలంగాణ పదేళ్ల పండుగను జాతీయ జెండాను ఆవిష్కరించి జనగణమన జాతీయంగీతం ఆలపించిన తెలంగాణ రాష్ట్ర బి.సి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు తెలంగాణ అమరుల త్యాగస్మరణతో రాష్ట్రప్రగతికై ముందడుగు వైపు సాగడం, ఈ దశాబ్ది వేడుకల్లో భాగ స్వాములు కావడం ఎంతో ఆనందంగా ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు సిహెచ్. ఉపేంద్ర, కె. కిషోర్‌గౌడ్, శుభప్రద పటేల్, ఇన్‌చార్జ్ అసిస్టెంట్ సెక్రటరీ జి. సతీష్ కుమార్, వేముల శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుంచి ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

## రాష్ట్రవ్యాప్తంగా 51,237 మంది దరఖాస్తు

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చిలో నిర్వహించిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థుల కోసం నిర్వహించే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నేటి(జూన్ 3) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 13 వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 51,237 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 170 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్షలకి దరఖాస్తు చేసుకున్న 51,237 మందిలో 31,625 మంది బాలురు ఉంటే.. 19,612 మంది బాలికలు న్నారు. పరీక్షల కోసం 1300 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్టు అధికారులు తెలిపారు.

# రాష్ట్ర సాధనలో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర చిరస్మరణీయం

## ఉద్యమ స్ఫూర్తితో సంస్థలో విప్లవాత్మక మార్పులు

## పెరిగిన రద్దీకి అనుగుణంగా 2,900 కొత్త బస్సులు

### తెలంగాణ అవతరణ దినోత్సవంలో టిజిఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర చిరస్మరణీయమని టీజీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ అన్నారు. బస్ కా పయ్యా నహీ చలేగా నినాదంతో చేపట్టిన సమ్మె తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిందని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితోనే సంస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని బస్‌భవన్ ప్రాంగణంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన సజ్జనార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంలో ఎంతో మంది అమరులయ్యారనీ, టీజీఎస్‌ఆర్టీసీ తరఫున అమరులను ఘన నివాళులు అర్పిస్తున్నామన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు 2011లో 29 రోజుల పాటు మేము సైతం అంటూ సకల జనుల సమ్మెను కొనసాగించారు. దేశ చరిత్రలో జరిగిన అతి పెద్ద సమ్మెలో సకల జనుల సమ్మె ఒకటిగా నిలిచింది.

ఈ సమ్మెలో 56,604 మంది ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొని స్వరాష్ట్ర సాధనకు నిర్విరామంగా కృషి చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ ఉద్యోగుల పాత్ర చరిత్రలో నిలిచిపోయిందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం పథకాన్ని ప్రభుత్వం ప్రకటించిన 48 గంటల్లోనే అమలు చేశామనీ, ఈ పథకం అమలుకు ముందు ప్రతీ రోజు సగటున 45 లక్షల మంది ప్రయాణిస్తే ప్రస్తుతం 55 లక్షల మంది ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు కొనసాగిస్తున్నారని వివరించారు. ప్రభుత్వ సహకారంతో దాదాపు 7 ఏళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్న 2017 వేతన సవరణను చేసి ఉద్యోగులకు 21 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చామనీ, అలాగే, పెండింగ్‌లో ఉన్న 9 డీఏలను మంజూరు చేశామని చెప్పారు.

గత రెండేళ్లలో 1500 కొత్త డీజిల్ బస్సులను కొనుగోలు చేశామనీ, మహాలక్ష్మి పథకంతో పెరిగిన రద్దీకి అనుగుణంగా మరో 2వేల కొత్త డీజిల్, 990 ఎలక్ట్రిక్ బస్సులను మొత్తంగా 2990 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఇందుకు అనుగుణంగా 3 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలని టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించిందనీ, ప్రభుత్వ అనుమతితో వీలైనంత త్వరగా వాటిని భర్తీ చేస్తామని ఈ సందర్భంగా సజ్జన్నార్ వెల్లడించారు.

# పోలీసు విభాగాల్లో ఘనంగా రాష్ట్రావతరణ వేడుకలు

## డిజిపి కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరించిన ఐజి సుధీర్‌బాబు



సైబరాబాద్‌లో జరిగిన రాష్ట్రావతరణ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన కొత్వాల్ అవినాష్ మొహంతి



కమాండ్ కంట్రోల్‌లో జరిగిన రాష్ట్రావతరణ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన తరువాత మాట్లాడుతున్న జాయింట్ సిపి (పరిపాలన) పరిమళ హన్నా నూతన్.

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త :** ఆదివారం జరిగిన తెలంగాణ దశాబ్ది రాష్ట్రావతర వేడుకలను పోలీసు శాఖలో ఘనంగా నిర్వహించారు. డిజిపి కార్యాలయం సహా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లు, ఎసిబి హెడ్ క్వార్టర్స్, టిఎస్ఎస్‌పి, ఎస్‌పిఎఫ్, విజిలెన్స్ విభాగాల్లో రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని అక్కడి అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. డిజిపి కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో మల్టీజోన్ 2 ఐజి సుధీర్ బాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు డిజిపి కార్యాలయంలోని సాయుధ బలగం నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎఐజి రమణకుమార్, డిజిపి కార్యాలయ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ యోగేశ్వరరావు సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. కాగా నిఘా విభాగం కార్యాలయ ంలో జరిగిన వేడుకల్లో ఆ విభాగం అధిపతి శివధర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నిఘా విభాగం అధికారులు ప లువురు పాల్గొన్నారు. ఎసిబి హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఎసిబి డిజి సి.వి.ఆనంద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్య క్రమంలో ఎసిబి జాయింట్ డైరెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో జరిగిన రాష్ట్రావతరణ వేడుకల్లో పరిపాలనా విభాగం జాయింట్ సిపి పరిమళ హన్నా నూతన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు పాల్గొన్నారు. సైబరాబాద్ కమిషనరేట్‌లో జరిగిన రాష్ట్రావతరణ వేడుకలో అవినాష్ మొహంతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సైబరాబాద్ కమిషనరేట్ అధి కారులు పలువురు పాల్గొన్నారు. రా చకొండ పోలీసు కమిషనరేట్‌లో జరిగిన రాష్ట్రావతరణ వేడుకల్లో కొత్వాల్ డాక్టర్ తరుణ్ జోషి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మంలో పలువురు అధికారులు పాల్గొన్నారు. దీంతో పాటు టిఎస్ఎస్‌పి, ఎస్‌పిఎఫ్, పోలీసు అకాడమి, విజిలెన్స్ విభాగాల్లోనూ రాష్ట్రావతరణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా విభాగాలకు చెందిన సీనియర్ అధికారులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

# 1,200 మంది బలిదానాలతో తెలంగాణ ఏర్పడింది

**కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు: బిజెపి ఎంపి డా.లక్ష్మణ్**

**పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు**



**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చరిత్రను వక్రీకరిస్తున్నారని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. 1200 మంది బలిదానాల మీద తెలంగాణ ఏర్పడిందన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా.లక్ష్మణ్ మాట్లాడుతూ తొలిదశ తెలంగాణ ఉద్యమంలో 369 మంది ప్రాణాలను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం బలి తీసుకుందన్నారు. తెలంగాణ ఉద్యమానికి బిజెపి మద్దతు తెలిపి పోరాటం చేసిందన్నారు. ప్రత్యేక రాష్ట్ర బిల్లుకు మద్దతు ఇస్తామని అప్పట్లో రాజ్‌నాథ్‌సింగ్ హామి ఇచ్చారని గుర్తు చేశారు. సుష్మా స్వరాజ్, అరుణ్‌జైట్లీలు పార్లమెంటు ఉభయసభల్లో తెలంగాణ కోసం గళమెత్తారన్నారు. 1200 మంది బలిదానాలపై తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఉద్యమ సమయంలో సోనియాగాంధీని రేవంత్‌రెడ్డి బలిదేవత అన్నారు. ముఖ్యమంత్రి అయ్యాక బలిదేవతను ఎలా ఆరాధిస్తున్నారు? కెసిఆర్ ప్రభుత్వం కవులు, కళాకారులు, ఉద్యమకారులను విస్మరించిందన్నారు. రేవంత్‌రెడ్డి రాజకీయ వివాదాలు సృష్టించి కాలం గడుపుతున్నారన్నారు. తెలంగాణ చిన్నమ్మ సుష్మాస్వరాజ్‌ను విస్మరిస్తున్నారన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సోనియాగాంధీ ఇచ్చినట్లు రేవంత్‌రెడ్డి చెప్పడం సరికాదన్నారు. సకల జనులు పోరాటం చేసి సాధించుకున్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అమలు చేయకపోవడం వల్లే కెసిఆర్‌ను గద్దె దించారన్నారు. కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారని, ఫోన్ ట్యాపింగ్ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు సిబిఐకి అప్పగించలేదని ప్రశ్నించారు.

# బిఆర్‌ఎస్‌ది నియంత పాలన

## కాంగ్రెస్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలించాలి: సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** త్యాగాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ నియంత పాలన కొనసాగించిందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాకుండా ప్రజల ఆకాంక్షలకి అనుగుణంగా ప్రజా పాలనను అదించాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సీపీఐ, అనుబంధ ప్రజాసంఘాలు ప్రముఖపాత్ర పోషించాయని వారన్నారు. ప్రజల ఆకాంక్షలకి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసంజాతీయ, రాష్ట్ర స్థాయిలో తమ పార్టీ ఒకే తీర్మానం చేసినట్టు గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు త్యాగాలతో, ఆత్మ బలిదానాలతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకోగా.. అనంతరం అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకి భిన్నంగా వారిని అవమానపరుస్తూ పరిపాలన కొనసాగించడం వల్లనే మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి 10 ఏళ్లకే నూరేళ్లు నిండాయన్నారు.

# నేడు లాసెట్, పిజి లాసెట్-2024 పరీక్షలు

## 50,684 మంది దరఖాస్తు

### ఎపి, తెలంగాణలో పరీక్షా కేంద్రాలు

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని న్యాయ శాస్త్ర కోర్సుల్లోని 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సులో చేరడానికి నిర్వహించే లాసెట్-2024తోపాటు పీజీ లా కోర్సుల్లో చేరడానికి నిర్వహించే పీజీలాసెట్- 2024కి సంబంధించిన పరీక్షలను నేడు(సోమవారం) నిర్వహించనున్నారు. ఉదయం రెండు సెషన్ లలో మూడు సంవత్సరాల లాసెట్- 2024 పరీక్షలను నిర్వహించనున్నారు. లాసెట్, పీజీ లాసెట్ పరీక్షలకి మొత్తం 50,684 దరఖాస్తులు వచ్చాయి. తెలంగాణతోపాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. లాసెట్ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 28న జారీ చేయగా.. మార్చి 1 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించడం ప్రారంభించారు. అపరాధ రుసుం రూ. 2000తో ఈ మే నెల 23 వరకు స్వీకరించారు. మూడు సంవత్సరాల లాసెట్-2024 పరీక్షకి ఎక్కువ మంది దరఖాస్తు చేసుకోవడంతో.. ఈ సారి రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. విద్యార్థుల నుంచి ఎక్కువ దరఖాస్తులు వచ్చిన నేపథ్యంలో నేడు(జూన్3న) రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు. 3 సంవత్సరాల లాసెట్ పరీక్షను సోమవారం ఉదయం 9 గంటల నుంచి 10.30 గంటల వరకు మరో సెషన్‌ను మధ్యాహ్నం 12,30 గంటల 2 గంటల వరకు నిర్వహించనున్నారు. ఇందుకోసం 36,079 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 68 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహిస్తున్నారు. తెలంగాణలో 64 కేంద్రాలు ఏర్పాటు చేయగా.. ఏపీలో 4 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించనున్నారు. పీజీలాసెట్‌తోపాటు.. 5 సంవత్సరాల లాకోర్సులో ప్రవేశాల కోసం పరీక్షను మధ్యాహ్నం 4 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షను నిర్వహించనున్నారు. 5 సంవత్సరాల లా కోర్సుకి 10,197 మంది దరఖాస్తు చేసుకోగా.. పీజీ లా కోర్సులో ప్రవేశాల కోసం 4408 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పరీక్షలను 50 కేంద్రాల్లో నిర్వహించనున్నారు. తెలంగాణలో 46 కేంద్రాలుండగా.. ఏపీలో 4 కేంద్రాలున్నాయి.

**గ్రామీణ బ్యాంకులన్నింటినీ మిళితం చేసి**

# జాతీయ గ్రామీణ బ్యాంకుగా ఏర్పాటు చేయాలి

## ఆలిండియా రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 2, ప్రభాతవార్త:** దేశంలో ఉన్న గ్రామీణ బ్యాంకులను అన్నింటిని కలిపి జాతీయ గ్రామీణ బ్యాంకుగా ఏర్పాటు చేయాలని ఆలిండియా రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలకు ప్రత్యే కంగా వ్యవసాయానికి సం బంధించి రుణాలను అం దించడానికి ప్రత్యేక బ్యాంక్ ఉండాలని, ఇందులో పని చేస్తున్న ఉద్యోగులకు ఎటు వంటి వ్యత్యాసం ఉండ కుండా, వాణిజ్య బ్యాంకుల ఉద్యోగులతో వ్యత్యాసం లేకుండా సమర్థవంతంగా బ్యాంకింగ్ సదుపాయాలు అందించే కార్యక్రమంతో ముందుకు సాగుతున్నాయన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రాంతీయ గ్రామీణ బ్యాంక్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రవికాంత్ ఉద్యోగ పదవీవిరమణ సభ జరిగింది. ఏఆర్ఆర్బీఏ కేంద్రం ఉపాధ్యక్షుడు కె. భిక్షమయ్య, సంగమేశ్వర్ గ్రామీణ బ్యాంక్ మాజీ ఛైర్మన్ రామ చంద్రారెడ్డి, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వెంకట రామయ్య, ఎల్ఐసి హైదరాబాద్ డివిజన్ ఐసియు ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, నాబార్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోహన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సరాలపాటు సంగమేశ్వర్ గ్రామీణ బ్యాంక్‌లో మహబూబ్‌నగర్‌లో చేరి ఎపి గ్రామీణ వికాస్ బ్యాంకు చౌటుప్పల్ శాఖలో చీఫ్‌మేనేజర్‌గా రిటైర్డ్ కావడం జరిగిందన్నారు. అదే విధంగా గ్రామీణ బాంకులలో పనిచేస్తున్న ఉద్యోగులకు సర్వీస్ కండీషన్‌లు, ఉద్యోగభద్రత, దేశంలో కార్మిక చట్టాలు అమలు చేయాలన్నారు. కాగా నేడు గ్రామీణ బ్యాంకులలో పనిచేస్తూ దాదాపు 65వేల మంది పదవీ విరమణ పొందారని, వారికి కూడా వాణిజ్యబ్యాంకుల ఉద్యోగులకు పదవీ విరమణ సందర్భంగా అందించే పెన్షనరీ బెనిఫిట్స్‌ను అందించాలని గత 25 సంవత్సరాలుగా చేసిన పోరాట ఫలితంగా నేడు వారికి అందుతున్నాయన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వివిధ గ్రామీణ బ్యాంకుల ద్వారా రూ.11లక్షల కోట్ల వ్యాపారం చేస్తున్నామని, అంటే స్టేట్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి వరుసలో ఆరవ స్థానంలో గ్రామీణ బ్యాంకులు ఉన్నాయని, ఆయా ప్రధాన వాణిజ్య బ్యాంకులతో పోలిస్తే గ్రామీణ బ్యాంకులు మంచి లాభాల్లో ఉన్నాయన్నారు. ఏఆర్ఆర్బీఏ కేంద్రం ఉపాధ్యక్షుడు కె.భిక్షమయ్య మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో బ్యాంకింగ్ ఉద్యోగులకు సంబంధించిన పోరాటాల్లో 40 యేళ్లపాటు పోరాటాల్లో రవికాంత్ వంటి నాయకులు విశే షంగా సేవలందించారన్నారు. సహకార బ్యాం కుల కలుపుకునికొత్త బ్యాంకింగ్ రంగాన్ని తెవాలనే ఉద్దేశంతో ఉద్యోగులకు అడహాక్ వేత నాలను అందస్తూ ప్రారంభమైన గ్రామీణ బ్యాంకింగ్ వ్యవస్థ నేడు ఇతర బ్యాంకులతో సమా నంగా సేవలందిస్తూ ముందుకు సాగుతున్నాయన్నారు.

# రాష్ట్ర ప్రజలకు మెగాస్టార్ చిరంజీవి శుభాకాంక్షలు

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పలువురు ప్రముఖులు రాష్ట్ర ప్రజలకు అభివందనలు చెబుతున్నారు. తెలంగాణ సాధించడానికి జరిగిన సంఘటనలను గుర్తు చేసుకుని ఎమెషనల్ అవుతున్నారు. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి రాష్ట్ర ప్రజలకు ఆదివారం రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 'తెలంగాణ స్వప్నం నిజమై నేటికి 10 సంవత్సరాలు. అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ నా శుభాకాంక్షలు' అని పేర్కొన్నారు.

## ఆబ్కారీ భవన్‌లో ఆవిర్భావ వేడుకలు

**హైదరాబాద్, జూన్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల వేడుకలను ఆదివారం హైదరాబాద్‌లోని ఆబ్కారీ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. నాంపల్లిలోని ఆ శాఖ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుతగా గౌరవ వందనం స్వీకరించి అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆబ్కారీ భవన్ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ వర్సిటీలో రాష్ట్ర అవతరణ వేడుకలు



వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అవతరణ వేడుకల దృశ్యం

**హైదరాబాద్ (అత్తాపూర్), జూన్ 2, ప్రభాతవార్త:** రాష్ట్ర అవతరణ ఉత్సవాలు రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిపాలనా భవనంలో ఆదివారం ఘనంగా జరిగాయి. మొదటి ప్రధాన ద్వారం వద్ద ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్, పరిశోధనా సంచాలకులు డాక్టర్ పి.రఘు రామిరెడ్డి పూల మాలలు వేసి శ్రద్ధంజాలి ఘటించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎందరో అమరవీరుల త్యాగంతో తెలంగాణ ఏర్పాటు అయిందని ఆయన వివరించారు. ఆ త్యాగ ధనుల స్ఫూర్తితో అందరం తెలంగాణ రాష్ట్రం, వ్యవసాయరంగ అభివృద్ధికి పునరంకితం అవు దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిదండ్రులుగా మనమే నేర్పాలి..



**పిల్లలు ఏదైనా తప్పు చేసినప్పుడు.. చాలాసార్లు స్కూల్లో ఇదే నేర్పుతున్నారా అనేస్తుంటాం. పాఠ్యపుస్తకాలు నేర్పలేని బోలెడు విషయాలు ఉంటాయి. తల్లిదండ్రులుగా వాటిని మనమే వాళ్లకి నేర్పాలి.**

డబ్బులు పొదుపు చేయాలి. లేనివారికి సాయం చేయాలి వంటివి స్కూల్లో మాటల ద్వారా నేర్చుకుంటారు. నిజ జీవితంలో మనమే అలవాటు చేయాలి. అవసరమైన సాధన వారితో చేయించాలి. ఉదాహరణకు మార్కెట్ నుంచి చిన్న చిన్న వస్తువులు తెమ్మని చెప్పండి. అలాగే డబ్బులు దాయడం, పేదవారికి వారి చేతే సాయమందివ్వడం లాంటివి చేయండి. ఏదీ సులువుగా రాదన్న విషయం అర్థమవుతుంది. తోటివారికి తోడ్పడాలనే గుణమూ అలవాడుతుంది.

పిల్లలన్నాక గొడవలుండవా? అలాగని వారి మధ్య దూరిపోవద్దు. వీలైనంత వరకూ వారి మధ్య వివాదాలను వాళ్లే పరిష్కరించుకోనివ్వండి. వీలైతే.. ఇద్దరూ కూర్చొని మాట్లాడుకుంటే సమస్యలు ఎలా తొలగిపోతాయో వివరిస్తే చాలు. పొరపాటు అని తెలిసినా కూడా కొందరు పిల్లలు సారీ చెప్పడం నామోషీగా భావిస్తుంటారు. స్నేహంలో భేషజాలకు తావుండదని వివరించగలిగే సరి. ఈ విధమైన తర్ఫీదు చిన్నతనంలోనే వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందడానికి సాయపడతాయి. చిన్నప్పుడు వాళ్లేం చేసినా ముద్దుగానే ఉంటుంది. బెదిరించినా, కొట్టినా, తెలిసీ తెలియక తప్పుగా మాట్లాడినా మురిసిపోతుంటాం. పెద్దల ప్రోత్సాహం ఉందనిపిస్తే పిల్లలు దాన్నే కొనసాగిస్తారు. నలుగురిలోనో, స్కూల్లోనో అలా ప్రవర్తించినప్పుడు పరువు పోయినట్లుగా భావిస్తాం. దండిస్తాం. అసలు తాము చేసిన తప్పేంటో తెలిమయక సత మత మవుతుంటాయి ఆ చిన్న మనసులు. తొలిసారే వారిని సరిచేస్తే తర్వాత ఈ సమస్యలుండవు. ఎదుటివారితో మర్యాదగా ప్రవర్తించడం, నవ్వుతూ పలకరించడం ముందు పరిచయం చేస్తే వాళ్లే కొనసాగిస్తారు. . సందేహాలడిగి చంపేస్తున్నారనో.. ఇల్లంతా చిందర మందర చేయకుండా ఉంటారనో.. మరాం చేస్తున్నారనో చేతిలో ఫోన్ పెట్టి ఊరుకోవద్దు. మానవ సంబంధాల విలువ తెలియదు. పైగా మెదడుపై దుష్ప్ర భావం కాబట్టి, ఓపికగా చెప్పండి. లేదా పుస్తకాలు అలవాటు చేయండి. ఇంకా ఆరు బయట ఆడుకునేలా చూడండి. దీనివల్ల వారు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతారు.

# విద్యార్థులకు ఉచిత విద్య, వసతి కల్పిస్తూ..




**అది మధ్యప్రదేశ్ మాండ్లా జిల్లాలో జబల్‌పూర్‌కి దగ్గర్లోని ఓ మారుమూల గిరిజన పల్లె. పిల్లల చదువుకునేందుకు సరైన వసతులు లేని ఊరు అది. టెక్నాలజీ వాడకమూ అక్కడ ఉన్న వారికి అంతగా తెలిసేది కాదు. నైపుణ్యం గల టీచర్లు లేకపోవడంతోపాటు పోషకాహార లోపం లాంటి సవాళ్లు చదువుల పరంగా పిల్లల ముందుకు వెళ్లలేకపోవడానికి కారణం.** విద్యావ్యవస్థ మీద నమ్మకం లేని అక్కడి ప్రజలు హైస్కూల్ తర్వాత వారి పిల్లల్ని ఇంటికే పరిమితం చేసేవారు. అబ్బాయిలతో పొలం పనులు చేయిస్తే, అమ్మాయిలకేమో పెళ్లి చేసేవారు. ఈ ఆలోచనా విధానాన్నే మార్చాలనుకున్నారు ప్రియా. జర్నలిస్ట్ నుంచి బ్యాంకర్‌గా... ముంబైలో పుట్టి పెరిగిన ప్రియా ఎకనామిక్స్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. ఆ తర్వాత చెన్నైలో జర్నలిజం చదివి, రెండేళ్లు ఫైనాన్స్ జర్నలిస్ట్‌గా పనిచేశారు. అప్పుడే ఆమెకు ఆర్థిక రంగంపై ఆసక్తి ఏర్పడి, ఐఎస్‌బి హైదరాబాద్‌లో ఎంబిఎ చేశారు. యూనిటస్ క్యాపిటల్‌లో మూడున్నరేళ్లు పనిచేశాక గ్రామీణ స్థాయిలో పనిచేయాలని నిర్ణయించుకున్నారు. అందుకోసం ప్రభుత్వ సమన్వయంతో పనిచేసే ప్రదాన్ (ప్రొఫెషనల్ అసిస్టెన్స్ ఫర్ డెవలప్‌మెంట్ యాక్షన్)లో చేరారు. అప్పుడే తనకు అదే ప్రాజెక్టులో పనిచేసే దిగ్విజయ్ సింగ్ పరిచయమయ్యారు. ప్రాజెక్టులో భాగంగా మాండ్లా జిల్లాలోని పనిచేసే అతను ప్రాజెక్టులో భాగంగా మాండ్లా జిల్లాలోని గిరిజన యువతకు శిక్షణ ఇచ్చేందుకు వెళ్లారు. అప్పుడే అక్కడ విద్యార్థుల్లో నైపుణ్య లేమిని గుర్తించిన ప్రియా, స్నేహితుడునితో కలిసి 2016లో రివర్‌సైడ్ నేచురల్ స్కూల్ ప్రారంభించారు. చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఫుట్‌బాల్, సాగు, టెక్నాలజీ వంటి వాటిలోనూ వారికి శిక్షణ అందిస్తున్నారు. విద్యార్థులు టెక్నాలజీ అందిపుచ్చుకోవడం కోసం కోర్స్‌లు అనేక ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ప్లాట్‌పామ్‌ల సాయంతో పైతాన్, జావా, ఏఐ టూల్స్ వంటి ఛాంపియన్‌గానూ



రెండుసార్లు నిలిచింది. ప్రస్తుతం వీళ్ల ఢిల్లీలోని అండర్-17ఖేలో ఇండియాలోనూ సత్తా చాటుతున్నారు. 30 మంది విద్యార్థులతో మొదలైన ఈ స్కూల్లో ప్రస్తుతం 300 మంది ఉన్నారు. జొమాటోతో అనుసంధానమై హాస్టల్ విద్యార్థులకు ఆహారం అందిస్తున్నారు. పేద విద్యార్థులకైతే ఉచిత విద్య, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నారు. మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లూ అందజేస్తున్నారు. మిగిలిన వారికీ నామమాత్రపు ఫీజులు ఉంటాయి. త్వరగా సంపాదన మొదలు పెట్టాలనుకునే వారికి జోహోలో ఇంటర్న్‌షిప్ అవకాశాలూ కల్పిస్తున్నారు. మా విద్యార్థుల్లో 80 శాతం మంది రాబోయే రోజుల్లో ఉద్యోగులుగానో , లేక వ్యాపారవేత్తలుగానో స్థిరపడాలనేది మా లక్ష్యం అంటోంది ప్రియా.

# చర్మ సౌందర్యానికీ గుడ్డు





**గుడ్డు సంపూర్ణ పోషకాహారమనే విషయం తెలిసిందే. ఇందులో ప్రొటీన్లతో పాటు ఇతర పోషకాలూ సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ సంపూర్ణ ఆరోగ్యానికే కాదు.. అందానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు సౌందర్య నిపుణులు.**

★ గుడ్డులోని తెల్లసొనను ముఖంపై పూతలా వేయడం వల్ల వయసు పెరిగే కొద్దీ ముఖంపై వచ్చే ముడతలు, సన్నటి గీతలు రాకుండా ఉంటాయి. ఇలా చేయడం వల్ల చర్మం బిగుతుగా మారుతుంది. వారంలో రెండుసార్లు ఈ పూత వేసుకోవడం వల్ల యవ్వనంగా కనిపిస్తారు.

★ కళ్ల కింద వాపును తగ్గించాలంటే గుడ్డులోని తెల్ల సొనతో కంటి కింది భాగాన్ని నెమ్మదిగా మర్దన చేయాలి. అలా కాసేపు ఉంచి చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఆ తర్వాత అక్కడ కొబ్బరినూనె రాయాలి. ఇలా తరచూ చేయడం వల్ల కంటి కింది వాపు క్రమంగా తగ్గుతుంది.

★. గుడ్డులోని తెల్లసొనలో రెండుమూడు చుక్కల టీట్రీ ఆయిల్ వేసి మొటిమలు ఉన్న ప్రాంతంలో నెమ్మదిగా రాయాలి. ఇలా చేయడం వల్ల మొటిమలు, వాటివల్ల వచ్చే మచ్చలు తగ్గిపోతాయి. అంతేకాదు జిడ్డు చర్మం ఉన్న వారు ఇలా చేయడం వల్ల చర్మంపై ఉండే జిడ్డు అదుపులో ఉంటుంది. ★ ముందుగా గోరువెచ్చటి నీటితో ముఖం కడుక్కొని తెల్లసొన రాయాలి. అది పూర్తిగా ఆరిన తర్వాత చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల చర్మరంధ్రాలు శుభ్రపడతాయి.

# నీటిలో వ్యాయామం..



**ఆక్వా ఏరోబిక్స్..** వర్కవుట్స్‌లో ఇప్పుడో ట్రెండ్. వ్యాయామంపై ఆసక్తి పెంచుకోవాలనుకునే వారూ, తక్కువ సమయంలో బరువు తగ్గాలనుకునే మహిళలూ.. ఈ కసరత్తుల్ని ఎంచుకుని చూడండి.ఇవి ఒత్తిడిని తగ్గిస్తాయి.

★ నడుము లోతు నీళ్లల్లో నిటబడి మంద్రంగా వినిపించే సంగీతాన్ని ఆస్వాదిస్తూ నెమ్మదిగా వ్యాయామం చేయడమే దీని స్టైల్. ఇందుకోసం ఫిట్‌నెస్ సంస్థలు ప్రత్యేక తరగతులనూ ఏర్పాటు చేస్తున్నాయి. వీటికి కుటుంబ సభ్యులంతా కలిసి వెళ్లగలిగితే..అక్కడ నాణ్యమైన సమయాన్ని గడపగలుగుతారు. సరదాగా ప్రయత్నించే ఈ వర్కవుట్ సంతోషాన్నే కాదు.. తెలియకుండానే శరీరానికి తగిన శ్రమనూ అందిస్తుంది. వ్యాయామంపై ఆసక్తినీ పెంచుతుంది. ఫలితంగా హ్యాపీ హార్మోన్లు విడుదలై ఒత్తిడినీ తగ్గిస్తాయి.

★ నీళ్లల్లో వ్యాయామం చేయడం వల్ల గ్రావిటీ, ఫ్రిక్షన్ తక్కువగా ఉంటాయి. దీంతో కీళ్ల దగ్గర ఒత్తిడి పడదు. కండరాలు దృఢంగా మారతాయి. నీటిని ముందుకీ, వెనక్కీ నెట్టడం వల్ల భుజబలం పెరుగుతుంది.

★. ఈ ఆక్వా ఏరోబిక్స్ మంచి కార్డియో వ్యాయామం. తక్కువగా అలసిపోవడం వల్ల ఎక్కువ సమయం ఇందుకోసం కేటాయించుకోవచ్చు. దీంతో శరీరం మొత్తానికీ రక్తప్రసరణ సరిగా. జరుగుతుంది. ఊపిరితిత్తుల సామర్థ్య పెరుగుతుంది. అధికరక్తపోటు అదుపులో ఉంటుంది. ★ వాటర్ ఏరోబిక్స్ వల్ల కెలోరీలువేగంగా ఖర్చవుతాయి. అంతేకాదు, ఈ కసరత్తులు గాయాల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. మంచి నిద్రపడుతుంది.

# వెదురు అందాలు !

**వంటింటికైనా, భోజనాల బల్లకైనా అందాన్ని తీసుకొచ్చేవి ట్రేలు, పళ్లాలే కదా! అవి స్టీల్, గాజుతో కాకుండా పర్యావరణానికి మేలు చేసే వెదురుతో చేస్తే ఎలా ఉంటాయి? ఇదిగో ఇలా ముచ్చటగా ఉంటాయి.**



















## చెలి చిట్కా

భోజనం చేసిన తర్వాత ఒక పచ్చి క్యారెట్ తినడంవలన నోటి నుంచి దుర్వాసనరాదు. దంతక్షయం చిగుళ్లవాపు వంటిరోగాల నుంచి రక్షిస్తుంది.

# మాలిన్య ప్రక్షాళనం



సత్సాంగత్యం వల్ల అసంగత్వం ఏర్పడి మోహం, భ్రాంతి తొలగిపోతాయి. అప్పుడిక మనసు నిశ్చలమై ముక్తి లభిస్తుంది. ఆదిశంకరాచార్యుల వారి 'మోహముద్గరం'గా పేరొందిన 31 శ్లోకాల భజగోవిందంలో తొమ్మిదో శ్లోకమిది.

సత్సంగత్వే నిస్సంగత్వం, నిస్సంగత్వే నిర్మోహత్వం, నిర్మోహత్వే నిశ్చలతత్త్వం నిశ్చలతత్త్వే జీవన్ముక్తిః భగవత్ చింతన వల్ల సద్భక్తుల సహవాసం లభిస్తుంది. ఆ సహవాసం ముక్తికి సోపానమై, జన్మ చరితార్థమవుతుంది. సత్కర్మాచరణ, సత్యనిష్ఠ, సాధు సత్పురుషుల సాంగత్యం వల్ల మోహం నశిస్తుంది. పెడదారి పట్టిన మనసును సరిదిదేనద గొప్ప అవకాశం సత్సంగత్యం.

సత్సాంగత్యం వల్ల మోహం, భ్రాంతి నశిస్తాయి. మనసు నిర్మోహమై, నిశ్చలమవుతుంది. అంతఃకరణ శుద్ధమై, పరమాత్మకు నిలయం అవుతుంది. అప్పుడే జీవన్ముక్తి. ఉదాహరణకు ఇనుముకు మట్టి అంటితే తుప్పు పడుతుంది. అదే ఇనుమును నిప్పులో కాలిస్తే తిరిగి మెరుస్తుంది. సజ్జనులతో సహవాసం నిప్పు లాంటిది. మనలోని మాలిన్యాలను ప్రక్షాళన చేసి అంతరంగానినన పరిశుద్ధం చేస్తుంది. క్రమేపీ ఆత్మతత్వాన్ని అర్థం చేసుకుని, అద్వైతానందాను భూతిని పొందవచ్చు.

ఆధ్యాత్మికం

# స్కిన్ కేర్‌పై ఆసక్తి



**అడపాదడపా పలకరించే యాక్నే, స్నేహితుల ప్రభావం ఏదైతేనేం. టీనేజర్లలో** తెలియకుండానే స్కిన్ కేర్‌పై ఆసక్తి మొదలవుతుంది. వీళ్లకి పిల్లలవీద వాడలేము, అలాగని పెద్దవాళ్లవీ సరిపడవు. కాస్త పెద్దయ్యాక స్కిన్ కేర్ రొటీన్ అనుకుంటిం. కానీ, ఇప్పటినుంచి ప్రారంభించొచ్చు అంటారు నిపుణులు. హార్మోనుల్లో మార్పులతో చర్మ తీరులో మారు లొస్తాయి. అతిగా విడుదలయ్యే నూనెలు యాక్నేకి దారి తీస్తాయి. మనకు చిన్నవే కానీ వారి ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీస్తాయి. పైగా ఇప్పటినుంచి తీసుకునే జాగ్రత్త దీర్ఘకాలంలో సాయపడుతుంది కూడా! మామూలుగానే వీరికి సీబమ్ ఎక్కువగా విడుదలవుతుంది. అంతమాత్రాన జిడ్డు చర్మం అనుకోవాల్సిన పనిచేలేదు. అందుకోసం జిడ్డు, పొడి కాంబినేషనల్ వాళ్లది ఏ చర్మతీరో ఒక రోజంతా గమనించండి. దాని ఆధారంగా ఫేస్‌వాష్‌నో సబ్బునో ఎంపిక చేస్తే సరి. ఉదయం, రాత్రి నిద్రపోయే ముందు తప్పక ముఖం శుభ్రం చేసుకునేలా చూడాలి. జిడ్డు చర్మతత్వం అయినా సరే, మాయిశ్చరైజర్ తప్పక వాడాలి. లైట్ వెయిట్ రకాలను ఎంచుకుంటే చర్మానికి తేమా అందుతుంది. యుకె కూడా దరిచేరదు. వాటితోపాటు ఎండలో తిరిగే అవకాశముంటే సన్‌స్క్రీన్‌నీ జోడిస్తే సరిపోతుంది.

వీళ్ల చర్మం చాలా సున్నితంగా ఉంటుంది. కాబట్టి, అలర్జీలు, దురదలకు అస్కారమెక్కువ. కాబట్టి, ఉత్పత్తుల్లో ఆల్కహాల్, సల్ఫేట్లు, గాఢ రసాయనాలు, కృత్రిమ సువాసనలు లేకుండా చూసుకోవాలి. బిపిఎ, థాలేట్లు, పారాబెన్లు ఉన్నవాటికీ దూరంగా ఉంచాలి.

# బీట్‌రూట్ ఖర్జూరం హల్వా



**కావాలసినవి :** బీట్‌రూట్ రసం-కప్పు, ఖర్జూరం-10 (వేడి నీళ్లల్లో కడిగి..కాసేపు నానబెట్టి, గుజ్జులా చేసుకోవాలి) పంచదార- పావు కప్పుపైనే, నెయ్యి-పావు కప్పు, ఏలకులు 2 . జీడిపప్పు-15 పైనే ఫుడ్‌కలర్- కొద్దిగా,

ముందుగా స్టవ్ ఆన్ చేసుకుని.. మంట చిన్నగా పెట్టుకోవాలి. కళాయి వేడికాగానే.. 1 టేబుల్ స్పూన్ నెయ్యి వేసుకుని.. అందులో జీడిపప్పు దోరగా వేయించుకుని పక్కన పెట్టుకోవాలి. అనంతరం కళాయిలో ఇంకాస్త నెయ్యి వేసి.. ఖర్జూరం గుజ్జు వేసుకుని తిప్పుతూ ఉండాలి. మధ్యమధ్యలో నెయ్యి వేసుకుంటూ బాగా కలపాలి. తర్వాత సరిపడా పంచదార, బీట్‌రూట్ రసం, ఫుడ్ కలర్ వేసుకుని చిన్నగా గరిటెతో తిప్పుతూ ఉడికించు కోవాలి. మళ్లీ కొద్దిగా నెయ్యి వేసుకుని తిప్పాలి . ఏలకులు, జీడిపప్పు వేసుకుని కలపాలి. మిగిలిన నెయ్యి మొత్తం వేసుకుని. తప్పుతూ దగ్గర పడగానే స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. ఇప్పుడు ఒక బౌల్ లోపలంతా నెయ్యిరాసి. .ఆ మొత్తం మిశ్రమాన్ని.. దానిలోకి తీసుకోవాలి. కాస్త చల్లారాక నచ్చిన షేప్‌లో కట్ చేసుకుంటే సరిపోతుంది.

3-6pg10:3-6pg10.qxd 6/2/2024 8:46 PM Page 1



# టి 20 వర్ల్డ్‌కప్ టోర్నీ ప్రత్యేకతలు ఇవే




**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 ప్రపంచ కప్ టోర్నీ-2024, సీజన్ 9 అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన జట్లతో టీ 20 ఆతిధ్య దేశాలు అమెరికా, వెస్టిండీస్‌లో సందడి నెలకొన్నాయి. విశ్వ కప్‌ను అందుకునేందుకు జట్లన్నీ పోటీ పడుతున్నాయి. ఈ పోరు ఆదివారం ప్రారంభం కాగా నెల రోజు పాటు కానసాగనున్నాయి. కెనడాతో జరిగిన ఫస్ట్ మ్యాచ్‌లో అమెరికా విజయం సాధించింది. ఇక 2007 నుండి ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నేతృత్వంలో ప్రపంచ కప్ టోర్నీలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకూ 8 టోర్నీలు నిర్వహించారు. టీ 20 ప్రపంచ కప్ ప్రతీ ఎడిషన్ లోనూ కొత్త దనాన్ని అందిస్తున్నారు. ఈ సరి కూడా అలంటి ప్రత్యేకతలే కన్పిస్తున్నాయి. టీ 20 ప్రపంచ కప్-2024 సందర్భంగా టోర్నమెంట్ చరిత్రలో గతంలో ఎన్నడూ జరగని మూడు కొత్త విషయాలను చూడనున్నాయి. ఈ సారి టీ 20 వరల్డ్ కప్ కూడా ప్రత్యేకం. ఎందుకంటే టీ 20 చరిత్రలో తొలిసారిగా అమెరికాలో ఇంత పెద్ద క్రికెటన టోర్నమెంట్ నిర్వహించడం విశేషం. అమెరికా క్రికెట్‌కు ఏ మాత్రం ప్రసిద్ధి కాదు. ఇతర క్రీడలు అక్కడ ఎక్కువగా ఆడతారు. అయితే అక్కడ కూడా క్రికెట్‌ను వ్యాప్తి చేయాలనే ఉద్దేశ్యంతో అమెరికాలో ఇంత పెద్ద ఈవెంట్‌ను నిర్వహిస్తున్నారు. ప్రపంచ కప్ గురించి పెద్దగా తెలియని దేశంలో నిర్వహించడం క్రికెట్ ప్రపంచానికి పెద్ద విషయమే అని చెప్పుకోవాలి. అలాగే ఈ సారి జరిగే టీ 20 ప్రపంచ కప్ ఫార్మాట్‌లో ఇప్పటి వరకూ అతి పెద్ద ప్రపంచ కప్‌గా ఉంది. ఈ సారి టీ 20 వరల్డ్ కప్‌లో మొత్తం 20 జట్లు పాల్గొంటున్నాయి.

ఇంతకు ముందు ఇన్ని జట్లు టీ 20 ప్రపంచ కప్‌లో పాల్గొన లేదు. కానీ ఈ సారి అది జరుగుతోంది. పపువా న్యూ గినియా, అమెరికా, నేపాల్, కెనడా, ఉగాండా వంటి జట్లు కూడా ఈ సారి టీ 20లో భాగస్వాములయ్యాయి. ఇక ఇప్పటి వరకూ ప్రపంచంలోని పలు నగరాల్లో భారత్-పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. అయితే ఈ సారి మాత్రం భారతీయులు, పాకిస్థానీయులు అధికంగా నివసిస్తున్న ప్రాంతంలో ఈ రెంటి టీమ్‌ల మధ్య పోటీని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఈ సారి టీ 20 ప్రపంచ కప్ సందర్భంగా న్యూయార్క్ లాంటి పెద్ద నగరంలో నిర్వహిస్తున్నారు. న్యూయార్క్‌లో ఎక్కువ సంఖ్యలో భారతీయులు, పాకిస్థానీయులు నివసిస్తున్నారు. అందుకే స్టేడియం మొత్తం పూర్తిగా నిండిపోతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని గతంలో ఎన్నడూ లేని విధంగా భారత్, పాకిస్థాన్ మధ్య ఈ నెల 9వ తేదీన జరిగే ఉత్కంఠ భరిత మ్యాచ్ ఒక్కో టికెట్ 2 లక్షల రూపాయలకు విక్రయించడం ఇదో ప్రత్యేకత అయింది.

# ఆరంభం అమెరికా అదరహో!

## వరల్డ్‌కప్ ఫస్ట్ మ్యాచ్ 7 వికెట్ల తేడాతో విజయం

## ఐసిసి టి 20 చరిత్రలో అత్యధిక పరుగుల రికార్డ్

## ఆతిధ్య దేశ జట్టు చేతిలో చిత్తుగా ఓడిన కెనడా

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ క్రికెట్‌న కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీ ఆరంభంలో అమెరికా అదరహో అనిపించింది. ఈ ఐసీసీ టోర్నీలో అరంగేట్ర ఎడిషన్‌లో తొలి మ్యాచ్‌లోనే గెలుపొందిన అమెరికా ఈ విజయంతో విశ్వ కప్ ఈవెంట్‌ను మొదలు పెట్టింది. ఇదే సమయంలో తమ అంతర్జాతీయ టీ 20 చరిత్రలో అత్యధిక పరుగుల టార్గెట్‌ను విజయవంతంగా ఛేదించి సరికొత్త రికార్డు సృష్టించింది. కెనడాతో శతాబ్దాలుగా కొనసాగుతున్న వైరంలో పై చేయి సాధించి అమెరికా క్రికెట్ హిస్టరీలోనే ఈ గెలుపును చిరస్మరణీంగా మార్చుకుంది. ఈ తొలి మ్యాచ్‌లో అమెరికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. డలాస్ వేదికగా ఆతిధ్య అమెరికా జట్టు కెనడాను




చిత్తుగా ఓడించింది. డలాస్‌లోని గ్రాండ్ ప్రైయరీ స్టేడియంలో కెనడాతో జరిగిన టీ 20 ప్రపంచ కప్ తొలి మ్యాచ్‌లో టాస్ గెలిచిన అమెరికా తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో ఓపెనర్, భారత మూలాలు ఉన్న నవనీత్ ధాలివాల్ 61 పరుగులు, నికోలస్ కిర్టాన్ 51 పరుగులు చేసి అర్ధ శతకాలతో మెరవగా, కెనడా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు నష్ట పోయి 184 పరుగుల భారీ స్కోరు సాధించింది. అయితే ఈ లక్ష్య ఛేదనలో ఆరంభంలోనే అమెరికా వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ స్టీవెన్ టేలర్ డకౌట్ కాగా, కెప్టెన్ మొనాక్ పటేల్ కూడా 16 పరుగలకే నిష్క్రమించాడు. దీంతో కష్టాల్లో కూరుకుపోయిన అమెరికా జట్టును వన్‌డౌన్ బ్యాటర్ ఆండ్రీ గౌస్ ఆదుకున్నాడు. 46 బంతులు ఎదుర్కొన్న ఈ రైట్ హ్యాండ్ బ్యాటర్ 7 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 65 పరుగులు సాధించాడు. గౌస్‌కు తోడైన వైస్ కెప్టెన్ అరోన్ జోన్స్ సంచలన ఇన్నింగ్స్‌తో మెరిశాడు. కేవలం 40 బంతుల్లోనే 4 ఫోర్లు, 10 సిక్సర్ల సాయంతో 94 పరుగులు సాధించి జట్టును విజయతీరాలకు చేర్చాడు. కోరే అండర్సన్ (3 నాటౌట్)తో కలిసి ఆఖరి వరకూ అజేయంగా నిలిచి సిక్సర్‌తో అమెరికాకు చారిత్రాత్మక గెలుపు అందించాడు. గౌస్, జోన్స్ సుడిగాలి ఇన్నింగ్స్ కారణంగా 17.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన అమెరికా, 7 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ఇక కెనడా బౌలర్లలో కరీమ్ సనా, జెరీమీ గోర్డన్, నిఖజల్ దత్తా చెరో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు.




# టి 20 వరల్డ్ కప్‌లో భారత్ అత్యధిక రికార్డులు ఇవే

## 103 ఫోర్లు బాదిన ప్లేయర్‌గా కోహ్లీ

## అత్యధికంగా 23 క్యాచ్‌లతో డివిలియర్స్

ఢిల్లీ: ప్రపంచ వ్యాప్తంగా ఆతృతగా ఎదురు చూస్తున్న ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 ప్రారంభమైంది. అమెరికా, వెస్టిండీస్ వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో గత రికార్డులను అధికమించి సంచలనాలను సృష్టించాలని టీమిండియా జట్టు పట్టుదలతో బరిలోకి దిగుతోంది. ఇందులో భాగంగా ఈ నెల 5వ తేదీన టీమిండియా న్యూయార్కులోని నాసావు కంట్రీ ఇంటన్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఐర్లాండ్‌తో తలపడనుంది. అలాగే 9వ తేదీన ఇదే స్టేడియంలో దాయాది పాకిస్థాన్ జట్టుతో హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది. కాగా ఇప్పటి వరకూ జరిగిన ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ టోర్నీల్లో ప్రతీ సీజనులో ఒకదాన్ని మించి మరిన్ని రికార్డులు నమోదవుతున్నాయి. అవి ఏమిటనేది చూస్తే గత టీ 20 వరల్డ్ కప్ టోర్నీల్లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అత్యధిక ఫోర్లు బాదిన ప్లేయర్‌గా రికార్డు క్రియేట్ చేశాడు. ఇప్పటి వరకూ 103 ఫోర్లు బాదాడు. అతడి తర్వాత స్థానాల్లో వరుసగా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ 91 పరుగులు, ఆస్ట్రేలియా బ్యాటర్ డేవిడ్ వార్నర్ 86 పరుగులతో ఉన్నారు. అలాగే వేగవంతమైన సెంచరీ విషయంలో టీ 20 వరల్డ్ కప్‌లో వెస్టిండీస్ వీరుడు క్రిస్ గేల్ అత్యధిక వేగవంతమైన సెంచరీ నమోదు చేశాడు. 2016లో ఇంగ్లండ్‌పై అతడు 47 బంతుల్లోనే సెంచరీ బాదాడు. అయితే నమీబియన్ క్రికెటర్ నికోలె లాఫ్టీ ఈటన్ ఈ ఏడాది అద్భుతమైన ఘనత సాధించాడు. అతడు 2024 ఫిబ్రవరిలో నేపాల్‌పై 33 బంతుల్లోనే సెంచరీ చేశాడు. ఇది పురుషుల టీ 20లోనే ఫాస్టెస్ట్ సెంచరీ. దీంతో వరల్డ్ కప్‌లో అందరి కళ్లూ అతడిపైనే ఉండనున్నాయి. అలాగే అత్యధిక క్యాచ్‌లకు సంబంధించి దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీడివిలియర్స్ పేరిట టీ 20ల్లో అత్యధిక క్యాచ్‌లు అందుకురికార్డు ఉంది. 23 క్యాచ్‌లతో ఉన్న అతడు రికార్డు బ్రేక్ చేయడానికి డేవిడ్ వార్నర్ (21)తో మరో మూడు క్యాచ్‌ల దూరంలో మాత్రమే ఉన్నాడు.

# తైవాన్ ఓపెన్‌లో భారత్‌కు పసిడి

**ఢిల్లీ:** తైవాన్ ఓపెన్‌లో భారత్ పసిడి పతకంతో మెరిసింది. భారత్ యువ జావెలిన్ త్రోయర్ డిపి మను తనదైన చాతుర్యంతో భారత్‌కు స్వర్ణాన్ని సాధించాడు. పురుషుల జావెలిన్‌త్రో ఈ వెంట్‌లో మను బరిసెను 81.58 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానంలో నిలిచాడు. ఏషియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రజత పతకం గెలిచిన మను తన ఆఖరి అవకాశంలో



అత్యుత్తమ ప్రదర్శన కనపరిచాడు. తొలుత ఈటెను 78.32 మీటర్లు విసిరిన ఈ 24 ఏండ్ల యువ అథ్లెట్ రౌండ్ రౌండ్‌కూ దూరాన్ని పెంచు కుంటూ పోయాడు. ఈ క్రమంలో తన అత్యు త్తమవ్యక్తిగత ప్రదర్శన అయిన 84.35 మీటర్లను ఈసారి అందుకోలేకపోయిన మను టాప్‌తో మాత్రం స్వర్ణాన్ని సొంతం చేసుకున్నాడు.

# వరల్డ్ టాప్ 2ను మట్టికరిపించిన భారత్ గ్రాండ్ మాస్టర్

**ఢిల్లీ:** నార్వే క్లాసికల్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద రికార్డులు బద్దలు కొడుతున్నాడు. నార్వేలో జరుగుతున్న క్లాసికల్ చెస్ టోర్నమెంట్‌లో భాగంగా ఆదివారం 5వ రౌండ్ పోటీలో ప్రపంచ జాబితాలో సెకండ్ ప్లేస్ ఉన్న గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరువానాను ప్రజ్ఞానంద్ ఓడించాడు. ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ అతడిని చిత్తు చేసి మట్టి కరిపించాడు. తాజాగా ఇదే ఛాంపియన్‌షిప్‌లో వరల్డ్ ఫస్ట్ ప్లేస్‌లో ఉన్న మాగ్నస్ కార్లసన్‌ను ఓడిండి సంచలనం సృష్టించాడు.




# క్రెడిట్ కార్డులపై కొత్త రూల్స్ ..

**న్యూఢిల్లీ, జూన్ 2:** ఇటీవల కాలంలో క్రెడిట్ కార్డు వాడుతున్న వారి సంఖ్య బాగా పెరిగింది. ప్రతి ఒక్కరూ ఏదో సంస్థకు చెందిన క్రెడిట్ కార్డు ఉండేలా చూసుకుంటున్నారు. దానికి వచ్చే రివార్డు పాయింట్లు, ఆఫర్లు, క్యాష్‌బ్యాక్‌ల కారణంగా వీటిని విరివిగా వినియోగిస్తున్నారు. అయితే వాటిని వినియోగించే ప్రతి ఒక్కరూ ఆ క్రెడిట్‌కార్డులకు సంబంధించిన నిబంధనలను తప్పనిసరిగా తెలుసుకోవాలి. లేకపోతే నష్ట పోయే అవకాశంఉంది. ఇటీవలచాలా బ్యాంకులు తమ క్రెడిట్‌కార్డులపై నిబంధనలు మార్చాయి. యుటిలిటీ బిల్లులను క్రెడిట్ కార్డులపై చేస్తే ఇది వర్తిస్తుంది. ఫస్ట్ ప్రైవేట్ క్రెడిట్ కార్డు, ఎల్ఐసి క్లాసిక్ క్రెడిట్ కార్డు, ఎల్ఐసి సెలెక్ట్ క్రెడిట్ కార్డులు ఈ యుటిలిటీ సర్‌ఛార్జ్ నుంచి మినహాయింపు పొందుతారు. ఎస్ బ్యాంకు వారి క్రెడిట్‌కార్డులలో ప్రైవేట్ రకాన్ని మినహాయించి వివిధ అంశాలను సవరించింది. ఎస్ బ్యాంకు క్రెడిట్ కార్డులలో కొన్నింటిలో ఇంధన కొనుగోళ్లకు సంబంధించిన రుసుములకు సర్దుబాట్లు ఉండవచ్చు. వాటిలో వార్షిక రుసుముతో పాటు జాయినింగ్ ఫీజు రద్దు విషయం




కొన్ని అప్‌డేట్ చేశాయి. వచ్చే నెల అంటే జూన్ 21నుంచి ఈ బ్యాంకు క్యాష్‌బ్యాక్‌ను నిర్వహించే విధానంలో గణనీయమైన మార్పులు ఉండనున్నాయి. స్విగ్గీ యాప్‌లో క్యాష్‌బ్యాక్ స్విగ్గీ మనీగా కనిపించే బదులు, ఈ క్యాష్‌బ్యాక్ ఇప్పుడు నేరుగా క్రెడిట్ కార్డు స్టేట్‌మెంట్‌పై ప్రతిబింబిస్తుంది. అంటే క్యాష్‌బ్యాక్ వచ్చే నెలలో మీ స్టేట్‌మెంట్ బ్యాలెన్స్‌ని తగ్గిస్తుంది. జూన్ 20 వరకు, క్యాష్‌బ్యాక్ మీ స్విగ్గీ యాప్‌లో యధావిధిగా చూపుతుంది. ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు క్రెడిట్ కార్డు సేవలను ఉపయోగించే కస్టమర్లకు ఒకశాతం రుసుముతో పాటు వస్తు, సేవల పన్ను యుటిలిటీ బిల్లు సరఛార్జీ అదనంగా ఉంటుంది. ఒకే బిల్లింగ్ సైకిల్‌లో రూ.20వేల కంటే ఎక్కువ ఉంటే లో కొన్ని మార్పులు జరిగే అవకాశం ఉంది. ఈ మినహాయింపునకు అర్హతల విషయంలో మార్పులు ఉండనున్నాయి. అలాగే ఈ బ్యాంకు క్రెడిట్ కార్డులపై యుటిలిటీ బిల్లు చెల్లింపులకు సంభావ్యంగా కొత్త రుసుము ఉండవచ్చు. బ్యాంకు ఆఫ్ బరోడా జూన్ 26 నుంచి బ్యాంకు ఆఫ్ బరోడా క్రెడిట్ కార్డులపై ఆలస్య చెల్లింపులను మరింత ఖరీదైనదిగా చేసింది. కస్టమర్లు చెల్లింపును కోల్పోయినా లేదా చెల్లించాల్సిన కనీస మొత్తం కంటే ఎక్కువ చెల్లించినా, వారి కి ఎక్కువ ఆలస్య రుసుము విధించబడుతుంది. సకాలంలో చెల్లింపులు చేయడానికి, అదనపు ఛార్జీలను నివారించడానికి ఈ విధానాన్ని తీసుకొచ్చింది. చెల్లించని బకాయిలపై వడ్డీరేటు కూడా నెలకు 3.49 శాతం నుంచి నెలకు 3.57 శాతానికి పెంచింది.

# ఎన్నికలు, ఆర్బీఐ సమీక్షలే మార్కెట్లకు దిక్సూచి

## పిఎంఐ గణాంకాలు, ఆటో సేల్స్ కూడా కీలకమే

**ముంబై, జూన్ 2:** సార్వత్రిక ఎన్నికల ఫలితాలు, ఆర్బీఐ సమీక్షలే ఈ వారం మార్కెట్లకు దిక్సూచిగా మారనున్నాయి. ఎన్నికల ఫలితాలతో పాటు ఉత్పత్తిరంగం, సేవలరంగ పిఎంఐ గణాంకాలు, ఆర్‌బిఐ ఎంపిసి సమీక్ష వివరాలు వంటివి కీలకంగా మారనున్నాయి. అలాగే యూరోజోన్ గణాంకాలతో పాటు అమెరికా ఉపాధి గణాంకాలు కూడా మరికొంత ప్రభావితం చేస్తాయి. ఆటోమొబైల్ అమ్మకాలు కొంతమేర ఆశాజనకంగా పెరగడంతో జూన్ మొదటి వారంలో ఆటో షేర్లుకూడా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణుల అంచనా. ఈక్విటీ మార్కెట్లు సగటున ఈ వారంలో కొంత మందగించాయి. నాలుగో త్రైమాసిక ఎన్నికల ఫలితాలు కీలకంగా పని చేసాయి. రెండు వారాల పాటు లాభాల్లో నడిచిన ఈక్విటీ మార్కెట్లు ఈ వారంలో కొంత మందగించాయి. నిఫ్టీ కంపెనీలకు ఈ ఆర్థిక ఫలితాలు ప్రభావం చూపించాయి. ఇన్వెస్టర్లు తమ పోర్టు ఫోలియోలను పటిష్టంగా ఉన్న రంగాలవైపు మళ్లిస్తున్నారు. ఆర్థిక ఫలితాలు భేషుగ్గా ఉన్న కంపెనీలవైపు దృష్టిసారించారు. జిడిపి వృద్ధి గణాంకాలు విడుదల అయ్యాయి. జిడిపి నాలుగో త్రైమాసికంలో 7.8శాతం ఉందని కేంద్రం ప్రకటించింది. పూర్తి కాలానికి 8.2శాతంగా ప్రకటించింది. ఇదే తీరు ఎన్నికల తర్వాత వచ్చే ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందన్న ధీమాతో ఇన్వెస్టర్లున్నారు. కీలకంగా ఆర్‌బిఐ పాలసీ, పిఎంఐ డేటా, ఆటో అమ్మకాలు వంటివి ఇన్వెస్టర్లకు పెట్టుబడుల పరంగా కొంత భరోసా ఇస్తాయని జియోజిత్ ఫైనాన్షియల్ హెడ్ వినోద్‌నాయర్ చెపుతున్నారు. గత వారంలో బెంచ్‌మార్క్ సూచీలు అత్యధిక నష్టాలను భర్తీ చేసుకోగలిగాయి. ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 42.5 పాయింట్ల ఎగువన ముగిసింది. బిఎస్ఇ సెన్సెక్స్ 75.71 పాయింట్ల ఎగువన ముగిసింది. మార్కెట్లపరంగా 1978 స్టాక్స్ క్షీణిస్తే 1845 కంపెనీలు పెరిగాయి. మరో 92 కంపెనీలు స్థిరంగా నిలిచాయి.




# వాణిజ్యం

# ఆ లోన్ యాప్స్ యమ డేంజర్

**ముంబై, జూన్ 2:** ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న ఖర్చులు అవసరాల నేపథ్యంలో లోన్ తీసుకోవడం అనేది సర్వసాధారణ విషయంగా మారింది. అలాగే పెరిగిన టెక్నాలజీకారణంగా వివిధయాప్స్ ద్వారా లోన్స్ తీసుకునే వారు కూడా పెరిగారు. ఈ నేపథ్యంలో ఇటీవల కాలంలో ఇన్‌స్టంట్‌లోన్ యాప్‌లు ఆర్థిక అవసరాలు, అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని కొంతమంది అనుకుంటున్నారు. యాప్‌లకు పెరుగుతున్న ప్రజాదరణ నేపథ్యంలో ప్రజల అవసరాన్నే అవకాశంగా మార్చుకుని వివిధ యాప్స్ ముందుకు వచ్చాయి. అయితే మంది ఉన్న చోటే చెడు ఉన్నట్లు చాలా మంది ఈ యాప్స్ బారిన పడి మోసపోతున్నారు. కాబట్టి కొన్ని టిప్స్ తెలుసుకోవాలి. చట్టపరమైన ఇన్‌స్టంట్ లోన్ యాప్‌లు వెబ్‌సైట్, సోషల్ మీడియా ఖాతాల వంటి ఆన్‌లైన్ ఉనికితో పాటు వివిధ ప్లాట్‌ఫారమ్స్‌లో ప్రకటనలు ఇస్తూ ఉంటాయి. ఈ నేపథ్యంలో లోన్ యాప్‌లు మోసాల బారిన పడకుండా ఉండటానికి, ఎల్లప్పుడూ ధ్రువీకరించిన యాప్ స్టోర్‌ల నుంచి మాత్రమే అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్‌నకు సంబంధించిన ఇతర వివరాలను అంచనా వేయడానికి ప్రసిద్ధ మీడియా అవుట్‌లెట్‌ల నుంచి సమీక్షల కోసం తనిఖీ చేయడం మంచిది. మీరు లోన్ తీసుకునే యాప్ ఆర్‌బిఐ రిజిస్టర్డ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్‌తో భాగస్వామ్యమైందని లేదా నేరుగా ఆర్‌బిఐ నియంత్రణలో ఉందని నిర్ధారించుకోవాలి. ఇలాంటి యాప్‌లు నియంత్రణకు కట్టుబడి ఉంటాయి. రుణదాతకు సంబంధించిన రిజిస్ట్రేషన్ స్థితిని నిర్ధారించడానికి ఆర్‌బిఐ వెబ్‌సైట్‌ను సందర్శించడం ఉత్తమం. లెండింగ్ యాప్‌లు తమ డేటాను యాక్సెస్ చేయడానికి రుణ గ్రహీతల నుంచి తప్పనిసరిగా సమ్మతిని పొందాల్సి ఉంటుంది. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం కెమెరా, మైక్రోఫోన్, లోకేషన్, ఏవైనా ఇతర అవసరమైన సౌకర్యాలతో సహా కెవైసి విధానాల కోసం రుణ యాప్ రుణగ్రహీతల డేటాను ఒకసారి యాక్సెస్ చేయగలదు.




రీ పేమెంట్ నిబంధనలు, వడ్డీరేట్లు, ప్రాసెసింగ్ ఫీజులు, ఆలస్య చెల్లింపు ఛార్జీలను ముందస్తుగా వెల్లడించే యాప్స్‌లో లోన్ తీసుకోవడం ఉత్తమం. అలాగే ఆర్‌బిఐ ప్రాతినిధ్యం వహించే బ్యాంకులు లేదా ఎన్‌బిఎఫ్‌సి పేరును వెల్లడించడానికి డిజిటల్ లెండింగ్ ప్లాట్‌ఫారమ్‌లను తప్పనిసరి చేస్తుంది. ఫిన్‌టెక్ యాప్ లేదా ఇన్‌స్టంట్ లోన్ యాప్ ద్వారా రుణాలను అందించే ఏదైనా ఆర్థిక సంస్థ రుణం మంజూరు చేయడానికి ముందు రుణం తీసుకునే వారికి అన్ని వివరాలను అందించాలి. మంజూరైన రుణం తప్పనిసరిగా ఎలాంటి ఖాతాలతో సంబంధం లేకుండా రుణగ్రహీత బ్యాంకు ఖాతాలో మాత్రమే జమ చేయాలి.

# కెనరా హెచ్ఎస్‌బిసి లైఫ్ ఐపిఒ!

**ముంబై, జూన్ 2:** ప్రభుత్వ రంగ బ్యాంకు కెనరా బ్యాంకు, ఇన్సూరెన్స్ ఆర్మ్ కెనరా హెచ్ఎస్‌బిసి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో 14.50 శాతం వాటాను ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ ద్వారా తగ్గించే ప్రతిపాదనను ఆమోదించింది. కెనరా బ్యాంకు తన అనుబంధ సంస్థ కెనరా హెచ్ఎస్‌బిసి లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌లో బ్యాంకు 14.50 శాతంవాటాను తగ్గించే ప్రక్రియను ప్రారంభ పబ్లిక్ ఆఫర్ ద్వారా స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్ట్ చేయడానికి ఆమోదం తెలిపినట్లు బ్యాంకు పేర్కొంది. ఇది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, భారత ప్రభుత్వ ఆమోదానికి లోబడి ఉంటుందని బ్యాంకు తెలిపింది. ఇష్యూ పరిమాణం, సరైన సమయం, ఇష్యూ విధివిధానాలు నిర్ణీత సమయంలో నిర్ణయిస్తామని బ్యాంకు తెలిపింది. 2024 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి బ్యాంకు తన బీమా అనుబంధ సంస్థలో 51 శాతం వాటాను కలిగిఉంది. 2024 జనవరి-మార్చి త్రైమాసికానికి, బీమావిభాగం రూ.113.31 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. మ్యూచువల్‌ఫండ్ సబ్సిడరీ పబ్లిక్‌ను తీసుకోవడం ద్వారా కెనరా రోబెకో అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలో 13శాతం ఈక్విటీ షేర్లను విక్రయించే యోచనలో బ్యాంకుఉంది. ప్రభుత్వ రంగ రుణదాత ఎక్స్ఛేంజీలకు ఫైలింగ్‌లో ఐపిఒ ద్వారా 13శాతం వాటాను తగ్గించే ప్రక్రియను ప్రారంభించేందుకు ఆమోదం తెలిపింది. ప్రతిపాదిత ఐపిఒ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఆర్థిక మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగంనుంచి ఆమోదం పొందాల్సి ఉంటుంది.

Canara HSBC LIFE INSURANCE

# ఫారం-16 లేనిదే ఐటిఆర్ కష్టమే!

**న్యూఢిల్లీ, జూన్ 2:** భారతదేశంలో జీతం పొందే వ్యక్తులతో పాటు నిర్ణీత ఆదాయం దాటిన వారు ఆదాయపు పన్ను రిటర్న్స్ దాఖలు చేయడం తప్పనిసరిగా అవసరంగా మారింది. ఇలా రిటర్న్స్ దాఖలు చేసే వారు కచ్చితంగా ఫారమ్ 16 అనే పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుంది. ఫారమ్ 16 అనేది మీ యజమాని ద్వారా జారీచేసే టిడిఎస్ సర్టిఫికేట్‌లా పని చేస్తుంది. ఇది మీ జీతం ఆదాయం, చేసిన తగ్గింపులు, ప్రభుత్వం వద్ద డిపాజిట్ చేసిన మూలం వద్ద పన్ను మినహాయించిన టిడిఎస్ వివరాలను తెలుపుతుంది. అయితే ఉద్యోగులు కచ్చితంగా ఫారమ్-15 గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఫారమ్ 16 అనేది ఐటిఆర్‌ఫైలింగ్ అనుభవం కోసం గోల్డెన్ టిక్కెట్‌గా పేర్కొంటూ ఉంటారు. అయితే ఇది తప్పనిసరి కాదని పలువురు నిపుణులు చెబుతున్నారు. ఒక ఉద్యోగికి యజమాని జారీ చేసిన ఫారం-16, జీతం, మూలం వద్ద మినహాయించిన పన్ను (టిడిఎస్), ఇతర సంబంధిత సమాచారం వంటి ముఖ్యమైన వివరాలను అందిస్తుంది. లాభదాయకంగా ఉన్నప్పటికీ ఐటిఆర్ ఫైల్ చేయడానికి ఫారం-16ని కలిగి ఉండడం తప్పనిసరి కాదు. మీరు మీ ఆదాయాలతో పాటు పన్ను చెల్లింపులకు సంబంధించిన ప్రత్యామ్నాయపత్రాలు, సంబంధిత డేటాను సమీకరించడం ద్వారా మీ ఐటిఆర్‌ను ఫైల్ చేయడంతో కొనసాగవచ్చు. పేస్లిప్‌లు, బ్యాంకు స్టేట్‌మెంట్‌లు, ఇతర సంబంధిత ఆర్థిక రికార్డులను సేకరించడం ఆదాయం, పన్నులను గణించడంలో సహాయపడుతుంది. అదనంగా సంబంధిత ఆర్థిక సంవత్సరానికి వర్తించే పన్నురేట్లను ధ్రువీకరించడం చాలా అవసరం. పన్ను చెల్లింపుదారులు పన్ను మినహాయింపుల కోసం పెట్టుబడులు, అర్హత ఉన్న ఖర్చుల రికార్డులను నిర్వహించడం అత్యవసరం. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పిపిఎఫ్), నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పిఎస్) వంటి పథకాలకు విరాళాలు లేదా పన్ను ఆదా చేసే మ్యూచువల్ ఫండ్‌లలో పెట్టుబడులు ఆదాయపు పన్నుచట్టంలోని సంబంధిత సెక్షన్‌లకింద తగ్గింపులను అందిస్తాయి. ఫారమ్-16 లేని వారికి ఫారమ్ 26ఎఎస్ నుంచి పన్ను సమాచారాన్ని పొంద వచ్చు. ఫారమ్ 26ఎఎస్ ఒక సమగ్ర పన్ను ప్రకటనలా పని చేస్తుంది. పన్ను చెల్లింపుదారు తరపున ప్రభుత్వానికి చెల్లించే అన్ని పన్నులను కలిగి ఉంటుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.